నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
1
శనివారం | అక్టోబర్ 14, 2023 | www.navatelangana.com

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ వ్యవసాయ మార్కెట్ సమీపంలోని ఏనుమాములకు చెందిన బొమ్మగాని సుధాకర్‌గౌడ్ తల్లి శాంతమ్మ శుక్రవారం మరణించారు. విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ నాయకుడు డాక్టర్ జన్ను పరంజ్యోతి శాంతమ్మ పార్థివ దేహానికి పూల మాలువేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థిక సహాయం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నా యకులు జన్ను అరుణాకర్, సౌరం అభిలాష్, కిషోర్, రాజు, హే మంత్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి దెబ్బతిన్న వరిపంటలు



నవతెలంగాణ-నెక్కొండ

మండలంలోని అప్పల్‌రావుపేట గ్రామ శివారులో శుక్రవారం గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి పలువురు వరి పంటలు దెబ్బతిన్నాయి. అప్పల్‌రావుపేట శివారులోని అవుసల తండాలో సాయంత్రం వడగాల్పులతో అకాల వర్షం కురిసింది. ఈ వర్షానికి గాజుల రమేష్‌కు చెందిన రెండెఎకరాల వరి పంట పూర్తిగా నేలమట్టమైంది. ఆ ప్రాంతంలోని పలువురి రైతుల వరి చేళ్ళు దెబ్బతిన్నాయి. చేతికొచ్చే దశలో పంట నేలమట్టం కావడంతో రైతులు విచారం వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు పరిక్షేత్రాన్ని సందర్శించి నష్టపరిహారం వచ్చేలా చూడాలని రైతులు కోరారు.

ఎన్నికల కోడ్‌ను పటిష్టంగా అమలు చేయాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల కోడ్ ను పటిష్టంగా అమలు చేయాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్ఓలు, నోడల్ అధికారులు, ఏఆర్ఓలు, లతో ఎన్నికలకు సంబంధించి కంట్రోల్‌రూమ్, బృందాలకు శిక్షణ, ఓటర్ ఫారం 6,7,8ల పరిష్కరణ, పోలింగ్ కేంద్రాల్లో వసతుల కల్పన, సీ-విజిల్, సువిధ తదితర అంశాలపై నియోజకవర్గాల వారిగా సమీక్షించి సమర్ధ నిర్వహణకు కృషిచేయాలన్నారు. వరంగల్‌తూర్పు, వర్ధన్నపేట, రిటర్నింగ్ అధికారులు స్వయంగా క్షేత్ర స్థాయిలో పోలింగ్ కేంద్రాల్లో రాంప్, మహిళలు, పురుషులకు వేర్వేరు టాయిలెట్ల తదితర సౌక ర్యాలను పరిశీలించి మరమ్మతులను వారంలోగా పూర్తి చేయాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను మ్యాపింగ్ చేసుకోవాలన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వర్తించే బృందాలకు శిక్షణ త్వరితంగా పూర్తి చేయాలన్నారు. సువిధ ద్వారా ఎప్పటికప్పుడు అనుమతులు మంజూరు చేయాల న్నారు. సి విజిల్‌కు వచ్చే ఎన్నికల ప్రవర్తన నియ మావళి ఉల్లంఘనల ఫిర్యాదులపై త్వరితంగా చర్యలు తీసుకోవాలన్నారు.రిటర్నింగ్ అధికారులు షేక్‌రిజ్వాన్‌బాషా, అశ్విని తానాజీ వాకడే, కృష్ణవేణి, ఇంచార్జ్ డిఆర్ఓ వాసుచంద్ర, డీఆర్‌డీఓ సంపత్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య మనుగడకు ఓటే ఆధారం



నవతెలంగాణ-మట్టెవాడ

ఓటర్లు నీతి, నిజాయితీ, నిస్వార్ధము, సేవాగుణము గల వారిని ఎన్నుకోవడం ద్వారా సుపరిపాలన సాధ్యమవుతుందని వరంగల్ జిల్లా స్వీప్ ఐకాన్ డాక్టర్ చందా విజయ్‌కుమార్ అన్నారు. ఏవీవీ డిగ్రీ కళాశాల స్వీప్ సంయుక్త ఆధ్వర్యంలో ఓటర్ల చైతన్య కార్యక్రమాన్ని స్థానిక ఏవీవీ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిస్వార్ధం, సేవాగుణంగల వారిని ఎన్నుకోవాలని తద్వారా సూపర్ పాలన, ప్రజాస్వామ్యం, దేశం అభివృద్ధి చెందుతుందని, రాబోయే ఎన్నిక ల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా మంచివ్యక్తిని ఎన్నుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడి దేశ అభివృద్ధికి తోడ్పడాలన్నారు. అలాగే స్వీప్ నోడల్ అధికారి నరసింహమూర్తి మాట్లాడుతూ ప్రతి ఓటరు తప్పనిసరిగా ఓటింగ్‌లో పాల్గొని మంచి వ్యక్తికి ఓటేయాలని అందులో ముఖ్యంగా యువత ఓటు ద్వారా తమ భవిష్యత్తు నిర్మాణం జరుగుతుందని గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.వెంకటేశ్వరరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఏ.భుజంధర్‌రెడ్డి, ప్రోగ్రాం అధికారి కొడిమాల శ్రీనివాసరావు, భవాని, కళాశాల అంబాసిడర్ జయజ్ఞ, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి



నవతెలంగాణ-ఐనవోలు / పర్వతగిరి

మండల కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సమన్వయ కమిటీ సభ్యులు, బూత్‌ఇంచార్జిలు, గ్రామఇంచార్జిలు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామశాఖ అధ్యక్షులు, ముఖ్యనాయకులతో ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచార శైలీ, అనురించాల్సిన పద్ధతులపై నాయకులతో చర్చించారు. గ్రామా ల్లోని ప్రతీ ఇంటికి, ప్రతీ గడపకు వెళ్లి గత పదేళ్లలలో బిఆర్ఎస్ ప్రభు త్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూ చించారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులను స్వయంగాకలిసి మాట్లాడాలన్నారు. అభివృద్ధి వైపే నియోజకవర్గ ప్రజలు ఉంటారని, మరోసారి లక్ష మెజారిటీతో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఏదీ ఏమైనా మూడోసారి రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి రావడం, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడాని ఎవరు అడ్డుకోలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఎంపీపీ మధుమతి రవీందర్ రావు, పార్టీ మండల అధ్యక్షులు శంకర్ రెడ్డి, పర్వతగిరి ఎంపీపీ కమల, జెడ్పీటీసీ సింగులాల్, రెండు మండలాల సర్పంచ్‌లు, ఎంపి టిసిలు, గ్రామపార్టీ అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్‌పై ప్రచారం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జామాల్ పురం,గోరుగుట్ట తండా గ్రామాల్లో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు గడప గడప కు వెళ్లి జోరుగా ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన గ్యారెంటీ పథకాలను గురించి ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, అనిల్‌రావు, కూసం రామచందర్, జున్ను కనకయ్య, ఉపసర్పంచ్ గోదావరి శ్రీనివాస్, సోమారం ఎంపీటీసీ లావుడియా సరోజన, ఉపసర్పంచ్ మనెమ్మ రాఘవులు, సునీల్‌రావు, పంతులు నాయక్, భాగ్యనాయక్, బానోత్ భాస్కర్, యాకూబ్ నాయక్, రామారావు, జిల్లా కనకయ్య, బాల్యరాజు,సుధాకర్,శంకర్, భాస్కర్ పాల్గొన్నారు.

పొమ్మనలేక 'పొన్నాల'కు పొగ

- కాంగ్రెస్‌కు 'పొన్నాల' గుడ్‌బై
- త్వరలో గులాబీ తీర్థం ..?



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్‌లో సీనియర్ నేతగా, పిసిసి అధ్యక్షుడిగా, 12 ఏండ్లు మంత్రిగా పనిచేసిన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఎట్టకేలకు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. 40 ఏళ్లపాటు కాంగ్రెస్‌లో పనిచేసిన 'పొన్నాల' బిసి నేతగా పేరు తెచ్చుకున్నారు. గత రెండేళ్లుగా పార్టీలో జరుగుతున్న పరిణామాలు, బిసి నేతలకు పార్టీ టికెట్లు ఇవ్వడానికి చూపుతున్న సాకులపై ఆయన తీవ్ర మనస్థాపానికి గురయ్యారు. కనీసం ఏఐసీసీ ఆమోదించిన ఉదయ్‌పూర్, రాయ్‌పూర్‌ల డిక్లరేషన్‌లపై ఎఐసిసి నేతలతో చర్చించడానికి ప్రయత్నిస్తే కూడా కనీసం అప్పాయింట్‌మెంట్ ఇవ్వడానికి నిరాకరించడాన్ని ఆయన తీవ్ర అవమానంగా భావించారు. రాష్ట్రంలో అధికారపక్షం సామాజిక న్యాయం అమలు చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ కనీసమాత్రంగా పట్టించుకోకుండా సామాజిక న్యాయాన్ని పాతరవేయడాన్ని ఆయన భరించలేకపోయారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్ ఖర్గేకు రాజీనామా లేఖపంపి, ఆలేఖను మీడియాకు విడుదల చేశారు. 'పొన్నాల'ను పొమ్మనలేక పొగపెట్టినట్లుగా కాంగ్రెస్ వర్గాల్లో చర్చ సాగుతుంది. గత ఎన్నికల్లోనే ఆయనకు పార్టీ టికెట్ దక్కదన్నది బలంగా ప్రచారమైంది. చివరకు ఎలాగోలా బీ-ఫారం లభించింది. ఈసారి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించినా ముందు నుండి ఆయనకు ఇవ్వరని కాంగ్రెస్ వర్గాల్లోనే బలమైన ప్రచారముంది. ఇదిలావుంటే 'పొన్నాల'ను బీఆర్ఎస్‌లో చేర్చుకోవడానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుంది. దీంతో జనగామ బీఆర్ఎస్ అభ్యర్థిగా 'పొన్నాల'ను రంగంలోకి దింపే అవకాశాలున్నా యని ప్రచారం జరుగుతుంది.

ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో పొన్నాల లక్ష్మయ్య సీనియర్‌నాయకులు. 2015లో ఆయన పిసిసి అధ్యక్షునిగా పనిచేశారు. 12ఏళ్లపాటు రాష్ట్రంలో మంత్రిగా పనిచేశారు. నాలుగుసార్లు జనగామ నుండి ఎమ్మెల్యేగా గెలుపొందారు. గత శాసనసభ ఎన్నికల్లోనే 'పొన్నాల'కు చివరి నిమిషంలో పార్టీ బీ-ఫారం లభించింది. వయస్సు దృష్ట్యా గత ఎన్నికల్లోనే ఆయన్ను పక్కనపెట్టాలని పార్టీ నాయకత్వం ప్రయత్నించింది. ఈసారి ఎన్నికల్లోనూ 'పొన్నాల' జనగామ నియోజకవర్గం నుండి పార్టీ టికెట్‌నాశించారు. ఈసారి ఎట్టి పరిస్థితుల్లో ఆయనకు పార్టీ టికెట్ ఇవ్వడానికి పార్టీ అధిష్టానం సిద్ధంగా లేదన్న ప్రచారం ముందు నుండి వినిపించింది. జనగామ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి టికెట్ ఖాయమైందన్న ప్రచారం చాలా కాలంగా వినిపిస్తుంది. ఈ క్రమంలో 'పొన్నాల' ఢిల్లీలో మకాం వేసి బిసి నినాదంతో పార్టీ టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నించారు.

ఎఐసిసి నేతలు ఎవరూ 'పొన్నాల'కు అప్పాయింట్‌మెంట్ ఇవ్వకపోవడంతో అవమానంగా భావించి పార్టీకి రాజీనామా చేశారు. వైఎస్ మంత్రివర్గంలో 'పొన్నాల' కీలకంగా వ్యవహరించారు. అలాంటి నేత అర్ధాంతరంగా పార్టీకి గుడ్ బై చెప్పే పరిస్థితి వచ్చింది.

సామాజిక న్యాయానికి పాతర..

కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయానికి పాతరేశారని 'పొన్నాల' తీవ్రమైన ఆరోపణ చేశారు. అధికార బిఆర్ఎస్ పార్టీ అటు ప్రభుత్వంలో, ఇటుపార్టీలో, నామినేటెడ్ పదవు ల్లో కులాలవారీగా ప్రాధాన్యతనిస్తుండగా, కాంగ్రెస్‌లో సామాజిక న్యాయాన్ని పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి ఇస్తున్న ప్రాధాన్యత దశాబ్దాలుగా పార్టీలో వుంటున్న వారికి ఇవ్వకపోవడం పట్ల తీవ్ర మనస్థాపానికి గురయ్యారు.

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలుపై 'పొన్నాల' తీవ్ర ఆరోపణలు చేశారు. సర్వేల పేరిట బీసీ నేతలకు పార్టీ టికెట్‌లు ఇవ్వకుండా అడ్డుకుంటున్నారని రాజీనామా లేఖలో ప్రస్తావించారు.

పొమ్మనలేక 'పొన్నాల'కు పొగ

మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యకు కాంగ్రెస్ పార్టీ పొమ్మనలేక పొగపెట్టినట్లుగానే కాంగ్రెస్ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. గత శాసనసభ ఎన్నికల్లోనే 'పొన్నాల'కు కాంగ్రెస్ అధిష్టానం టికెట్ ఇవ్వద్దని నిర్ణయించినా, చివరి నిమిషంలో ఇచ్చారు. నాటి నుండే వచ్చే ఎన్నికల్లో 'పొన్నాల'కు కాంగ్రెస్ టికెట్‌రాదని ప్రచారం జరుగుతూనే వుంది. ఇదిలావుంటే గత ఎన్నికల్లోనూ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి పార్టీ టికెట్ కోసం పోటీ పడి చివరి నిమిషంలో వదులుకున్నారు. నాడు 'కొమ్మూరి'తో 'పొన్నాల' ఇదే నాకు చివరి అవకాశం, వచ్చే ఎన్నికల్లో నీకు సహకరిస్తానని మాట ఇచ్చినట్లు 'కొమ్మూరి' అనుచరులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ ఎన్నికల్లో 'పొన్నాల'కు పార్టీ టికెట్ రాదని సాధారణ కాంగ్రెస్ కార్యకర్తలకు సైతం అర్ధమైపోయింది. రాజీనామా లేఖలో 'పొన్నాల' ఏ కారణాలు చూపినా అసలు కారణమిదేనని 'కొమ్మూరి' అనుచరులు చెబుతున్నారు.

బీఆర్ఎస్‌లోకి 'పొన్నాల'..?

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తాజాగా ఏ పార్టీలో చేరుతారనేది చర్చనీయాంశంగా మారింది. బిసి నేతగా పేరున్న 'పొన్నాల'ను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానించడానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయ కత్వం పావులు కదుపుతుంది. అదే సఫలమైతే 'పొన్నాల' బిఆర్ఎస్‌లో చేరే అవకాశాలున్నాయి. కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘనవిజయం సాధించిన అనంతరం రాష్ట్రంలోయ కాంగ్రెస్ పార్టీగ్రాఫ్ అనూహ్యంగా పెరుగడంతో బిఆర్ఎస్ అందుకు తగ్గ వ్యూహం రూపొందించుకొని కాంగ్రెస్‌ను దెబ్బతీయడానికి అన్ని కోణాల్లో ముందుకు వెళ్తుంది.

ఈ క్రమంలో 'పొన్నాల' ఆ పార్టీకి రాజీనామా చేయడంతో ఆయన్ను పార్టీలో కలుపుకొని ఆయనతోనే కాంగ్రెస్‌పై రాజకీయ విమర్శలు చేయించి కాంగ్రెస్‌ను దెబ్బతీయాలని ప్రయత్నిస్తుంది. జనగామ నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి పార్టీ టికెట్ ఇవ్వడం లేదు. 'ముత్తిరెడ్డి' స్థానంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఇవ్వనున్నారు. తాజా పరిణామాల నేపథ్యంలో 'పల్లా' స్థానంలో బిసి నేత 'పొన్నాల'ను రంగంలోకి దింపితే ఎలా వుంటుందనే కోణంలో బిఆర్ఎస్ నాయకత్వం యోచిస్తున్నట్లు సమాచారం.

అదే జరిగితే 'పొన్నాల'ను బిఆర్ఎస్ తరుపున రంగంలోకి దింపే అవకాశం లేకపోలేదు.

ఎంజీఎంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మహత్యాయత్నం

- మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో ఇబ్బందుల్లో ఉద్యోగులు
- సూపరింటెండెంట్ ఛాంబర్ వద్ద పురుగుల మందుతాగి నిరసన



నవతెలంగాణ-మట్టెవాడ

వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ఆత్మహత్యాయత్నం శుక్రవారం కలకలం సృష్టించింది. మూడు నెలలుగా పని చేస్తున్న పొరుగు సేవ ఉద్యోగులకు జీతాలు రాలేదని కుటుంబం గడవక ఇబ్బందులు పడుతున్నా మని ఆరోపిస్తూ ముగ్గురు ఔట్సోర్సింగ్ సిబ్బంది పురుగులు మందు తాగారు దీంతో వారిని అత్యవసర విభాగానికి తీసుకువెళ్లి వైద్యులు చికిత్సను అందజేశారు. వివరాల్లోకి వెళితే అభ్యుదయ ఏజెన్సీ కింద పొరుగు సేవ విభాగంలో పని చేస్తున్న ఎఫ్ఎన్ఓ, ఎంఎన్ఓలు 16 మంది ఉద్యోగులను మూడునెలల క్రితం కొత్తగా ఎంజీఎం ఆసుపత్రిలో వార్డుబాయ్‌లు, ఆయాలుగా చేర్చారు. మూడు నెలలుగా అభ్యుదయ ఏజెన్సీ నుండి, ఎంజీఎం ఆసుపత్రి నుండి కానీ పొరుగు సేవ ఉద్యోగులకు జీతాలు రాకపోవడంతో ఎంజీఎం సూపరింటెం డెంట్ వి.చంద్రశేఖర్‌తో మాట్లాడి జీతాలు ఇప్పించాలని మూడు నెలలుగా ఇబ్బందులు పడుతున్నామని తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తమతో తెచ్చుకున్న పురుగుల మందును గడల రమేష్‌యాదవ్ (48), బొంత సంధ్య (25), కండే పద్మ (45), లు తమ వెంట తెచ్చుకున్న పురుగుల మందు సేవించి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించారు. వెంటనే అక్కడున్న సిబ్బంది వారిని వారించి అత్యవసర విభాగానికి తరలించారు. ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన పొరుగు సేవావిభాగం ఉద్యోగులకు వైద్యులు చికిత్సను అందించడంతో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డారు.

బెదిరించే ధోరణి సరికాదు

వి.చంద్రశేఖర్, సూపరింటెండెంట్



నిత్యం వేల మంది పేద ప్రజలు వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో చికిత్స కోసం వస్తారని సూపరింటెండెంట్‌గా తనతో పాటు ఆసుపత్రిలో పనిచేసే ప్రతి ఒక్కరికి వైద్యానికి వచ్చే ప్రజలకు సేవలు అందించడం ముఖ్యం. ఆసుపత్రి పేరును అభాసుపాలు చేసేలా ఉద్యోగులు బెదిరింపుల ధోరణికి పాల్పడుతూ ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం సరికాదన్నారు. జెకె కన్‌స్ట్రక్షన్ కింద 35 మందిని తీసుకునేలా జీవో మంజూరి కాగా గతంలో 19 మంది పనిచేస్తున్నారని మూడునెలలక్రితం అభ్యుదయ ఏజెన్సీ ద్వారా 16మందిని తీసుకోవడం జరిగింది. పొరుగు సేవ విభాగంలో పనిచేస్తున్న వారికి ఏజెన్సీలు జీతాభ త్యాలు చెల్లించాలి. అభ్యుదయ ఏజెన్సీ సక్రమంగా పనిచేయడంలేదు ఉద్యోగులకు జీతాలు చెల్లించకపో వడంతో, ఈ 16 మందిని జెకె కన్స్ట్రక్షన్ కింద తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కి, డీఎంఈకి పత్రాలు అందజేసి ఉద్యోగులకు జీతాలు రావాలని తాను ప్రయత్నిస్తున్నాను నేడు కూడా కలెక్టర్ కార్యాలయంలో అప్లి కేషన్ ఇన్‌వర్డ్‌లో ఇవ్వడం జరిగింది. ఇవేమీ ఆలోచనలు చేయకుండా తమకు జీతాలు రావడం లేదని ఆఫీస్ ముందు గొడవకు దిగి రోగులకు సేవ అందించాల్సిన ఉద్యోగులు ఇలా బెదిరింపులకు పాల్పడేలా తమ కుటుంబాలు నష్టపోయేలా ఇలాంటి పనులు చేయడం మంచిది కాదు. ఆసుపత్రిలో పనిచేసే ప్రతి ఒక్కరి బాగోగులు తన బాధ్యత. ఇప్పుడిప్పుడే ఆసుపత్రి గాడిన పడుతున్న సమయంలో ఇలాంటి సంఘటనలు మంచిది కాదు.

వరంగల్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అంబర్ కిషోర్ ఝూ



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన కమిషనర్‌గా అంబర్ కిషోర్‌ఝూ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల కమిషన్ ఉత్తర్వుల మేరకు వరంగల్ పోలీస్ కమిషనరేట్ కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అంబర్‌కిషోర్‌ఝూ సాయంత్రం పోలీస్ గెస్ట్‌హౌస్ చేరుకొని సాయుధ పోలీసులు వందనం స్వీకరించారు. అనంతరం పోలీస్ కమిషనరేట్ కార్యాలయమునకు చేరుకున్న నూతన పోలీస్ కమిషనర్ ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ ఉన్న క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా క్రైమ్స్ డిసిపి మురళీధర్ పాటు పోలీస్ కమిషనరేట్ కు చెందిన ఇతర పోలీస్ అధికారులు నూతన పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూను మర్యాదపూర్వకంగా కలుసుకోని పుష్పాగుచ్ఛాలను అందజేసి అభినందనలు తెలియజేసారు. 2009 ఐపిఎస్ బ్యాచ్కు చెందిన అంబర్ కిషోర్ ఝూ 2011లో మొదటగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎఎస్పీగాను 2012 వరంగల్ ఓఎస్డి, అదనపు ఎస్పీగా పని చేయడంతో పాటు 2014లో వరంగల్ ఎస్పీగా పనిచేసి తెలంగాణ ఏర్పాటు: అనంతరం భద్రాద్రి కొత్తగూడెం తొలి ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు. అలాగే 2018లో హైదరాబాద్ సౌత్ జోన్ డిసిపిగాను ఇదే సంవత్సరంలో కేంద్ర సర్వీసుల్లో విధులు నిర్వహించారు.

ఈ ఏడాది ఫిబ్రవరి మాసం డిఐజీగా పదోన్నతి పొందిన అంబర్ కిషోర్ షా ఇటీవల రాచకొండ జాయింట్ సిపి నియమించబడ్డాడు. నూతనం సిపిని మర్యాదపూర్వకంగా కల్సిన వారిలో సెంట్రల్, వెస్ట్ జోన్ డిసిపిలు అబ్దుల్బారీ, సీతారాంతో పాటు అదనపు డిసిపిలు, ఎసిపిలు, ఇన్సెస్పెక్టర్లు. ఆర్.ఐలు ఇతర విభాగాలకు చెందిన అధికారులు సిబ్బంది ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి ముసుగుపై దళిత సంఘాల ఆగ్రహం





నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్‌లో వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మున్సిపల్ అధికారులు ముసుగు వేశారు. దీంతో విషయం తెలుసుకున్న దళిత సంఘాలు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, ప్రజలు ప్రధానరహదారిపై పెద్దఎత్తున ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలపై అవగాహన లేని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 16వ డివిజన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ భారతరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఫ్లెక్సీలతో మూసివేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ విషయంపై మున్సిపల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌తో ఫోన్‌లో మాట్లాడగా పైఅధికారుల ఆదేశాల మేరకే అంబేద్కర్ విగ్రహాన్ని ఫ్లెక్సీలతో మూసి వేయడం జరిగిందని మీరు నన్ను ప్రశ్నించడానికి ఎవరు అంటూ నిర్లక్ష్య సమాధానం చెబుతున్నారని మండిపడ్డారు. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయాలని, అంబేద్కర్ విగ్రహం వద్ద క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ దళిత సంఘాల నాయకుల ఆందోళనలతో నర్సం పేట-వరంగల్ రహదారిపై పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి. సమాచారం అందుకున్న గీసుగొండ పోలీస్‌స్టేషన్ ఎస్ఐ వెంకన్న తన సిబ్బందితో వచ్చి ఆందోళనకారులతో మాట్లాడారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడి అంబేద్కర్ విగ్రహానికి వేసిన మూసుకుని తొలగిస్తానని హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించారు. కార్యక్రమంలో దుపాకి సంతోష్‌కుమార్, నరేందర్, ఎలగొండ ప్రవీణ్, జన్ను రాజు, బొల్లం రామ్‌కుమార్, గాదె ప్రమోద్, గణిపాక భాస్కర్, గాదె ప్రవీణ్, దుపాకి భరత్వాజ్,సాయి, వల్లెం సాయి కుమార్, ఉదయ్ కుమార్, కార్తీక్, మురళి, అశోక్, కొమ్ముల చరణ్, తదితరులు పాల్గొన్నారు.

ముగ్గురు గంజాయి స్మగ్లర్ల అరెస్టు



నవతెలంగాణ-వరంగల్

రెండు వేర్వేరు సంఘటనల్లో గంజాయి స్మగ్లింగ్‌కు పాల్పడతున్న రెండు ముఠాల్లో ముగ్గురు సభ్యులను ఇంతేజార్‌గంజ్, మిల్స్‌కాలనీ పోలీసులు అరెస్టు చేసారు. సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి తెలిపిన వివరాల ప్రకారం ముగ్గురు గంజాయి స్మగ్లర్ల నుండి సుమారు పది లక్షల విలువ గల 50 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అరెస్టుచేసిన వారిలో ఒడిషా రాష్ట్రానికి చెందిన జన్కర్ మెహెర్ (24), మోహన్ చలన్ (33), జ్యోతి ప్రకాశ్ దలాయి (34),లు సులభంగా డబ్బు సంపాదన కోసం ఆంధ్ర, ఒడిషా సరిహద్దులోని రెండు వేర్వేరు ప్రాంతాల్లో తక్కువ ధరకు గంజాయిని కోనుగోలు చేసి, ఎక్కువ ధరకు, హైద రాబాద్, మధ్య ప్రదేశ్ మహారాష్ట్రల్లో అమ్మేందుకు రెండు వేర్వేరు రైళ్ళల్లో ఇతర రాష్ట్రాలకు బయలుదేరగా వీరికి వీరు ప్రయాణించే మార్గాల్లో పోలీసులు తనీఖీలు నిర్వహిస్తున్నట్లుగా సమాచారం అందడంతో నిందితులవద్ద వున్న గంజాయిని వరంగల్, హనుమకొండ ప్రాంతాల్లో విక్రయించా లను కోవడం తో పాటు మరో స్మగ్లర్ జ్యోతి ప్రకాశ్ పోలీసులకు అనుమానం రాకుండా వుండేందుకు గాను భువ నేశ్వర్ నుండి వచ్చిన రైలులో కాకుండా, మరో రైలులో హైదరాబాద్‌కు వేళ్లేందకు వరంగల్‌లో దిగి రైల్వేస్టేషన్ ముందుగావుండగా మిగితా ఇద్దరు నిందితులు శివనగర్ ప్రాంతంలో అనుమానస్పదంగా తిరుగుతుండగా ఇంతేజార్‌గంజ్ పోలీసులు జ్యోతి ప్రకాశ్ వద్ద 17 కిలోల గంజాయిని, మిల్స్ కాలని పోలీసులు మరో ఇద్దరు నిందితులు మెహెర్, మోహన్ చలన్ వద్ద 33 కిలో ల గంజాయిని స్వాధీనం చేసుకోని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన ఏసీపీ బోనాలకిషన్, సీఐలు శ్రీనివాస్, సురేష్, ఎస్.ఐలు సాయి ప్రసన్నకుమార్, వెంకన్న, హెడ్ కానిస్టేబుల్, రవీందర్ రెడ్డి, శివకష్ణ, ఉపేందర్‌తోపాటు రైల్వే ప్రొటెక్షన్ పోలీసులను డీసీపీ అభినందించారు.

మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన దసరా కమిటీ



నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వానా బాషాను శుక్రవారం కాశిబుగ్గ దసరా ఉత్సవ సమితి అధ్యక్షుడు ధూపం సంపత్ ఆధ్వర్యంలో ప్రతినిధులు కలిశారు. ఈ సందర్భంగా చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద జరుగుతున్న బతుకమ్మ, దసరా ఉత్సవాలకు కావలసిన ఏర్పాట్లు చేయించాలని విజ్ఞప్తి చేశారు. వీరి వినతిపై సానుకూలంగా స్పందించిన కమిషనర్ ఉత్సవాలకు కావలసిన వాటర్ సదుపాయం, లైటింగ్, శానిటేషన్, తదితర ఏర్పాట్లు చేయిస్తామని హామీ ఇవ్వడమేకాకుండా పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో 19వ డివిజన్ కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్ ఉత్సవ సమితి కన్వీనర్ బయ్య స్వామి ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, బాంబుల కుమార్, గోరంటాల మనోహర్, గుత్తికొండ నవీన్, ఓం ప్రకాష్ కొలారి యా, దుబ్బ శ్రీనివాస్, మార్టిన్ లూథర్, వేముల నాగరాజు, సిద్దోజు శ్రీనివాస్, గణిపాక సుధాకర్, మార్త ఆంజనేయులు, కోట సతీష్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుగా ఓడించాలి : ఆర్ఎస్పీ

నవతెలంగాణ-పర్వతగిరి

తెలంగాణ రాష్ట్రం కోసం పార్టీల ఎజెండాలను పక్కన పెట్టి తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటినుండి అధికారంలోకి వచ్చి తీరా మాట తప్పిన బిఆర్ఎస్ అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించవలసిన అవసరం ఉందని రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాసు కుమార్ అన్ని వర్గాల ప్రజలను విజ్ఞప్తి చేశారు.మండల కేంద్రంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజల సంక్షేమాన్ని మరి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి సంక్షేమ పథకాల పేరుతో ప్రాజెక్టుల పేరుతో రాష్ట్రాన్ని లూటీ చేసిందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా చెలగాటమాడుతూ గత తొమ్మిది సంవత్సరాల నుండి కనీసం కొత్తగారేషన్ కార్డు ఇవ్వలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ప్రతి దళిత కుటుంబానికి మూడెకరాల వ్యవసాయ భూమి, నిరుద్యోగులకు నిరుద్యోగ భతి ఇస్తానని ప్రభుత్వం మాట తప్పిందని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ ప్రతి నోటిఫికేషన్ లో అక్రమాలు, తప్పా ఒరిగిందేమీ లేదన్నారు. దోపిడీదారులకు దోచిపెడుతూ అవకాశవాద అరాచక శక్తులను మోసకారులను ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

వరంగల్ సీపీగా అంబర్ కిశోర్ ఝా

- మానుకోట ఎస్పీగా డాక్టర్ పాటిల్ సంగ్రామ్‌సింగ్
- భూపాలపల్లి ఎస్పీగా ఖారే కిరణ్‌ప్రభాకర్



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పోలీసు కమిషనర్‌గా అంబర్ కిశోర్ ఝాను నియమిస్తూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో అంబర్ కిశోర్ ఝా ఉమ్మడి వరంగల్ ఓఎస్డీగా పనిచేశారు. 2014 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన అంబర్ కిశోర్‌ఝాకు వరంగల్‌లో పనిచేసిన అనుభవముంది. మహబూబాబాద్ ఎస్పీగా డాక్టర్ పాటిల్ సంగ్రామ్ సింగ్‌ను నియమించారు. గతంలో ఈయన ములుగు జిల్లా ఎస్పీగా పనిచేశారు. భూపాలపల్లి ఎస్పీగా ఖారే కిరణ్ ప్రభాకర్‌ను నియమించారు.

డీసీఎల్‌ను కలిసిన బీఎన్ఆర్‌కేఎస్ నాయకులు



నవతెలంగాణ-సుబేదారి

డిప్యూటీ లేబర్ కమిషనర్ రమేష్ బాబును బిఎన్ఆర్‌కెఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసిశుభాకాంక్షలు తెలియచేశారు. రాష్ట్ర కార్యదర్శి హనుమకొండ జిల్లా ఇంఛార్జి పంకెర్ల కుమారస్వామి, హనుమకొండ జిల్లా అధ్యక్షులు మూలవీర నర్సింహులు శుక్రవారం బదిలీపై నూతనంగా వచ్చిన హనుమకొండ జిల్లా డిప్యూటీ లేబర్ కమిషనర్ రమేష్ బాబును హనుమకొండ జిల్లా కార్మికశాఖ భవనంలో బిఎస్ఆర్ కెఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకేతో శుభాకాంక్షలు తెలియజేశారు.తదనంతరం ఇరువురు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల క్లైములు, ఆక్సిడెంట్స్, సహజ మరణం, మ్యారేజ్, డెలివరీ, హాస్పిటల్‌రెస్ట్, గతంలో ఇచ్చి సంవత్సరనర గడుస్తున్నా ఇప్పటికీ ఏ ఒక్కటి క్లైమ్‌ఇవ్వక పోగా భవననిర్మాణ కార్మికుల బాధిత కుటుంబాలు రోడ్డున పడ్డాయి అని వారు వివరించారు. నూతనంగా వచ్చిన లేబర్ కమిషనర్ రమేష్ బాబు మాట్లాడుతూ మీరు నాదృష్టికి తీసుకువచ్చిన కార్మికుల సమస్యలు, పెండింగ్లో ఉన్న ఫైల్స్‌ను, ఏఎల్‌ఓలతో మాట్లాడి తొందరలోనే క్లైములు విడుదల చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బొంకూరి ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కనుక స్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు వంగాల సంపత్, జిల్లా ప్రచార కార్యదర్శి ఎడ్ల బుగులయ్య, జిల్లా కార్యదర్శి కుందూరి వెంకన్న, నాయకులు పాల్గొన్నారు.

జాతీయ క్రీడల్లో సత్తా చాటాలి



నవతెలంగాణ-హన్మకొండ

గోవాలో జరిగే 37వ జాతీయ క్రీడల్లో తెలంగాణ రెజ్లర్లు రాణించి ఎక్కువ పతకాలు సాధించాలని హనుమకొండ జిల్లా క్రీడలు యువజన అధికారి జి.అశోక్ కుమార్ ఆకాంక్షించారు. ఈ మేరకు శుక్రవారం తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండ జేఎన్ఎస్‌లో జాతీయ క్రీడల్లో పాల్గొనే తెలంగాణ రెజ్లర్ల ఎంపిక పోటీలు జరిగాయి. ఈసందర్భంగా అశోక్ మాట్లాడుతూ భారత ఒలింపిక్ క్రీడలుగా అభివర్ణించే జాతీయ క్రీడల్లో రాణించి తెలంగాణకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. జాతీ య క్రీడల్లో పాల్గొనే రెజ్లర్లకు అన్నిసౌకర్యాలను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ కల్పి స్తున్నట్లు చెప్పారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మహ్మద్ కరీం మాట్లాడుతూ రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అడ్‌హాక్ కమిటీ ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర సెలక్షన్ ట్రయల్స్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మొదటిసారిగా జాతీయ క్రీడలకు తెలంగాణ నుండి అధిక సంఖ్యలో రెజ్లర్లు అర్హత సాధించడం సంతోషదాయకమన్నారు. జాతీయ క్రీడల్లో పతకాలు సాధించే తెలంగాణ క్రీడాకారులకు నజరానాలు అందించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో రెజ్లింగ్ కోచ్ కె.రాజు, తెలంగాణ అమెచ్యూర్ రెజ్లింగ్ అసోసియేషన్ బాధ్యులు పాల్గొన్నారు.

ఎస్సార్‌యూలో ఎడ్యుకేషన్ యూఎస్ఏ ఫేయిర్-2023



నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ యూనివర్సిటీలో శుక్రవారం ఎడ్యుకేషన్ యూఎస్ఏ ఫేయిర్-2023 ఘనంగా నిర్వహించారు. ఎస్సార్ఐఎక్స్ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో యూఎస్ఏలో చదువుకోవాలనే విద్యార్థులే ఎక్కువగా పాల్గొన్నారు. యూఎస్ హైయ్యర్ ఎడ్యుకేషన్ వారు అందించిన సమాచారంతో కూడిన ఉన్నత విద్య అవకాశాలను విద్యార్థులు తెలుసుకున్నారు. ఈ ఫేయిర్ లో సమాంతరంగా జరిగిన ఇంటరాక్టీవ్ సెషన్స్‌లలో సందర్భంగా 15 కుపైగా యూఎస్‌కు సంబంధించిన అక్రిడిటేడ్ ఇంటర్నేషనల్ యూనివర్సిటీ అవకాశాలను విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, కౌన్సిలర్లు అడిగి తెలుసుకున్నారు. ఇందులో విద్యార్థులకు కావాల్సిన బీఎస్, ఎంస్, పీహెచ్‌డీ, పోస్ట్‌డాక్టరేట్ ప్రోగ్రామ్స్ గురించి సమాచారం అందించారు. ఇంకా యూజీ, పీజీ, పీహెచ్‌డీ, పోస్టుడాక్ కోర్సులకు సంబంధించిన అకాడమిక్ ఎక్స్‌ప్లోరేషన్ ప్రోగ్రామ్స్ ఉన్నాయని తెలిపారు. యూఎస్ వీసా ప్రాసెసింగ్ ప్రక్రియకు సంబందించిన సమాచారంతో పాటు యూఎస్‌లోని పరిస్థితులు, జీవన విధానం గురించిన సమాచారాన్ని విద్యార్థులు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సార్ యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్ దీపక్‌గార్గ్, ఇంటర్నేషనల్ అఫార్సు నీటీస్, కార్పోరేట్ ఔటరీచ్ మేనేజర్ ప్రీతా చక్రవర్తి, రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.అర్చనారెడ్డి, డీన్ డాక్టర్ వి.మహేష్, డీన్లు,హెడ్స్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నాన్‌టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు

నవతెలంగాణ-శాయంపేట

అంగన్వాడీ కేంద్రంలో పనిచేస్తున్న ఆయాలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సక్రమంగా విధులు నిర్వర్తించాలని, విధుల పట్ల అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిడిపివో భాగ్యలక్ష్మి హెచ్చరించారు. మండలంలోని ప్రగతిసింగారం గ్రామంలో శుక్రవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల అధ్యక్షతన పత్తిపాక సెక్టార్ ఆయాలతో సమావేశం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా సిడిపిఓ పాల్గొని మాట్లాడారు. ప్రీస్కూల్ పిల్లల సంఖ్య పెంచేలా పాటుపడాలన్నారు. ప్రభుత్వం గర్భిణీలకు, తల్లులకు, కిషోర బాలికలకు, పిల్లలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని సక్రమంగా అందేలా చూడాలన్నారు. అనంతరం ఆయాలతో కలిసి బతుకమ్మలాటాలు ఆడారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు పద్మజ, శ్రీలత, పత్తిపాక సెక్టర్ ఆయాలు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణం : సీపీ ఏవీ.రంగనాథ్



నవతెలంగాణ-హన్మకొండ

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన బదిలీపై వెల్తున్న వరంగల్ పోలీస్ కమీషనర్ ఏవీ.రంగనాథ్ అన్నారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్‌కు వీడ్కోలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ ఉద్యోగులకు బదిలీలు సర్వసాధారణమని అన్నారు. ఈ ఎన్నికల సమయంలో అందరితో కలివిడిగా ఉండే సీపీ.రంగనాథ్ బదిలీకావటం కొంత ఇబ్బందిగా ఉందన్నారు. ప్రెస్ క్లబ్ సభ్యులకు సంబంధించిన డబ్బులు చిట్ ఫండ్ నుండి ఇప్పించేందుకు సీపీ చేసిన కషిని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన సీపీ రంగనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సాధారణమని, వరంగల్‌లో ప్రజలతో, మీడియాతో చాలా సింక్ అయ్యానని చెప్పారు. ఇక్కడ చాలా సమస్యలు ఉన్నాయని, వాటి పరిష్కారంలో నేను ప్రజలకు దగ్గరయ్యానని అన్నారు. పేదలకు, బాధితులకు అండగా నిలవాలనే ఐడియాలజీ తో తాను పని చేస్తానని, బలహీనంగా ఉన్న వాడిని బలవంతుడి నుండి కాపాడాల్సిన బాధ్యత పోలీసులకు లాండ్ ఆర్డర్‌లో భాగంగా ఉంటుందన్నారు.

ఉదయం 7గంటల నుండి రాత్రి11గంటలు ప్రజల సమస్యలు, అధికారులతో ఫోన్ మాట్లాడిన రోజులు అనేకం ఉన్నాయని, మాభూమి సినిమా చిన్నప్పుడు చూసానని, ఇక్కడికి వచ్చాక మరో 2-3 సార్లు చూసానని గుర్తుచేసుకున్నారు. ఇక్కడ నిజజీవితంలో భూ సమస్యలు చాలా చూసానని, భూ సమస్యలు చాలా బాధాకరమని, భూమికోసం ఎక్కడి దాకైనా కోట్లాడతారని, భూమికి మనిషికి మధ్య ఎమోషన్ ఉంటుందని చెప్పిన సీపీ వరంగల్ మీడియా చాలా సపోర్ట్‌గా ఉండేదని అన్నారు. అధికారులు తప్పు చేసినా చర్యలు తీసుకోవాలి. పవర్ ఉందని ఏదిపడితే అది చేస్తే ఇబ్బందులు ఉంటాయన్నారు. అన్యాయానికి చెక్‌పెట్టాలని, లేకంటే ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. వరంగల్ పనిచేసినందుకు చాలాసంతోషంగా ఉందని, ఇక్కడి రాజకీయ నాయకులు చాలా సపోర్ట్ చేశారని, మా అధికారులు పనితీరు బాగుందని కితాబునిస్తూ వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎక్కడైనా తప్పుడు కేసులు పెడితే సహించానని, మర్డర్ కేసులో తప్పు చేయని వారికి శిక్ష పడితే పరిస్థితి ఏంటి ? వారి కుటుంబం ఆగం కావాల్సిందే కదా, అందుకే తప్పుడు కేసుల విషయంలో తాను బాధితులకు అండగా నిలిచానని చెప్పుకొచ్చారు. వివాదాల్లో పోలీసు అధికారులు వేలు పెట్టినా వదలలేదని, వారిపై కూడా చర్యలు తీసుకున్నానని అన్నారు. నాకు మళ్లీ అవకాశం వస్తే ఇక్కడ పనిచేయాలనుందని, ఇక్కడి ప్రజలు మంచివారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పోలీస్ కమిషనర్ దాసరి మురళీధర్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, ట్రెజరర్ బొల్ల అమర్, క్లబ్ కార్యవర్గం, జర్నలిస్ట్ సంఘాల నేతలు దాసరి కృష్ణారెడ్డి, బీఆర్.లెనిన్, గాడిపల్లి మధు, బొక్క దయాసాగర్, ఆర్వీ.ప్రసాద్,సీనియర్ జర్నలిస్టులు, మీడియా ప్రతినిధులు, ఫొటో-వీడియో జర్నలిస్టులు పాల్గొన్నారు. హనుమకొండ ఏసీపీ కిరణ్, సుబేదారి ఏసీపీ కిరణ్ కుమార్, ఎస్ఐ సుమన్ తదితరులు హాజరయ్యారు.

ప్రజాకంఠక పాలకులకు ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

- బీకేఎంయు జాతీయ కార్యవర్గ సభ్యులు వెంకట్రాములు



నవతెలంగాణ-హన్మకొండ

రానున్న ఎన్నికలలో వ్యవసాయ కార్మికులను పట్టించుకోని ప్రజా కంటక పాలకులకు గుణపాఠం చెప్పాలని భారతీయ ఖేత్‌మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని కార్యాలయంలో వ్యవసాయ కార్మిక సంఘ సమావేశం జిల్లా అధ్యక్షులు మంచాల తిరుపతి అధ్యక్షతన జరగగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ రక్తాన్ని చెమటగా మార్చి చేసిన ఉపాధి పనులకు నెలల తరబడి బిల్లులు రాకుండా కూలీలు పడుతున్నబాధలు అధికారులకు కనిపించడం లేదాఅన్నారు. ఉపాధిహామీ పథకాన్ని నిర్వీర్యం చేసేకుట్రలను కేంద్ర ప్రభుత్వం విడనాడాల న్నారు. రాష్ట్రంలో దళిత గిరిజనులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకం, దళిత బంధు, బీసీబంధు, గిరిజన బంధు, గృహలక్ష్మిలాంటి పథకాలు ఆచరణకు నోచుకోలేదన్నారు. మాయ మాటలతో కల్లబొల్లి కబుర్లతో మభ్యపెడుతున్న నయవంచక పాలకులకు చరమగీతంపాడే సమయం ఆసన్నమైందన్నారు. బంగారు తెలంగాణ అంటే ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చడం, ప్రభుత్వ భూములను అడ్డగోలుగా అమ్ముకోవడం , తాగుబోతుల తెలంగాణగా మార్చడ మేనా అని ప్రశ్నించారు. కేంద్ర,రాష్ట్ర పాలకులు తమ పాలనలో బడా పెట్టుబడిదారులకు భూస్వామ్య వర్గాలకు ఊడిగం చేయడంతప్ప వ్యవసాయ కార్మికులకు చేసిన మేలు ఏమీలేదన్నారు. ఈ సమావేశంలో జాతీయ సమితి సభ్యులు మోతె లింగారెడ్డి, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్, మునిగాల బిక్షపతి, రాజమణి, బొట్టు బిక్షపతి, కె.కుమార్, మహేందర్, గోక రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

సభకు హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకుంటాం



నవతెలంగాణ-ధర్మసాగర్

మండల సర్వసభ్య సమావేశానికి వివిధ శాఖల నుండి హాజరుకాని అధికారులపై నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో జవహర్ రెడ్డి తెలిపారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం వైస్ ఎంపీపీ బండారి రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జడ్పిటిసి పిట్టల శ్రీలత, తాసిల్దార్ సదానందం, ఎంపీడీవో జోహార్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ పిట్టల శ్రీలత మాట్లాడుతూ మండలంలోని గ్రామాల్లో మట్టిమాఫియా ఆగడాలపై వార్తల కథనాల ప్రకారం మైనింగ్ అధికారులను వారి ఆగడాలకు తూతూ మంత్రంగా వ్యవహరించడం పట్ల అసహనాన్ని వ్యక్తం చేశారు.ఇలాంటి చర్యలు మళ్లీ జరగకుండా గట్టిచర్యలు తీసుకోవాలని అన్నారు. మహిళ పొదుపు సంఘాలలో అవకతవకలు, చెల్లింపులు సక్రమంగా సాగడం లేదని మా దృష్టికి రావడం జరిగిందని, వాటిని వెంటనే చెల్లించేందుకు సత్వర నిర్ణయాలు తీసుకోవాలని ఏపిఎం అనితకు సూచించారు. పలు గ్రామాలలో మిషన్ భగీరథ పైపు లీకేజీలు ఎక్కువ ఉంటున్నాయని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని మిషన్ భగీరథ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

అనంతరం ఎంపీడీవో జోహారెడ్డి మాట్లాడుతూ సర్వసభ్య సమావే శం దాదాపు 20రోజుల ముందు నుంచి సమాచారాన్ని అందించిన మీద శాఖల శాఖలపై అధికారులు రాకపోవడం చాలా విచారకరమని మండిపడ్డారు.ఎన్నికల కోడ్ సందర్భంగా ప్రతి ఒక్కరు విధిగా తమ విధులు నిర్వహించేందుకు సమాయత్తం కావలసిన సమయంలో వారు వారి శాఖల్లోని అంశాలను తెలియజేయకపోవడం పట్ల అభివృద్ధి కుంటుపడుతుందని ఆరోపించారు. అధికారులు ప్రజా ప్రతినిధులతో మమేకమే ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని ఇలాంటివి మరోసారి పునరావతం కాకుండా చూసుకోవాలని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మీద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేయడానికే గృహలక్ష్మి, దళిత బంధు

- కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణరావు



నవతెలంగాణ-శాయంపేట

బీఆర్ఎస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో అధికారం చేపట్టడం కోసం గృహలక్ష్మి, దళిత బంధు పథకాలను ప్రవేశపెట్టి, ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తుందని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వాన్ని విమర్శించారు.బీఆర్ఎస్‌కు చెందిన దైనంపల్లి రాజయ్య, నరేష్, రాజు, వంగరాజు శుక్రవారం జీఎస్ఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా, అధికారం చేపట్టిన 100 రోజుల్లో అమలు చేస్తామని ప్రకటించగానే బిఆర్ఎస్ పార్టీకి భయం పట్టుకుందని విమర్శించారు. ఎన్నికలలో రాజకీయ లబ్ది చేకూరడానికి అధికారపార్టీ గృహలక్ష్మి, దళితబంధు పథకాలతో పాటు, అభివద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి ప్రజలను మోసం చేస్తుందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారేపల్లి రవీందర్, చింతల రవిపాల్, మారపల్లి రాజు, రాజేందర్, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

చేపల పెంపకంతో ఆర్థికంగా ఎదగాలి : ఏడీ విజయశాంతి

నవతెలంగాణ-ధర్మసాగర్

ముదిరాజు సంఘ సభ్యులే కాకుండా ఎస్సీ,ఎస్టీ కమ్యూనిటీ ప్రజలు కూడా చేపల పెంపకంతో ఆర్థికంగా ఎదగచ్చని మచ్చ శాఖ ఏడి విజయశాంతి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కరుణాపురంలో రాజారపు ప్రతాప్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ ప్రజలకు సెంట్రల్ గవర్నమెంట్ సంస్థ అయిన ఎంపీఈడీ ఏథి మెరైన్ ప్రొడక్ట్ ఎక్స్‌పోర్ట్ దేవోలెప్మేనట్ అథారిటీస్ సంస్థ వారిచే చేపల పెంపకంపై శిక్షణ కార్యక్రమంమాజీ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యులు రాజారపు ప్రతాప్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం ముదిరాజ్ లే కాకుండా వ్యవసాయ భూమి కలిగిన ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ వాళ్ళకు 100శాతం సబ్సిడీతో చేపలు పెంచి ఆర్థికంగా అభివద్ధి చెందవచ్చుని సూచించారు. అనంతరం రాజారపు ప్రతాప్ మాట్లాడుతూ రైతులు తమకున్న భూమిలో పంటలు పండించే దానికన్నా సులభంగా చేపల పెంపకం వలన అధిక లాభా లు తొందరగా పొందవచ్చని ఈ సదవకాశాన్ని ఎస్సీ ఎస్టీ కమ్యూనిటీ చెందిన ప్రతిఒక్కరు ఉపయోగించుకోవచ్చన్నారు. అనంతరం శిక్షణలో పాల్గొన్న వారికి సర్టిఫికెట్లను అందించారు.కార్యక్రమంలో ఎంపీఈడిఏ జేటిఓ డాక్టర్ వై.బంగారమ్మ, హనుమకొండ జిల్లా ఏడి డాక్టరు టి.విజయభారతి,సెయింట్ ఆంథోనీ స్కూల్ చైర్మన్ రాజారపు ప్రతాప్, డైరెక్టర్ రాజారపు అనూష, కరస్పాండెంట్ రాజారపు ప్రభుదేవా, ప్రిన్సిపల్ సుధాకర్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

బొడ్డెమ్మ తల్లి నిమజ్జోత్సవం



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ నగరంలోని పోచమ్మ వీధి రంగాన్న దర్గాజ ప్రాంతంలో ప్రతీ సంవత్సరం నిర్వహించే బొడ్డెమ్మ తల్లి ప్రతిష్టించి తొమ్మిది రోజులు భక్తి శ్రద్దలతో ఆరాధించే పిల్లలు స్త్రీలు ఆటపాటలతో సాయం సంధ్య వేళ సంబరాలు జరుపుకుని సంస్కృతి సాంప్రదాయాన్ని కొనసాగించిన బొడ్డెమ్మ తల్లి ఉత్సవం ముగించుకొని బతుకమ్మ తల్లి వేడుకల ప్రారంభానికి సిద్ధమయ్యే మహిళ లోకానికి అత్యంత పవిత్రమైన దేవీ నవరాత్రుల ఉత్సవాలకు సిద్ధమవుతున్న ఆడపడుచులను అమ్మవారి అనుగ్రహం ఉండాలని కోరుకుంటున్నారు.

ఉదారస్వభావం చాటుకున్న సాంబమూర్తి



నవతెలంగాణ-కమలాపూర్

మండల కేంద్రానికి చెందిన తౌటం సాంబమూర్తి(రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్) వారి భార్య భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం సుమారు రూ.6లక్షల వ్యయంతో తయారు చేయించిన స్వర్గరథాన్ని కమలాపూర్ గ్రామపంచాయతీకి శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్ కట్కూరి విజయతిరుపతిరెడ్డి మాట్లాడుతూ సాంబమూర్తి ఉదార భా వం గర్వించదగ్గ విషయం అన్నారు. ఉరిబిడ్డగా గ్రామానికి సేవ చేసేందు కు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. అనంతరం సాంబమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పెండ్యాల రవీందర్ రెడ్డి, కమలాపూర్ పద్మశాలి మండల, పట్టణ శాఖ అధ్యక్షులు బొప్ప శివశంకర్, బైరి దశరథం, ప్రధాన కార్యదర్శి పులికంటి రాజేందర్, తవటం రవీందర్, మెండు రమేష్,ఈటల సమ్మయ్య, మిట్టపల్లి ప్రభాకర్, గాజుల సతీష్, వెల్ది కుమార్, కనుకుట్ల శ్రీనివాస్, దేశం ఐలయ్య గౌడ్, సంపత్ కుమార్, తుమ్మ సాంబమూర్తి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

పరిమళ కాలనీలో చోరీ

- రూ.3.20 లక్షల నగదు, బంగారం అపహరణ

నవతెలంగాణ-హసన్‌పర్తి

కేయూసీ పోలీస్ స్టేషన్ పరిధిలోని పరిమళ కాలనీలో శుక్రవారం చోరీ జరిగింది. గుర్తు తెలియని వ్యక్తులు ఇంట్లో చొరబడి రూ.3.20 లక్షల నగదు, బంగారు ఆభరణాలు చోరీకి గురైనట్లు కేయూసీ ఇన్ స్పెక్టర్ అబ్బయ్య తెలిపారు. ఇన్ స్పెక్టర్ కథనం ప్రకారం.. కేయుసీ పోలీసు స్టేషన్ పరిధిలో పరిమళ కాలనీకి చెందిన మక్బులుద్దీన్ ఇంట్లో గురు రాత్రి ఇంట్లో చొరబడి బీరువా పగుల గొట్టి అందులో ఉన్న రూ.2.50 లక్షల నగదు, రూ.70 వేల విలువ గల తులన్నర బంగారం అపహరణకు గురైనట్లు పోలీసులు గుర్తించారు. చోరీకి గురైన సొత్తు మొత్తం విలువ రూ.3.50 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని క్లూస్ టీమ్ ఆధారంగా దర్యాప్తును వేగవంతం చేస్తున్నట్లు కేయూసీ ఇన్ స్పెక్టర్ అబ్బయ్య తెలిపారు. ఈ దొంగతనానికి పాల్పడిన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. దసరా పండగ సెలవుల కోసం వెళ్తే స్థానిక పోలీస్ స్టేషన్ యందు సమాచారం అందించాలని ప్రజలను ఆయన కోరారు.

ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎంపీపీ



నవతెలంగాణ-జనగామ

ఈనెల 16వ తేదీన జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ ఏర్పాట్లను శుక్రవారం జనగామ ఎంపీపీ మేకల కళింగరాజు పరిశీలించారు. సీఎం కేసీఆర్ మహాసభకు పార్టీ శ్రేణులు, జనగామ మండలంలోని ప్రజలను పెద్దఎత్తున తరలించాలని పిలుపు నిచ్చారు. ఊరూరా గడప గడప తిరుగుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు అవగాహన చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నిమ్మల స్వామి, నాయకులు జగదీశ్, సుధాకర్, యువజన నాయకులు కొమ్ము రాజు, ప్రభాకర్, ప్రసాద్, ప్రవీణ్, దానియల్, సల్మాన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన యూత్



నవతెలంగాణ-కొడకండ్ల

యూత్‌కు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మండలంలోని రామవరం గ్రామానికి చెందిన యువకులు పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి ఝాన్సీ రెడ్డి సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం యువకులను, బడుగు, బలహీన వర్గాల ప్రజలను మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని మోసం చేసిందని, ప్రజలకు ఏమి జరగాలన్న కాంగ్రెస్‌తోనే సాధ్యమని, రాబోయే రోజులలో రాష్ట్రంలో, పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో రామవరం గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క సారయ్య, మండల ఉపాధ్యక్షుడు మహేందర్, వార్డు సభ్యుడు బాల్య మహేందర్, కొడకండ్ల పట్టణ మాజీ ఉపసర్పంచ్ వనం మోహన్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితుల ఓట్లు అడిగే హక్కు లేదు : కాంగ్రెస్

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



దళిత కుటుంబాలకు ఆర్థిక పరిపుష్టి కల్పిస్తామని దళిత బంధు ఆశజూపి మోసం చేసిన బీఆర్ఎస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదని కాంగ్రెస్ ఉమ్మడి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి, వరంగల్ ఈస్ట్ నియోజకవర్గ ఇన్చార్జి కొలిపాక సతీష్ అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేవలం స్వార్థ రాజకీయ కుట్రతోనే దళిత బంధు పథకాన్ని నియోజకవర్గంలో అడ్డుకున్నది ఎవరో దళితులకు తెలుసునని అలాంటి వారికి ఓట్లు వేసేందుకు దళిత సమాజం సిద్ధంగా లేదన్నారు. 1100 యూనిట్లను పంపిణీ చేస్తామని చెప్పి నిస్సిగ్గుగా అడ్డుకున్నది అధికారపార్టీ బడా నాయకుడు కాదా..? అని ప్రశ్నించారు. నీతి, నిజాయితీ అని పేరు చెప్పుకుంటున్న నాయకులకు రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదని హెచ్చరించారు. ప్రజల్ని మభ్యపెట్టి ఓట్లను దండుకుందామని చూస్తే ప్రజలు ఊరుకోరని చైతన్యవంతులుగా తమ ఓటు హక్కుతో తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మేకల మల్లేశం, బీసీ సెల్ జిల్లా కార్యదర్శి కోల శ్రీనివాస్, నాయకులు పోలేపల్లి సంపత్ రెడ్డి, కుంభం ఉపేందర్, జంపాల శ్రీనివాస్, నీల రాము, గుర్రం సోమయ్య, పొన్న శేఖర్, శ్రీనివాస్ రెడ్డి, రఘు, సమ్మయ్య, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి కాంగ్రెస్

- కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీలే కాంగ్రెస్‌ని అధికారంలోకి తీసుకువస్తాయని కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గూడూరు గుడికుంట్ల తండాలకు చెందిన సుమారు 250 మంది బీఆర్ఎస్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలకు ప్రజలందరూ ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో కుటుంబ పాలనతో అరాచకాలు పెరిగాయని ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదన్నారు. పాలకుర్తిలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండలాధ్యక్షులు కుమార స్వామి, తిరుమలగిరి సర్పంచ్ బక్క పుల్లయ్య, గూడూరు నాయకులు బిక్షపతి, దేవేందర్, మహేందర్, ఆదినారాయణ, కోతి రాజు, వల్లాల కుమారస్వామి, గిలకత్తుల కేదారి, మాజీ ఎంపీపీ కార్పోతుల శ్రీనివాస్, అనుముల మల్లారెడ్డి పాల్గొన్నారు.

వైయస్సార్ టీపీని ఆదరించండి

- నియోజకవర్గ నాయకులు విజయ్ నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి


పాలకుర్తి నియోజకవర్గంలో వైఎస్ఆర్ టిపి పోటీ చేస్తుందని ప్రజలు అండగా ఉండి ఆదరించాలని వైయస్సార్ టిపి నియోజకవర్గ నాయకులు, ఉస్మానియా ఉద్యమ నేత లాకావత్ విజయ్ నాయక్ ప్రజలను కోరారు. శుక్రవారం విజయ్ నాయక్ మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో వైయస్సార్ టిపి పోటీ చేస్తుందని తెలిపారు. గత ఎన్నికలలో అధికార పార్టీలను గుబులు పుట్టించి పోటీపడి దాదాపున 6000 ఓట్లతో మూడో స్థానంలో నిలిచామని తెలిపారు. ప్రజలు అసెంబ్లీ ఎన్నికల్లో అవకాశం కల్పిస్తే నియోజకవర్గ సమస్యలు, నిరుద్యోగులకు జరుగుతున్న అన్యాయాల పై పోరాడతానని తెలిపారు.

వాస్విక్ ఫౌండేషన్ నాలుగవ వార్షికోత్సవం

నవతెలంగాణ-బచ్చన్నపేట



వాస్విక్ ఫౌండేషన్ ఛైర్మెన్ నిడిగొండ నరేష్ కుమార్ బృందం వారితో కలిసి కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి అజయ్ కుమార్ మిశ్రాను మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి వివిధ అంశాలపై చర్చించడం జరిగింది. వాస్విక్ ఫౌండేషన్‌కి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లండన్ సర్వీస్ ఎక్సలెన్సీ అవార్డ్ గురుంచి తెలుసుకొని సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. నవంబర్ 14న వాస్విక్ ఫౌండేషన్ 4వ వార్షికోత్సవనికి ముఖ్య అతిథిగా రావలసిందిగా ఆహ్వానించగా మంత్రి సానుకూలంగా స్పందిస్తూ రావడానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వైస్ చైర్మన్ నూకల భాస్కర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు హేమంత్ కుమార్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి జెనరల్ సెక్రటరీ శివ, ఇంటిలిజెన్స్ బ్యూరో అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.



డీటీఎఫ్ మహాసభలను జయప్రదం చేయండి


- జిల్లా అధ్యక్షులు ఇప్ప రాంరెడ్డి

నవతెలంగాణ-జనగామ

'మంచి ప్రభుత్వ బడి, మంచి విద్య-ప్రభుత్వ బాధ్యత' డిమాండుతో ఈ నెల 15, 16, 17 తేదీలలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో జరుగు డెమోక్రటిక్ టీచర్స్ 5వ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక (రజతోత్సవ) మహాసభలను విజయవంతం చేయాలని డిటిఎఫ్ జనగామ జిల్లా అధ్యక్షులు ఇప్ప రాంరెడ్డి పిలుపు నిచ్చారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల జనగామలో మహాసభల గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1999లో డిటిఎఫ్‌గా ఏర్పడి, నేటికీ 24 వసంతాలు పూర్తిచేసుకుని 25వ సంవత్సరంలోకి అడిగిడుతున్న సందర్భంగా జరుగుతున్న ఈ రజతోత్సవ మహాసభలు చాలా చరిత్రాత్మకమైనవన్నారు. ఈ మహాసభలలో మేధావులు ప్రొఫెసర్ జగన్మోహన్ సింగ్, డాక్టర్ వికాస్ గుప్త, ప్రొఫెసర్ హరగోపాల్, రచయిత్రి కాత్యాయని విద్మహే, ఎన్. వేణుగోపాల్, పాశం యాదగిరి, కన్నెగంటి రవి, వరలక్ష్మి, డాక్టర్ ఎంఎఫ్ గోపీనాథ్, విద్యావేత్తలు, సామాజిక కార్యకర్తలు హాజరై రాజకీయ, ఆర్థిక, సామాజిక అంశాలపై ప్రసంగిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు బి.చొక్కయ్య, యం. యాదయ్య, యండి. అప్సర్, యం.అయిలయ్య, యం.ఆంజనేయులు, డి.స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి అసెంబ్లీ బరిలో జనసేన : నగేష్

నవతెలంగాణ-పాలకుర్తి



పాలకుర్తి అసెంబ్లీ బరిలో జనసేన పోటీ చేస్తుందని జనసేన నియోజకవర్గ ఇన్చార్జి వెలుతురు నగేష్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జనసేన పార్టీ 32 స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. యువత జనసేన పార్టీకి అండగా నిలవాలని కోరారు. కులమతాల రాజకీయాలను అంతం చేసేందుకే జనసేన రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషిస్తుందన్నారు. ఇటీవలే భూక్య సంతోష్ రోడ్డు ప్రమాదంలో గాయపడటంతో జనసేన ఆధ్వర్యంలో 50 వేల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షుడు జలకం శివకుమార్, తొర్రూరు మండల అధ్యక్షుడు కొండ్లి ఉమేష్, ఈదునూరి సతీష్, ఈదునూరి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ కాంగ్రెస్‌లో కలవరం

- సీనియర్ నేత పొన్నాల లక్ష్మయ్య రాజీనామ
- బీసీలకు అన్యాయం జరిగిందంటున్న పొన్నాల



నవతెలంగాణ-జనగామ

కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ టీపీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య కాంగ్రెస్ పార్టీకి రాజీనామ చేయడం జనగామ కాంగ్రెస్‌లో కలవరం రేకెత్తించింది. జనగామ నియోజక వర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి నియోజ వర్గంలో తమదైన ముద్ర వేసుకున్న పొన్నాల కాంగ్రెస్‌కి దూరం కావడం ఆ పార్టీ నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. శుక్రవారం తమ రాజీనామ లేఖను ఎఐసీసీ అధ్యక్షులకు పంపించారు. పార్టీలో కీలక నేతనై బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని కాబట్టే తమకు అధిష్టానం అవమాన పరిచిందని ఆరోపిస్తూ ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తుంది. అలాగే తమకు జనగామ టికెట్ రాకుండా కొందరు అడ్డుకుంటున్నారని, బీసీలకు అన్యాయం జరిగిందని కలత చెంది రాజీనామ చేస్తున్నట్లు తెలుస్తోంది. గత 45 సంవత్సరాలుగా కాంగ్రెస్‌లో కొనసాగుతూ వైఎస్ రాజశేఖర్ రేడ్డి క్యాబినేట్‌లో ఆయనకు అత్యంక నమ్మకమైన వ్యక్తిగా పొన్నాల మంచి గుర్తింపు పొందాడు. అలాగే నాలుగు సార్లు జనగామ నియోజక వర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందాడు. జనగామ నియేజక వర్గంలోనే కాకుంటా పార్టీలో సీనియర్ నేత కావడమే కాకుండా కీలక మైన వ్యక్తిగా కూడ చెప్పవచ్చు. ఇలాంటి వక్తి కాంగ్రెస్‌ని వీడటం జనగామ నియోజక వర్గంలోని కాంగ్రెస్ శ్రేణులను కళవరపెడుతుందని స్పష్టంగా చెప్పవచ్చు. పార్టీ టికెట్ తమకు కాకుండా నిన్నగాక మొన్న పార్టీలో చేసిన రెడ్డి సామాజిక వర్గానికి చేందిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి టికెట్ కేటాయించడం పట్ల ఆసహనం వ్యక్తం చేస్తున్నాట్లు తెలుస్తోంది.

తమకు టికెట్ దక్కలేదనే ఆవేదన...

సీనియర్ నేతగా కొనసాగుతున్న తమకు కాంగ్రెస్ నుంచి టికెట్ ఇవ్వక పోవడం తమను అవమానించినట్లు పొన్నాల లక్ష్మయ్య భావిస్తున్నట్లు తెలుస్తుంది. గతంలో కూడ తమకు బీసీ బీసీ సామాజిక వర్గం నుంచి సూచిన తమకు ఎలాగైన కాంగ్రెస్ నుంచి టికెట్ వస్తుందని జనగామ కాగ్రెస్ వర్గాలతో మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. దామోజర్ రాజనర్సింగా పాజయాత్రలో కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని పార్టీలో స్థానం కల్పించ వద్దని, పాదయాత్రకు దూరం చేసిన పరిస్థితి కూడ ఉంది. సీఎల్పీ నేత దామేదర్‌రాజనర్సింహా ఆదేశాల మేరకు ఆ సమయంలో కొమ్మూరి అప్పటి వరకు ఆ పాదయాత్రకు దూరం ఉన్నారు. పాదయాత్రకు దూరం చేయగలిగాడు కానీ కొమ్మురికి టికెట్ ఆపలేక పోయారు. జనగామ టికెట్ కేటాయింపులో కనీసం తమ లెక్కచేయలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పొన్నాలకు టికెట్ కేటాయించాలి... పొన్నాలకు అన్యాయం..

టీపీసీసీ మాజీ చీఫ్ పొన్నాల లక్ష్మయ్యకు జనగామ టికెట్ కేటాయించక పోవడం పార్టీ అధిష్టానం అన్యాయం చేసిందని ఆ పార్టీ నేతలు ధర్మ సంతోష్ రెడ్డి, ధర్మపురి శ్రీనివాస్‌తో పాపు పలువురు జనగామ నియోజక వర్గ నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పార్టీలో 45 సంవత్సరాలు పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నేతను కాదనడం బాదాకరం అని వాపోతున్నారు.

ఎదిగిన చోటే ఇమడలేక పోయిన పొన్నాల

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ నియోజకవర్గాన్ని నాలుగున్నర దశాబ్ధాలుగా ఏలిన పొన్నాల లక్ష్మయ్య ఎదిగిన చోట ఇమడ లేకపోయారు. చివరకు పార్టీలోని రాజకీయాలకు తట్టుకోలేక తనంతట తానుగా పార్టీకి దూరమయ్యారు. పాత చేర్యాల నియోజకవర్గంలోని రఘునాథపల్లి మండలం ఖిలేషాపూరంలో పొన్నాల లక్ష్మయ్య జన్మించారు. ఉన్నత చదువుల కోసం (ఏరోనాటికల్ ఇంజనీరింగ్) అమెరికాలోని క్యాలిఫోర్నియాకు వెళ్లారు. మాజీ ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ఆదేశాలతో రాష్ట్రానికి వచ్చిన ఆయన 1985లో మొదటి సారిగా టిడిపి, సిపిఎం అభ్యర్థి ఏసిరెడ్డి నర్సింహారెడ్డి పై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అదే ఏసిరెడ్డిపై 1989లో పోటీ చేసి గెలుపొంది నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి మంత్రి వర్గంలో మొదటి సారిగా మత్స్య శాఖ మంత్రిగా పదవీ బాధ్యలు చేపట్టారు. 1994లో సిపిఎం అభ్యర్థి సిహెచ్ రాజారెడ్డిపై కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. 1999లో అదే సిపిఎం అభ్యర్థి రాజారెడ్డిపై పోటీ చేసి కాంగ్రెస్ శాసన సభ్యునిగా గెలుపొందారు. టిడిపి ప్రభుత్వంలో ఆయన ప్రతిపక్ష శాసన సభ్యునిగా కొనసాగారు. 2004లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన అయన గెలుపొంది వై.ఎస్.రాజేశఖర్‌రెడ్డి మంత్రి వర్గంలో భారీ నీటిపారుదల శాఖ మంత్రిగా జలయజ్ఞంలో కీలకపాత్ర పోషించారు. తిరిగి 2009లో టిడిపి అభ్యర్థి బస్వారెడ్డిపై పోటీ చేసి గెలుపొంది వై.ఎస్. కొణిజేటి రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి మంత్రి వర్గాల్లో కొనసాగారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవించాక ఆయన టిపిసిసి అధ్యక్షులుగాఎంపికయ్యారు. 2014, 2019 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి చేతిలో ఓడిపోయారు. ఈ సారి ఎన్నికల కోసం టికెట్ కోసం హోరాహోరీ పోరాడి పార్టీలో తనకున్న స్థాయిలో సరైన గౌరవం దక్కలేదనే ఉద్దేశంతో పార్టీకి రాజీనామా చేశారు. దీంతో ఇంత కాలం ఆయనను నమ్ముకున్న శ్రేణులు దిక్కుతోచకున్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

- ప్రచారంలో ప్రలోభాలకు గురి చేయరాదు
- ఎన్నికల ఆర్వో, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్

నవతెలంగాణ-పాలకుర్తి



ఈనెల తొమ్మిది నుండి ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిన సందర్భంగా రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల నిర్వహణకు సహకరించాలని పాలకుర్తి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ రాజకీయ పార్టీల నాయకులను కోరారు. శుక్రవారం మండల కేంద్ర ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశం హాలులో రాజకీయ పార్టీల నాయకులతో రోహిత్ సింగ్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల నాయకులు ప్రచార వాహనాలతో పాటు సభలు సమావేశాలు ర్యాలీలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ విద్యాసంస్థలతో పాటు ప్రభుత్వ కార్యాలయాలపై రాజకీయ పార్టీల ప్రచారాలు ఉండకూడదని సూచించారు. వృద్ధులకు వికలాంగులకు పోస్టల్ బ్యాలెట్ కోసం ఈనెల 8 వరకు అవకాశం కల్పించామని తెలిపారు. 40 శాతం దాటిన వికలాంగులకు మాత్రమే పోస్టల్ బ్యాలెట్కు అర్హత అని తెలిపారు. సభలో సమావేశాల్లో కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రసంగాలు చేయరాదని తెలిపారు. గ్రామాల్లో ఏర్పాటు చేసుకునే పార్టీ కార్యాలయాలు పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలో ఉండాలని తెలిపారు. ఫిర్యాదుల కోసం 1950తో పాటు 08716293571 నంబర్లకు, సి-విజిల్ యాప్ ద్వారా ఫిర్యాదులు చేసుకోవచ్చని తెలిపారు. ఫిర్యాదు చేసిన 100 నిమిషాల్లో చర్యలు తీసుకుంటామన్నారు. అభ్యర్థుల ఖర్చులు నామినేషన్ నాటినుండి ప్రారంభమవుతాయని ఒక్కో అభ్యర్థి 40 లక్షల వరకు ఖర్చు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్లైన్ నామినేషన్లు చేసుకునే అభ్యర్థులు అప్లికేషన్లతో పాటు నోటరీతో ఆర్ఓ కార్యాలయంలో అందజేయాలని సూచించారు. వృద్ధులకు పోలింగ్ కేంద్రాల వద్ద వాహనాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల అధికారులకు సహకరించాలని కోరారు. ఒకటి రెండు రోజుల్లో రాజకీయ పార్టీలు బూతుల ఏజెంట్లను నియమించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఓ తీరందాస్ వెంకటేశం, ఎస్సై తాళ్ల శ్రీకాంత్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఫహిమా, ఎలక్షన్ డిటి రామారావు, ఆర్ఐలు రాకేష్, శరత్చంద్ర, నియోజక వర్గంలోని ఏఆర్వోలు వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల పనులు పారదర్శకంగా పూర్తి చేయాలి

- కలెక్టర్ శివలింగయ్య

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



రాబోయే ఎన్నికలకు సంబంధించిన పనులు పారదర్శకంగా వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎన్నికల అధికారి కార్యాలయంలో సెక్షన్‌ల వారీగా నిర్వహిస్తున్న పనుల వివరాలను ఆయన స్వయంగా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి-విజిల్, ఐటి కమ్యూనికేషన్స్ సిబ్బందికి శిక్షణ తరగతులు తన అధ్యక్షతన ఇచ్చామని, మాస్టర్స్ ట్రైనర్స్‌తో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సంబంధిత సిబ్బందికి శజక్షనను వచ్చామన్నారు. సి-విజిల్ యాప్ ద్వారా ఎలాంటి ఫిర్యాదులైన చేయొచ్చని తెలిపారు. వెంటనే జిల్లా ఫ్లైయింగ్ స్క్వాడ్ స్పందించి సమస్యను పరిష్కరిస్తారని చెప్పారు. అందుకు కావల్సిన సాంకేతిక పరిజ్ఞానం పొందిన సిబ్బంది సిద్ధంగా ఉన్నారన్నారు. మీడియా మానిటరింగ్ సెల్‌లో 24 గంటలు మూడు దఫాలుగా లోకల్ కేబుల్ చానల్స్, జిల్లా దిన పత్రికలు పరిశీలించడం జరుగుతుందన్నారు. అందుకు కావల్సిన శిక్షణను జిల్లా సిబ్బందికి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటి, కమ్యూనికేషన్, ఫ్లైయింగ్ స్క్వాడ్, మీడియా సంబంధిత సిబ్బంది, సహాయ ఎన్నికల అధికారి సుహాసిని, ఎన్నికల విభాగం తహసీల్దార్ శ్రీనివాస్, సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.



సీపీఎం బలోపేతానికి పాటుపడాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మాకు కనకా రెడ్డి

నవతెలంగాణ-లింగాలఘనపురం

సీపీఎం పార్టీ బలోపేతం కోసం పార్టీ శ్రేణులు పాటుపడాలని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తాన్న అధికార పార్టీలకు గుణపాఠం చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని దీప్తి ఫంక్షన్ హాల్లో సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులలో జాతీయ అంతర్జాతీయ పరిస్థితులు అనేఅంశం పై కనకారెడ్డి క్లాసు బోధించి మాట్లాడారు. పార్టీ నిర్మాణం ప్రజా సంఘాల నిర్మాణం అనే అంశంపై సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు బోధించారు. ఈసందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి కనకారెడ్డి మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు చెందిన వారికి సీపీఎం అండగా నిలిచి సమస్యలపై పోరాటం చేస్తుందని తెలిపారు. ఎన్నికల్లో ఓట్లకోసం ప్రజలను తప్పుదోవ పట్టించి అధికారంలోకి వచ్చాక ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తుందని విమర్శించారు. కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు డబుల్ బెడ్ రూమ్‌లు, దళిత మూడు ఎకరాల, దళిత బంధు పథకాల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు ఒకటే అన్నారు. ఎన్నికల ఓటు హక్కుతో ప్రజలు తమ సమస్యలు పరిష్కరించే నాయకున్ని పార్టీని ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, మండల కార్యదర్శి తూటి దేవదానం, పార్టీ మండల కమిటీ సభ్యులు శంకరయ్య, మబ్బు ఉప్పలయ్య, సమ్మయ్య, నాయకులు కడారి శ్రీను, నల్ల కుమారు, పాలమాకుల రవి, భాస్కర్, బిక్షపతి, లగ్గాల రమేష్, గుగ్గిళ్ళ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

పశు సంపదపై దృష్టి పెట్టాలి

నవతెలంగాణ-పాలకుర్తి

పశు సంపదపై రైతులు దృష్టి పెట్టి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని మండల పశు వైద్యాధికారి ఎం.శశాంక్ రెడ్డి రైతులకు సూచించారు. శుక్రవారం మండలంలోని అయ్యంగారిపల్లిలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి గేదెలతో పాటు పశువులకు ఎలాంటి వ్యాధులు వచ్చిన పశు వైద్యులను సంప్రదించాలని సూచించారు. వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. 72 పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాపుర్ పశువైద్యాధికారి ఎం.అనేశ్, గోపాలమిత్ర సూపర్వైజర్ వై.రాజేశ్వర్ రావు, గోపాలమిత్రలు, ఏ.వెంకటయ్య, సిఎచ్.సమ్మయ్య, ఆర్.సమ్మయ్య, బి.మధుమోహన్, శ్రీకాంత్ గ్రామస్తులు పాడి రైతులు పాల్గొన్నారు.



కాంట్రాక్టర్ నిర్లక్ష్యం... మహిళలకు శాపం...

- మైదానాన్ని తలపిస్తున్న పాలకుర్తి ఊర చెరువు
- చుక్క నీరు లేకపోవడంతో మహిళల ఆందోళన

నవతెలంగాణ-పాలకుర్తి



కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మహిళలకు శాపంగా మారింది. పాలకుర్తి ఊర చెరువులో చుక్కనీరు లేకపోవడంతో మహిళలు ఆందోళనకు గురవుతున్నారు. నీరు లేక చెరువు అంతా మైదానాన్ని తలపిస్తున్నది. పాలకుర్తి ఊర చెరువును రిజర్వాయర్‌గా మార్చేందుకు 2009లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసింది. సుమారు 15 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ పనుల్లో జాప్యం తప్పడం లేదు. గత రెండు సంవత్సరాల క్రితం కాంట్రాక్టర్ ఊర చెరువు కట్టను పూర్తిగా తొలగించడంతో చెరువులో చుక్క నీరు లేని పరిస్థితి. వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చివరి రోజున వినాయకులను గంగమ్మ ఒడికి చేర్చేందుకు వినాయక ఉత్సవ కమిటీలకు తిప్పలు తప్పలేదు. యుద్ధప్రాతిపదికన రిజర్వాయర్ పనులను పూర్తి చేయాల్సిన కాంట్రాక్టర్ నిర్లక్ష్యం, ప్రభుత్వ అలసత్వంతో ఊర చెరువులో నీరు నిలవకుండా బయటకు వధాగా వెళ్లిపోవుచున్నాయి. ఊర చెరువులో నీరు లేక పోవడంతో బతుకమ్మలను ఎక్కడ వేయాలో అర్థం కాని పరిస్థితిలో మహిళలు ఉన్నారు. రిజర్వాయర్ పనుల సందర్భంగా చెరువులో అక్కడక్కడ ఉన్న గుంతలలో బతుకమ్మలను వేసేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం చర్యలు చేపట్టడం గమనార్హం. ఎంగిలిపూల బతుకమ్మతోపాటు సద్దుల బతుకమ్మ నాటికి మహిళలకు నిరాశే తప్పడం లేదు. రిజర్వాయర్ పనులు పూర్తి చేసి నీటితో జలకళలాడే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుచున్నారు.

కేసీఆర్ సభను విజయవంతం చేయాలి : పల్లా

నవతెలంగాణ-నర్మెట్ట



జనగామలో జరగబోయే కేసీఆర్ సభను విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పళ్ళ రాజేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నర్మెట్ట మండలంలో టిఆర్ఎస్ పార్టీ సమీకృత సమావేశం మండల అధ్యక్షుడు చింతకింది సురేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే రైతుబంధు రాష్ట్ర అధ్యక్షుడు తాటికొండ రాజయ్య, జనగామ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఈనెల 16న కెసిఆర్ సభను విజయవంతం చేయాలన్నారు. కార్యకర్తలు, నాయకులు సమిష్టిగా పనిచేసి నవంబర్ 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో జనగామలో గులాబీ జెండా ఎగురవేయాలని, ప్రజలే నా ఆస్తి... కార్యకర్తలే బలగమని బీఆర్ఎస్ అభ్యర్థి, పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. కొందరు కాంగ్రెస్ నాయకులు పల్లా రాజేశ్వర్ రెడ్డి స్థానికేతుడని వాల్ పోస్టర్లు అంటిస్తున్నారని దమ్ముంటే ప్రజలకు సేవ చేయాలి కానీ వ్యక్తుల మీద కాదని నేను కూడా జనగామ బిడ్డనే అని అన్నారు. మచ్చలేని రాజకీయ నాయకుడిగా పేరు ఉన్న తనను గెలిపించాలని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, జెడ్పిటిసి శ్రీనివాస్, జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఎండి గౌస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు శివరాజు, నర్మెట్ట సర్పంచ్ కమలాకర్ రెడ్డి, నర్మెట్ట తరిగొప్పుల బీఆర్ఎస్ పార్టీ కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి, రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగరావు, ఇమ్మడి శ్రీనివాస్ రెడ్డి, జల్లి సిద్దయ్య, మాజీ మండలాధ్యక్షుడు సుధాకర్, బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి కంతి రాజలింగం, వైస్ ఎంపీపీ మంకెన ఆగిరెడ్డి, టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

బయన్న వాగులో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కొడకండ్ల



బయన్న వాగులో పడి కొండ యాకన్న మృతి చెందిన సంఘటన శుక్రవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. ఎస్ఐ శ్రావణ్ కుమార్ కథనం ప్రకారం పెద్దవంగర మండలం కోరిపల్లి గ్రామానికి చెందిన కొండ యాకన్నతోపాటు మరో నలుగురు చేపలు పట్టేందుకు బయన్న వాగు వద్ద వల విసురుతున్న క్రమంలో కాలు జారి మత్తడిలో కొట్టుకుపోయి మృతి చెందాడన్నారు. మృతుని అక్క కసర బోయిన మమత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శివ పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం జనగామ ఏరియా హాస్పిటల్ తరలించినట్లు ఆయన ఎస్ఐ శ్రావణ్ కుమార్ తెలిపారు.

హామీలను మర్చి పోయే నాయకులను నిలదీయాలి

నవతెలంగాణ-లింగాలఘనపురం



రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఓటు కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటు వేయాలని, ఓటు అడిగే ప్రతి రాజకీయ పార్టీని తాము గెలిస్తే తమ బాగు కొరకు ఏమిచేస్తారని ప్రశ్నించాలని, గతంలో చేసిన హామీలు నేరవేర్చక పోతే నిలదీయాలని ఇది అందరి బాధ్యత అని సాదిక్ ఫౌండేషన్ చైర్మన్, హైకోర్ట్ న్యాయవాది సాదిక్ అలీ అన్నారు. శుక్రవారం మండలంలోని కుందారంలో సాదిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మేలుకో.. ఏలుకో కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తు ఓటు కులం ద్వారా మతం ద్వారా, డబ్బు, మద్యం ద్వారా సాధించవచ్చని అనుకునే వారికీ అవేమి తమను ప్రభావితం చేయవని ప్రజలందరు ఒక తాటిపై నిలబడి మన దేశ ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో సాదిక్ ఫౌండేషన్ సిబ్బంది సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే పేదల సంక్షేమం : ఎమ్మెల్యే శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్



రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ గెలుపు కొరకు మున్సిపల్ పట్టణంలోని 28 వార్డులో నిర్వహించిన బూత్ కమిటీ సమావేశంలో మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ మాట్లాడారు. బీఆర్ఎస్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు గద్దె రవి, చిట్యాల జనార్ధన్, కౌన్సిలర్ గోగుల అనురాధ రాజు, యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, పృథ్వీరాజ్, బాలు నాయక్, దాసరి రావిష్, డౌలాగర్ శంకర్, జన్ను మహేందర్, పెద్దబోయిన కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంతి భవనానికి మరమ్మతులు చేపట్టాలి : కలెక్టర్

నవతెలంగాణ-మరిపెడ



మండల కేంద్రంలో ఉన్న విశ్రాంతి భవనానికి మరమ్మతులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కే.శశాంక్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆర్.అండ్.బి గెస్ట్ హౌస్‌ను అకస్మికంగా తనిఖీ చేసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బిల్డింగ్‌ను పరిశీలించి రానున్న ఎన్నికలకు అధికారుల విడిది కోసం ఏవైనా మరమ్మతులు ఉంటే చేపట్టి సిద్ధం చేయాలని అన్నారు. గెస్ట్‌హౌస్ ముఖద్వారాన్ని సరిచేయాలన్నారు. పచ్చదనాన్ని ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు సూచించారు. విద్యుత్ మరమ్మతులకు పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. ఈ పరిశీలనలో ఆర్డీఓ నరసింహారావు, ఆర్అండ్‌బి ఈఈ తానేశ్వర్, తహసిల్దార్ సైదులు, మునిసిపల్ కమిషనర్ ఏ.రాజు తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్‌లో కలెక్టర్ తనిఖీలు

నవతెలంగాణ-మహబూబాబాద్



రానున్న అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా జిల్లాలోని డోర్నకల్ నియోజకవర్గంలోని దంతాలపల్లి మండలం వేములపల్లి గ్రామ చెక్ పోస్ట్‌ను తొర్రూర్ డిఎస్పీ జి.వెంకటేశ్వరబాబుతో కలిసి జిల్లా కలెక్టర్ కె.శశాంక తనిఖీ చేశారు. వాహనాల రాకపోకలకు గమనించి అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. చెక్ పోస్టల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతీ వాహనాన్ని తనిఖీ చేసి వీడియో గ్రఫీ చేయించాలని, వాహనాల తనిఖీకి సంబంధించిన రిజిష్టర్‌ను పరిశీలించారు. చెక్ పోస్ట్ వద్ద మౌలిక సదుపాయాలను సమకూర్చుకోవాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలనీ, డబ్బు, మద్యం, రవాణాను అరికట్టలని సూచించారు. స్టాటిక్ సర్వేయలెన్స్ అధికారులు రోజువారీ నివేదికలను పై అధికారులకు పంపివ్వాలని, విధులలో అలసత్వం వహిస్తే కఠినంగా వ్యవహరించాల్సివస్తుందని హెచ్చరించారు.

కాంగ్రెస్ కిసాన్ ప్రధాన కార్యదర్శిగా గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మహబూబాబాద్ జిల్లా కిసాన్ ప్రధాన కార్యదర్శిగా కేసంద్రం మండలం కోరుకొండపల్లి గ్రామానికి చెందిన బీరం గోపాల్ రెడ్డిని నియమిస్తూ మహబూబాబాద్ జిల్లా కిసాన్ అధ్యక్షులు తోట వెంకన్న ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎంపిక చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్ రెడ్డి మాట్లాడుతూ నాకిచ్చిన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి ప్రతి రైతుకు సంక్షేమ ఫలాలు అందించే విధంగా సాయశక్తుల ప్రయత్నం చేస్తానని నాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి తగు న్యాయం చేస్తానని తెలిపారు. బాధ్యత ఇచ్చిన జిల్లా, మండల అధ్యక్షులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందనలు తెలిపారు.

మిర్చి రైతులను ఆదుకోవాలి : విష్ణు నాయక్

నవతెలంగాణ-కురవి

మండలంలో మిర్చి రైతులను ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు ఆదుకోవాలని, మిర్చి పంటలకు గుబ్బ రోగం సోకడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని కిసాన్ పరివార్ సంస్థ మండల నాయకులు విష్ణు నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని సూర్య తండాకు చెందిన తేజావత్ మంగ్య తన మిర్చి తోటకు గుబ్బరోగం సోకి మిర్చి తోటను పూర్తిగా ధ్వంసం చేయగా పంట క్షేత్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా విష్ణు నాయక్ మాట్లాడుతూ ఈ ఏడాది మిర్చి పంట పండించే రైతులు కొండంత ఆశతో మొక్క నాటిన నాటి నుండి పూత వచ్చే స్టేజి వరకు ఎంతో డబ్బులు ఖర్చు చేసి సాగు చేశారని, దిగుబడి అధికంగా వస్తుందని అనుకున్న క్రమంలో గుబ్బరోగం సోకి పంటను పూర్తిగా ధ్వంసం చేసుకునే పరిస్థితి వచ్చిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పట్ల వ్యవసాయ అధికారులకు చిత్తశుద్ధి ఉంటే మిర్చి పంట పండించిన ప్రతి రైతుకు నష్టపరిహారం వచ్చేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నష్టపోయిన రైతులకు నియోజకవర్గంలో కిసాన్ పరివార్ సంస్థ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.

క్రీడలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది

ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి

నవతెలంగాణ-తొర్రూరు

క్రీడలకు పెద్దపీట వేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తోందని ఎస్‌జీఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జ్యోతి అన్నారు. ఎస్‌జీఎఫ్ఐ ఆధ్వర్యంలో 67 రాష్ట్రస్థాయి 17, 19 ఏళ్ల బాల, బాలికల రగ్బీ పోటీలు శుక్రవారం డివిజన్ కేంద్రంలోని జెడ్పి హెచ్ఎస్ పాఠశాల, యతి రాజారావు పార్కులో ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో 10 జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడారు. రగ్బీ క్రీడలో రాణిస్తే ఉద్యోగ, ఉపాధి అవకాశాల్లో రిజర్వేషన్లు వర్తిస్తాయని తెలిపారు. రాష్ట్రంలో ఈ క్రీడకు ఆదరణ పెరిగిందని తెలిపారు. రగ్బీ క్రీడలో జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను తీర్చిదిద్దుతున్నామని, క్రీడాకారులు కూడా మరింతగా రాణించాలని కోరారు. ఈ పోటీల్లో 600 మంది క్రీడాకారులు, 30 మంది టెక్నికల్ ఆఫీసల్,100 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి, క్రీడా కన్వీనర్ చెడుపెల్లి ఐలయ్య, రాష్ట్ర పరిశీలకులు యూనస్ ఖాన్, బిస్మన్న, రమేష్, శ్రీనివాస్, పేట టీఎస్ జిల్లా కార్యదర్శి విజయ్ కుమార్, సునీల్, రేమో శ్రీనివాస్, మైలా మాధవి, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

త్యాగాలు మాయి.. భోగాలు మీయా..?

ఉస్మానియా యూనివర్సిటీ మాజీ జేఏసీ నేత నెహ్రూ

నవతెలంగాణ-మరిపెడ



మల్లీ దశ తెలంగాణ ఉద్యమంలో లాఠీలను తూటాలను లెక్కచేయకుండా రక్తం చిందించి త్యాగాలు చేసింది మేమైతే తెలంగాణ ద్రోహులు కొంత మంది ఈరోజు భోగాలు అనుభవిస్తున్నారని ఉస్మానియా యూనివర్సిటీ మాజీ జేఏసీ నాయకులు లునావాత్ నెహ్రూ నాయక్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక వినూత్న పాఠశాలలో మల్లీ దశ తెలంగాణ ఉద్యమకారులకు త్వరలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడానికి సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ ఉద్యమం కోసం డోర్నకల్ నియోజకవర్గంలో ముఖ్యంగా మరిపెడ మండల కేంద్రంలో తలలు పగలగొట్టి రక్తం చిందించిన గుగులోతు అమ్రు నాయక్, బల్లెం అప్పయ్య, అమరుడు వీరారం ఎల్లయ్య కుటుంబాలను, తెలంగాణ పోరాట యోధులు కడవరకు తెలంగాణ కోసం పోరాడిన కార్యకర్తలను అధికార పార్టీ విస్మరించిందని నెహ్రూ నాయక్ విమర్శించారు. అలాంటి వారిని గుర్తించి త్వరలో డోర్నకల్ నియోజకవర్గం తెలంగాణ ఉద్యమ వీరుల ఆత్మీయ సమ్మేళనంను మరిపెడ మండల కేంద్రంలోని ఏర్పాట్లు చేస్తున్నట్లు దీనికి ప్రముఖ జర్నలిస్టు, బీసీ సంఘం నేత కృష్ణ చిన్న గూడూరు వాసి నాయకత్వం వహిస్తారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బిజెపి అర్బన్ అధ్యక్షులు లింగన్న, రూరల్ అధ్యక్షులు బింగి రమేష్, ఇతర మండలం నుంచి వచ్చిన తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు సేవించి యువకుడు మృతి

నవతెలంగాణ-గార్ల



వ్యక్తి గత కారణాలతో పురుగుల మందు సేవించి యువకుడు మృతి చెందిన విషాద సంఘటన మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని తీర్లాపురం గ్రామం కొత్త తండాకు చెందిన బానోత్ హరి(35) అనే యువకుడు పురుగుల మందు సేవించగా గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన మహ-బాద్ హాస్పిటల్‌కు తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. మృతికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ విషయమై ఎస్సై బానోత్ వెంకన్నను వివరణ కోరగా పోలీసు స్టేషనుకు ఫిర్యాదు అందలేదని చెప్పారు.

గురుకుల విద్యార్థులలో నైపుణ్యత పెరిగింది

మానుకోట జిల్లా కలెక్టర్ కె శశాంక్

నవతెలంగాణ-మరిపెడ



గతంతో పోలిస్తే గురుకుల విద్యార్థుల్లో నేడు చాలా నైపుణ్యత పెరిగిందని మానుకోట జిల్లా కలెక్టర్ కె శశాంక్ అన్నారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/కళాశాలలో తొమ్మిదవ తరగతి జోనల్ స్పోర్ట్స్ మీట్-2023ను కలెక్టర్ కె.శశాంక ప్రారంభించారు.ముందుగా కళాశాల ప్రాంగణంలోని డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించగా విద్యార్థుల కవాతుతో కలెక్టర్‌ను ఆహ్వానించారు. అనంతరం స్పోర్ట్స్‌మీట్‌ను కలెక్టర్ శశాంక జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెసిడెన్షియల్ పాఠశాలలు వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో, గురుకులాల్లో విద్యార్థులలో నైపుణ్యతలో చాలా మార్పు వచ్చిందన్నారు. ఈ క్రీడలు దాదాపు 9 ఈవెంట్లలో జరుగుతాయని ఈనెల 13 నుండి 26 వరకు అండర్ 14,17,19లలో సుమారు 84-85 పాఠశాలల నుండి దాదాపు 945 మంది విద్యార్థులు పాల్గొననున్నారని అన్నారు. ఆటల యొక్క ప్రాముఖ్యత 10వ తరగతి, ఇంటర్ తర్వాత తెలుస్తుందని ఇప్పుడున్న పరిస్థితుల్లో ఆరోగ్యం ఫిట్‌గా ఉండడానికైనా ఆటలు ఆడాలని విద్యార్థులకు సూచిస్తూ, టీమ్ స్పిరిట్ ఉండాలన్న, జీవితంలో గెలుపోటములు అనేవి కేవలం ఆటల ద్వారానే తెలుస్తాయన్నారు. గురుకులాలలోని అందరు విద్యార్థులను ఆటలలో పాల్గొనే విధంగా ప్రిన్సిపాల్‌లు ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు. రానున్న రోజులలో ఈ జోన్ నుండి ఎక్కువ పతకాలు, విజయాలు సాధించాలని, అలాగే ఇంటర్ సొసైటీ మీట్‌లలో కూడా విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరచాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన విన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ రమాదేవి, సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ అధికారి సుధాకర్, ఈడిఎస్సీ కార్పొరేషన్ బాలరాజు, ఆర్‌సీఓ ప్రత్యూష, సొసైటీ స్పోర్ట్స్ అధికారి రామ్ లక్ష్మణ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ వెంకట్ రెడ్డి, మండలాల అధికారులు, ప్రిన్సిపాల్‌లు, పిడిలు, పిఈటీలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల సీట్ల అవకతవకలపై చర్యలు చేపట్టాలి

- సీటుకు 30 నుంచి 50 వేల రూపాయలు వసూలు
- మిర్యాలగూడ ప్రిన్సిపల్ శారద, పుష్పలపై కఠిన చర్యలు తీసుకోవాలి
- గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కిషన్ నాయక్ డిమాండ్



నవతెలంగాణ-కురవి

రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలనే లక్ష్యంతో కోట్ల రూపాయల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన గిరిజన గురుకుల పాఠశాలల్లో జరుగుతున్న అవకతవకలు, ఆరోపణలపై ఉన్నత అధికారులు సమగ్ర విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు మాలోత్ కిషన్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కొన్ని గిరిజన గురుకుల పాఠశాలలోని ప్రిన్సిపల్‌తో పాటు ఉపాధ్యాయులు కాసుల కోసం కక్కుర్తిపడుతూ విద్యార్థులకు కేటాయించిన సీట్లను రూ.30 వేల నుండి 50 వేల రూపాయల వరకు అమ్ముకుంటూ లక్షల రూపాయలు గడిస్తున్నారనే ఆరోపణలు విరివిగా వినిపిస్తున్నాయని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలోని మిర్యాలగూడ పట్టణంలో గిరిజన గురుకుల పాఠశాలలో ప్రతిభ ఆధారంగా సీట్లు కేటాయిస్తున్నప్పటికీ విద్యా సంవత్సరం మధ్యలో వెళ్లిపోయిన విద్యార్థుల ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు గురుకులంలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్న శారద, మ్యాథమెటిక్స్ టీచర్ పుష్పలు ఇద్దరు కలిసి ప్రస్తుతం నాలుగు ఖాళీ సీట్లకు గాను మూడు సీట్లను అమ్ముకున్నారని, ఉన్న ఒక్క సీటు విషయంలో విద్యార్థుల తల్లిదండ్రులతో డబ్బులు డిమాండ్ చేస్తున్న ఆడియో ప్రస్తుతం వైరల్‌గా మారి చెక్కర్లు కొడుతుందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రచారం అవుతున్న ఆరోపణలపై ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే గిరిజన పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్య అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.

ప్రభుత్వ ప్రాథమిక ఆసుపత్రిలో ప్రైవేటు వైద్యుడు వైద్యం

- బాధితులను పట్టించుకోని వైద్యులు
- బాధ్యులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-తొర్రూరు



ద్విచక్ర వాహనంపై నుంచి పడి గాయపడిన మహిళ పాగంటి లింగమ్మ వైద్యం కోసం శుక్రవారం తొర్రూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే వైద్యులు పట్టించుకోకపోవడంతో ఓ ప్రైవేటు వైద్యుడిని పిలిపించుకొని వైద్యం చేయించుకున్న సంఘటన స్థానిక ప్రభుత్వ ప్రాథమిక కేంద్రంలో చోటుచేసుకుంది. గాయాలపాలైన మహిళ బంధువులు మహేందర్ తెలిపిన వివరాల ప్రకారం ఆగపేట గ్రామానికి చెందిన పాగంటి లింగమ్మ తొర్రూరుకు ద్విచక్ర వాహనంపై వస్తుండగా తొర్రూరు పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్‌లో కళ్లు తిరిగి కింద పడటంతో తలకు గాయం అయింది. వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం మధ్యాహ్నం ఒంటి గంటకు తీసుకొచ్చామన్నారు. కానీ డ్యూటీలో ఉన్న డాక్టర్లు ఓపి స్లిప్‌లో ఐదు రకాల టాబ్లెట్ రాసి ఇచ్చారని, తలకు రక్తం కారుతున్నప్పటికీ పట్టించుకోలేదని ఆరోపించారు. ఏమాత్రం పట్టించుకోకపోవడంతో రక్తస్రావం ఆగక తమకు తెలిసిన ప్రైవేటు వైద్యుడిని పిలిపించుకొని కుట్లు వేయించి వైద్యం చేయించుకోవాల్సి వచ్చిందన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని వారు జిల్లా కలెక్టర్‌ను కోరారు. దీనిపై స్థానిక డిప్యూటీ డిఎంహెచ్వోను వివరణ కోరగా అందుబాటులో లేరు. దీనిపై పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. ఇలా జరగడం ఇది మొదటిసారి ఏం కాదని తరచూ ఇలా జరుగుతూనే ఉన్నాయని, అర్జీలపై చర్యలు తీసుకోకపోవడంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు వాపోయారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

వ్యవసాయ కార్మికులకు కూలీ బంధు పథకం అమలు చేయాలి

- వ్యాకాస జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుట్ల వెంకన్న

నవతెలంగాణ-కురవి



భూమి లేని వ్యవసాయ కార్మికుల సంక్షేమానికి ఎన్నికల మ్యానిఫెస్టోలో కూలీ బంధు పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న, సీపీఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డిలు డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం రెండవ మండల మహాసభను తురక రమేష్ అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ కూలీలకు పని లేని రోజులలో పని కల్పించే గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో నిధుల కోత విధిస్తూ నిర్వీర్యపరిచే కుట్ర పన్నుతుందని విమర్శించారు. భూమిలేని నిరుపేదలు వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిని ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని, సంక్షేమ పథకాలలో ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గ కమిటీని ఎన్నుకున్నారు. సంఘ గౌరవాధ్యక్షులుగా కన్నే వెంకన్న, అధ్యక్షులుగా బసవ కొమరయ్య, ప్రధాన కార్యదర్శిగా బత్తుల వెంకటేశ్వర్లు, కోశాధికారిగా అప్పాల వెంకన్నలతో పాటు ఏడుగురుతో కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మహాసభలో పార్టీ మండల కార్యదర్శి కర్ణం రాజన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు పోగుల శ్రీనివాస్ గౌడ్, బుర్ర సమ్మయ్య, దూదికట్ల సారయ్య, నిలిగొండ నాగేశ్వరరావు, బూర్గుల కృష్ణ పాల్గొన్నారు.

రైతులకు అధిక సాంద్రత పత్తి సాగు పంటలపై అవగాహన

- కేవీకే మల్యాల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మాలతి

నవతెలంగాణ-నెల్లికుదురు



రైతులు వేసే వివిధ రకాల పంటలపై, అధిక సాంద్రత పత్తి సాగు పంటపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కేవీకే మల్యాల ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ మాలతి, ఇన్చార్జి జిల్లా వ్యవసాయ అధికారి లక్ష్మీనారాయణ తెలిపారు. మండలంలోని ఆలేరు గ్రామంలో రైతులకు అధిక సాంద్రతలో పత్తి సాగుపై మండల వ్యవసాయ అధికారి నెలకుర్తి రవీందర్ రెడ్డితో కలిసి శుక్రవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ అధిక సాంద్రత విధానంలో సాలుకి సాలుకి మధ్య దూరం రెండున్నర అడుగులు (2ఫీట్ల 6 ఇంచులు), మొక్కకి మొక్కకి మధ్య దూరం ముప్పావు ఫీట్ నుండి ఒక ఫీట్ (0.9ఇంచ్ నుండి 1ఫీట్) దూరం పాటించాలన్నారు. ఇలా నాటడం ద్వారా సాధారణ పద్ధతిలో వేసే మొక్కల సంఖ్య కంటే రెట్టింపు మొక్కలు వేసుకోడం జరుగుతుంది. సాధారణ పద్ధతిలో ఏకరానికి 8 వేల నుండి 10 వేల మొక్కలు వస్తే ఈ పద్ధతిలో 16 నుండి 20 వేల మొక్కలు వేసుకోవడం జరుగుతుంది. మొక్కలు ఎక్కువగా పెరగకుండా పరిస్థితిని బట్టి రెడు సారు 45 రోజులకు ఒకసారి, 65 రోజులకు ఒకసారి మెపిక్వాట్ క్లోరైడ్(ప్లాంట్ గ్రోత్ రెగ్యులేటర్) మందును పిచికారి చేసుకోవాలి, దీనిద్వారా మొక్క ఎక్కువగా పెరగకుండా పూత పిందె ఎక్కువ వస్తుందని, అధిక లాభాలు వచ్చే అవకాశం ఉందని అన్నారు. శాస్త్రవేత్త రాంబాబు మిర్చి సాగుపై మాట్లాడుతూ మిర్చిపంటలో ప్రధాన సమస్య అయినటువంటి వైరస్ బొబ్బరోగం వచ్చిన తరువాత అధిక ధరలకు అధిక మందులు వాడి ఆర్థికంగా నష్టపోవడం కంటే చీడ పీడలు రానివ్వకుండా ముందునుండి నివారించే విధంగా సస్యరక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఇందులో భాగంగా మిర్చి తోట చుట్టూ రక్షణకంచే పంటగా జొన్న, మొక్కజొన్న వంటి పంటలు వేయాలన్నారు. దీని వలన రసంపీల్చే పురుగులు వైరస్ వ్యాప్తికి కారణమయ్యే తెల్లదోమను నివారించవచ్చును అన్నారు. రక్షణ కంచె పంట వేయడం వీలు కానప్పుడు గ్రీన్ నెట్ షెడ్ వంటి తెరలను పంట చుట్టూ వాడి పత్తి, వరి వంటి పంటల నుండి మిర్చి పంట పై వ్యాప్తి చెందకుండా ఉంటుందని తెలిపారు. అలాగే గట్లపై వున్న వయ్యారిభామ కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలన్నారు. వయ్యారిభామ కలుపు వైరస్ వ్యాప్తికి కారణమయ్యే తెల్లదోమకు నివాస ప్రాంతంగా వుంటుందన్నారు. అలాగే జీవ నియంత్రకాలు ట్రైకోడర్మా, సూడోమోనాస్ వాడుకోవాలన్నారు సింథటిక్ పైరిత్రాయిడ్ లాంటి మందులు వాడవద్దు అన్నారు. ఇష్టానుసారంగా బయో మందులు వాడి ఆర్థికంగా నష్టపోవద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కిషోర్, రాంబాబు, మండల వ్యవసాయ అధికారి రవీందర్ రెడ్డి, ఉద్యాన అధికారి రాకేష్, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేసంద్రం మండల పరిషత్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఏర్పాటు చేసిన 64 పోలింగ్ కేంద్రాల్లో కనీస సౌకర్యాల ఏర్పాటు కోసం అధికారులు చర్యలు చేపట్టారు. 64 పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సిబ్బంది ఓటర్లకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నారు. దివ్యాంగులు వీల్ చైర్ ద్వారా నేరుగా పోలింగ్ కేంద్రంలోకి ప్రవేశించడానికి అనువైన ర్యాంపు నిర్మాణం చేస్తున్నారు. అలాగే పోలింగ్ కేంద్రాలలో తాగునీరు విద్యుత్ టాయిలెట్ వసతి కల్పిస్తున్నారు. మండల పరిషత్ పరిధిలోని 64 పోలింగ్ కేంద్రాలలో కనీస ఏర్పాటు కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటున్నట్లు తాసిల్దార్ దామోదర్, ఎంపీడీవో రవీందర్రావు తెలిపారు. కేసముద్రం మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను సందర్శించి అవసరమైన చోట ర్యాంపు నిర్మాణాలు పనులను పరిశీలించారు.

ఉపాధ్యాయుడిపై దాడిని ఖండించిన యూటీఎఫ్

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలకేంద్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయునిపై పోలీసుల, ప్రైవేటు వ్యక్తులు కలిసి పోలీస్ స్టేషన్ సాక్ష్యం జరిగిన భౌతిక దాడిని మరిపెడ మండలం టీఎస్ యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జి.గోవర్ధన్, సిహెచ్.ప్రభాకర్ రావులు శుక్రవారం ఖండించారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎస్.కె మహమ్మద్‌ను ఏ సంబంధం లేని రహిమనే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం నిష్కారణంగా తనపై దౌర్జన్యం చేస్తూ ఎస్టీఓ ఆఫీస్ నుండి పోలీస్ స్టేషన్ ఈడ్చుక వెళ్లి పదిమందిలో పరువు తీసి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించగా సదరు పోలీస్ స్టేషన్లో ఉన్న హెడ్ కానిస్టేబుల్ యాకుబ్ ఏలాంటి ఫిర్యాదు స్వీకరించకుండానే క్షణికావేశంతో చేతులతో కర్రలతో మహమూద్ అనే ఉపాధ్యాయుని కొట్టి మోకాళ్ళ గాయపరచిన సంఘటన విచారకరమన్నారు. కాబట్టి సదరు కానిస్టేబుల్, రహీంలపై విచారణ జరిపి శాఖ పరమైన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాము. ప్రభుత్వ ఉపాధ్యాయుడు మహమ్మద్‌కు తగిన న్యాయం జరిపించాలని, పోలీస్ జిల్లా అధికారులు ఈ సంఘటనపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

గడపగడపకు ఆరు గ్యారెంటీల ప్రచారం

నవతెలంగాణ-గూడూరు

కాంగ్రెస్ ప్రవేశపెట్టిన గడపగడపకు ఆరు గ్యారెంటీ పథకాలను ప్రచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి అవగాహన పెంపొందించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నునావత్ రమేష్ అన్నారు. దామరవంచ గ్రామపంచాయతీ పరిధిలో ఆరు గ్యారెంటీలను గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు మండల ప్రధాన కార్యదర్శి బీరం శ్రీపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చంటి స్వామి, దామర వంచ సీనియర్ నాయకులు రాజిరెడ్డి, దామరవంచ ఎంపీటీసీ స్వాతి రవి నాయక్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు గుగూలోత్ బాలు నాయక్, దామరవంచ గ్రామ పార్టీ అధ్యక్షుడు గాదె వెంకట్ రెడ్డి, గూడూరు టౌన్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, పొన్నం మల్లేష్, నునావత్ వీరన్న, వాంకుడోత్ బిక్కు, మండల నాయకులు యాదగిరి, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

శిశువుకు ముర్రిపాలే ప్రాధాన్యం : డీఎంహెచ్‌వో

నవతెలంగాణ-గూడూరు



శిశువు జన్మించగానే తల్లి ముర్రిపాలు తాపించడమే ప్రాధాన్యత ఇవ్వాలని మహబూబాబాద్ జిల్లా వైద్యాధికారి ఏ.అంబరీష అన్నారు. శుక్రవారం భూపతి పేట రైతు వేదికలో అయోధ్య పురం, తీగలలేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలోని ఆశ కార్యకర్తలకు శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి పలు సూచనలు చేశారు. నవజాత శిశువు సంరక్షణలో ప్రతీ శిశువు పుట్టగానే ముర్రుపాలు తీసుకోవటం, ప్రతి రోజూ పుట్టిన పిల్లవానికి రెండు సంవత్సరాలలోపు పిల్లలు తీసుకొనే ఆహార పదార్థాలు, గ్రామీణ ప్రాంతాలలో ముప్పై సంవత్సరాలపై వారు మధుమేహం, బీపీ వారికీ ఇచ్చే చికిత్సలపై అవగాహన కల్పించారు. ఆశ వర్కర్లు విధులను సమర్థవంతంగా నిర్వహించి తగిన గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అయోధ్యపురం వైద్యాధికారి యమున, సిహెచ్ఓ కృష్ణ అర్జునరావు, ఎస్యుఓ శ్రీనివాస్, హెచ్ఈఓ లొక్య నాయక్, హెచ్‌వి హేమలత పాల్గొన్నారు.

వాహన తనిఖీల్లో లక్ష 10 వేలు పట్టివేత

నవతెలంగాణ-గూడూరు



ఏలాంటి ఆధారాలు లేకుండా వాహనంలో లక్ష పదివేలు గుర్తించి సీజ్ చేసినట్లు ఎస్ఐ రానా ప్రతాప్ తెలిపారు. మండలంలోని భూపతిపేట చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం వాహనాల తనిఖీలో వరంగల్‌కు చెందిన ఇనోవా వాహనం తనిఖీ చేయగా డ్రైవర్ సీతారాం వద్ద లక్ష పదివేల రూపాయలు ఎలాంటి ఆధారాలు లేకుండా ఉండడంతో సీజ్ చేసినట్లు ఎస్సై రాణా ప్రతాప్ తెలిపారు. ఏలాంటి ఆధారాలు లేకుండా డబ్బులను తీసుకువెళ్తున్నట్లయితే సీజ్ చేస్తామని సూచించారు. వాహనదారులు ప్రయాణికులు ఎన్నికల నియమవారిని పాటించి సహకరించాలని సూచించారు.

అక్రమ వ్యాపారాలు చట్టరీత్యా నేరం : సీఐ

నవతెలంగాణ-మరిపెడ

అక్రమ వ్యాపారాలు చేయటం చట్టరీత్యా నేరమని మరిపెడ సిఐ లావుడ్య రాజు అన్నారు. శుక్రవారం మండలంలోని సోమ్లాతండా గ్రామపంచాయతీ పరిధిలో ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగా, విస్తృత తనిఖీలు చేసి కార్డన్‌సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా తండలోని1500 లీటర్ల బెల్లం పానకం, 50 లీటర్ల సారాయి, 200 కేజీల నల్ల బెల్లం, 40 కేజీల పట్టికను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ అనుమతి లేని వ్యాపారాలు చట్టరీత్యా నేరమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిషేధించిన గంజాయి లాంటి మత్తు పదార్థాలకు యువతను దూరంగా ఉంచాలని తండావాసులకు ఆయన సూచించారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే స్థానిక పోలీస్‌లకు సమాచార ఇవ్వాలన్నారు. ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో ఎలాంటి గొడవలకు దిగొద్దన్నారు. దౌర్జన్యంగా దాడులు బెదిరింపులకు పాల్పడితే వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై దూలం పవన్ కుమార్, వివిధ మండలం చచ్చిన ఎస్సైలు, ఎక్సైజ్ శాఖ, పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ ఎస్సీసెల్ మండల ఉపాధ్యక్షులుగా పేట రాజు నియామకం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్ పూర్ మండల బీఆర్ఎస్ పార్టీ ఎస్సీసెల్ మండల ఉపాధ్యక్షులుగా పేట రాజును పెద్దపల్లి జెడ్పీ చైర్మన్, బీఆర్ ఎస్ పార్టీ మంథని నియోజక వర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్ , భూపాల పల్లి జెడ్పీ చేర్ పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్, , బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్‌రావుల ఆదేశాల మేరకు శుక్రవారం నియమిస్తున్నట్లు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు వేమునూరి జక్కయ్య తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షులుగా నియమించబడిన పేట రాజుకు నియామక పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పార్టీ నియోజక వర్గ యూత్ ప్రధాన కార్యదర్శి మెరుగు శేఖర్, బీఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు లింగాల రామయ్య, చాకినరపు చందు, సీనియర్ నాయకులు మెరుగు లక్ష్మణ్, మండల ఆర్గనైజర్ తలారి గట్టయ్య, మండల యూత్ ఆర్గనైజర్ చిలుక రమేష్, నాయకులు నిర్ల జీవన్,పేట రమేష్, పేట దేవేందర్, అంబాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి పట్టం కట్టండి

● భద్రాచలం ఇంచార్జ్ తాతా మధు

నవతెలంగాణ-వెంకటాపురం



బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు పట్టం కట్టాలని, బీఆర్ఎస్ పార్టీ భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావును గెలిపించాలని ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలో సీనియర్ నాయకులు గోడవర్తి నరసింహమూర్తి అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీ ముఖ్యనేతల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పాల్గొన్న తాత మధు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మూడవ సారి అధికారం కట్ట బెడుతుందన్నారు. భద్రాచలం అభివృద్ధి తెల్లం గెలుపు తోనే సాధ్యమన్నారు. ఈసందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో గూడ పాటి శ్రీనివాసరావు, ముడుంబా శ్రీనివాస్ పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి: ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-భూపాలపల్లి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన 10ఏళ్లుగా చేసిన అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓటు అడగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మండలంలోని రాంపూర్,గొళ్లబుద్దారం,దూదేకులపల్లి,దీక్షకుంటా, పంబాపూర్ గ్రామాలలో కార్యకర్తలు, బి ఆర్ ఎస్ నాయకుల ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ చేస్తున్న అభివద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తతంగా తీసుకుని వెళ్లాలని కోరారు.మరి ముఖ్యంగా భూపాలపల్లి మండలం రురల్ గ్రామాలలో 60ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూ పట్టా సమస్యలను పరిష్కరించి భూ హక్కు పత్రాలని అందించడం జరిగిందన్నారు.హక్కు పత్రం పొందిన ప్రతి రైతుకు గిరి వికాస పథకం ద్వారా ఉచితంగా బోర్లు వేయించడం జరిగిందని తెలిపారు. ఒక్క వేటు వేస్తే 5సంవత్సరాలు ప్రజల సమస్యల పట్ల,అభివద్ధి కార్యక్రమాల పట్ల పనిచేస్తామని అన్నారు.భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో చాలా పెద్దగా ఉంటుందని, ఎన్నికల నేపథ్యంలో కార్యకర్తలను ముందుగా పలకరించాలని ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, గ్రామాల్లో ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసినం,ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూ సమస్య లను,రోడ్ల సమస్యలను పరిష్కరించుకున్నామన్నారు.ప్రతి కార్యకర్త ఒక ఎమ్మెల్యే అభ్యర్థిగా భావించి ప్రచారం నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం చేస్తున్న అభివద్ధి సంక్షేమ పథకాల గురించి గ్రామాల కూడలిలో చర్చించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్ పర్సన్ కల్లెక్షన్ శోభ రఘుపతిరావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, రూరల్ అధ్యక్షుడు పిన్ రెడ్డి రాజిరెడ్డి, రాంపూర్ సర్పంచులు తాటి వెంకన్న, భూతం సురేష్, బంటు అనూష రమేష్, సుజాత, మాధవి మల్లయ్య, గుగులోతు జ్యోతి మాన్సింగ్, ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

సింగరేణిలో రాజకీయ జోక్యం వల్ల తీవ్ర నష్టం

● ప్రైవేటీకరణతో సింగరేణి మనుగడ ప్రశ్నార్థకం

● సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజ్ కుమార్



నవతెలంగాణ-భూపాలపల్లి

సింగరేణిలో రాజకీయ జోక్యం వాళ్లని తీవ్ర నష్టం జరుగుతుందని,కార్మిక హక్కుల కోసం ఏఐటియుసి నిరంతర పోరాటాలు చేస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్, బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్ లు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే 1 ఇంక్లైన్ లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గేట్ మీటింగ్‌లో రాజ్ కుమార్, అదేవిధంగా కేటీకే 5 ఇంక్లైన్ లో ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్లలో రమేష్ లు మాట్లాడారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ సింగరేణి కార్మికుడు రిటర్మెంట్ అయిన అతడు ఉండడానికి ఇబ్బందులు ఏర్పడే విధంగా ఉందని కార్మికుల సొంతింటి కల నెరవేర్చడంలో యాజమాన్యం పూర్తిగా విఫలమైందని అన్నారు. అట్లాగే పెరిక్స్ మీద ఇన్కమ్ టాక్స్ రద్దు చేయకుండా కార్మికులపై ఇన్కమ్ టాక్స్ భారం మోపుతూ ఆర్థికంగా నష్టం జరిగే విధంగా ఉందని అన్నారు. టీబీజీకేఎస్ గుర్తింపు సంఘం గా ఎన్నికై తొమ్మిది సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు ఒక్క స్ట్రక్చర్ మీటింగ్ కూడా పెట్టకుండా సింగరేణిలో అనేక సమస్యలు పరిష్కారం కాకుండా పెండింగ్‌లో ఉన్నాయని అన్నారు. అట్లాగే నూతన గనుల ఏర్పాటు గురించి ప్రస్తావించని టీబీజీకేఎస్ ప్రభుత్వానికి తొత్తుగా మారిందన్నారు. నూతన గనులు లేకుండా సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని తెలిపారు.సింగరేణిలో ప్రైవేటీకరణ కాంట్రాక్టీకరణ విధానాలతో సింగరేణికి తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. అట్లాగే నాలుగు బ్లాకులు కేంద్ర జాబితాలోకి వెళ్లాయని సింగరేణిలో నూతన గనుల లేకుంటే సింగరేణి మనుగడే లేదని అన్నారు. 10 శాతం ఇచ్చే లాభాల వాటాను ఏఐటీయూసీ పోరాట ఫలితంగా 32 శాతం ఇచ్చే విధంగా కార్మికుల పక్షాన పోరాటాలు నిర్వహించిన ఘనత ఏఐటీయూసీ సింగరేణి కాంగ్రెస్ వర్కర్స్ యూనియన్ దని అన్నారు. టీబీజీకేఎస్ నాయకులు ప్రభుత్వానికి తొత్తులుగా మారడం వల్లనే సింగరేణి ఎన్నికలు డిసెంబర్ 27 కు వాయిదా పడ్డాయని తెలిపారు. ఇలాంటి కార్మిక వ్యతిరేక విధానాలు ప్రభుత్వానికి తొత్తులుగా మారిన టీబీజీకేఎస్ సంఘాన్ని చిత్తుచిత్తుగా ఓడించి పంపించాలని వారు కార్మికులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ నాయకులు ఆసిఫ్ పాషా, గోవిందుల తిరుపతి, కేటీకే 1 ఇంక్లైన్ ఫిట్ సెక్రటరీ మాటేటి శ్రీనివాస్, బి కొమరయ్య భూక్య దేవా రాజేందర్,సత్తి,రమేష్ రెడ్డి,తిరుపతిరెడ్డి,తమ్మలపల్లి శ్రీనివాస్,సాంబయ్య, రామ్ చందర్,కత్తెర శాల,సదయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ లోకి పొలిటికల్ జేఏసీ ఉద్యమ నేత కత్తెరపల్లి భాస్కర్..

● కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు



పొలిటికల్ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు కత్తెర పల్లి భాస్కర్ శుక్రవారం 100 మంది అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కత్తెరపల్లి భాస్కర్ తెలంగాణ ఉద్యమంలో ములుగు జిల్లాలో అద్భుతమైన పాత్ర పోషించారని, భాస్కర్ లాంటివాళ్ళు పార్టీలోకి రావడం ములుగు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేస్తుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సీతక్క అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా కత్తెరపల్లి భాస్కర్ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో ములుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని అందుకోసం నా శాయశక్తుల ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరికకు సహకరించిన కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవియాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికలకు అధికారులు సిద్ధం కావాలి

నవతెలంగాణ-మహాముత్తారం

కేంద్ర ఎన్నికల కమిషన్ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించి, పాటించే విధంగా అధికారులు గ్రామాలలో చర్యలు తీసుకోవాలని మహా ముత్తారం ఎంపీడీవో పెద్ది ఆంజనేయులు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని 24 గ్రామ పంచాయితి కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు తో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మండల పరిషత్ అభివద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు మాట్లాడుతూ.. ఈ నెల 9 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చినందున ఎన్నికలు పూర్తి అయ్యే వరకు ఎలాంటి ఉల్లంఘన జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎలాంటి సంఘటన జరిగిన వెంటనే తహసీల్దార్, లేదా మండల్ కోడ్ అధికారి మండల పరిషత్ అభివద్ధి అధికారికి తెలియ చేయాలని తెలిపారు. అనంతరం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనికి ప్రతి గ్రామంలో 75 మంది కూలీలు పనికి వచ్చేలా చూడాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. అలాగే రైతులకు హార్టికల్చర్ పంటల సాగు గురించి అవగాహన కల్పించి ప్రతి గ్రామంలో రైతులతో రిజిస్ట్రేషన్ చేపించాలని ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి యం శ్రీనివాస్ రావు ఏ.పి.ఓ మోరె కుమారస్వామి, టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలి

● ఫిర్యాదులకు సి విజల్ యాప్,

1950 టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు

● కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



రాబోయే అసెంబ్లీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా కోరారు. శుక్రవారం సమీకత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల అధికారి భవేష్ మిశ్రా, రాబోయే అసెంబ్లీ ఎన్నికల అభ్యర్థుల ఖర్చుల నమోదు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా భవేష్ మిశ్రా మాట్లాడుతూ పారదర్శకంగా ప్రతి అభ్యర్థికి సమాన హక్కులు కల్పిస్తూ ఎన్నికలను నిర్వహించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని, ప్రతి అభ్యర్థి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ నియోజకవర్గానికి అభ్యర్థి ఎన్నికల ఖర్చు వేయడం గరిష్ట పరిమితి 40 లక్షలుగా నిర్ణయించిందని, అభ్యర్థి నామినేషన్ వేసినప్పటి నుంచి కౌంటింగ్ రోజు వరకు చేసే ప్రతి ఖర్చును అభ్యర్థి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అన్నారు.అక్టోబర్ 9న ఎన్నికల షెడ్యూల్ విడుదల జరిగిందని, అభ్యర్థులు నామినేషన్ వేసే వరకు ప్రచారానికి వినియోగించే డబ్బును పార్టీ ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, వాటి వివరాలను సైతం ఎన్నికల ముగిసిన 70 రోజులలో సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. రాబోయే రోజులలో జిల్లాలో జరిగే రాజకీయ పార్టీల సమావేశాలు సభలు ,ఫ్లెక్సీలు, బ్యానర్లు, కర పత్రాలు పంపిణీ , వీఐపీలు పాల్గొనే బహిరంగ సభలు వాటికి అయ్యే వివరాలను నిశితంగా పరిశీలించి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు అభ్యర్థి ఖాతాలో నమోదు చేస్తామని, జిల్లాలో ఉన్న ప్రింటర్లు జిల్లా ఎన్నికల అధికారికి సమాచారం అందించకుండా ఎన్నికలకు సంబంధించిన ఎలాంటి ప్రింటింగ్ చేయడానికి వీలులేదని , ఎన్నికల ఫ్లెక్సీల పై ఎవరు ముద్రిస్తున్నారో వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా ప్రింట్ చేయాలని అన్నారు. ఎన్నికల సమయంలో డబ్బు మద్యం ప్రభావం ఉండకుండా నిరంతరం నిఘా ఉంటుందని, డబ్బు మద్యం పంపిణీ చేసి ప్రజలను ప్రలోభ పెట్టే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నియమా వళిని ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలని,ఎన్నికల కోడ్ ఉల్లంఘనల పై సి విజిల్ యాప్ ద్వారా లైవ్ వీడియో, లైవ్ ఫోటోలతో ఫిర్యాదు చేయవచ్చని, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు 24 గంటల పాటు నమోదు చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ఆడిట్ అధికారి శ్రవణ్ , డిపిఆర్ ఓ వి.శ్రీధర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రింటింగ్ ప్రెస్, ఫ్లెక్సీ షాప్స్ యజమానులు, సంబం ధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ నాయకులారా జాగ్రత్త: ఎమ్మెల్యే సీతక్క



● నేను అడిగితేనే పోడు భూములకు పట్టాలు ఇస్తా అని చెప్పిండు కెసిఆర్

● నేను ప్రతి క్షణం మీ కోసమే బ్రతికాను

● ప్రజల ప్రతి సమస్యను తీసుకువెళ్ళి నా గళం వినిపించాను

నవతెలంగాణ-ములుగు

నేను అడిగితేనే ములుగు జిల్లాకు కలెక్టర్ కార్యాలయ భవనం వచ్చిందని,నేను అసెంబ్లీలో అడిగితేనే మెడికల్ కాలేజ్ వచ్చింది, మల్లంపల్లి మండలం వచ్చింది, ఏటూరునాగారం డివిజన్ వచ్చిందని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. నియోజకవర్గానికి తట్టెడు మట్టి పోయాలెదని చెప్పే బిఆర్ఎస్ పార్టీ నాయకులారా జాగ్రత్తగా మాట్లాడాలని,నేను అడిగితేనే ములుగు జిల్లాకు కలెక్టర్ కార్యాలయ భవనం వచ్చిందినీ,నేను అసెంబ్లీలో అడిగితేనే మెడికల్ కాలేజ్ వచ్చింది, మల్లంపల్లి మండలం వచ్చింది, ఏటూరునాగారం డివిజన్ వచ్చిందనీ కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు.ములుగు మండల జంగాలపల్లి యందు గార్డెన్స్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయగా అట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా ఏఐసీసీ జాతీయ నేత, ఎమ్మెల్యే దనసరి సీతక్క విచ్చేసి రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ములుగు జిల్లాను శాశ్వతమైన అభివృద్ధి చేస్తా అని అన్నారు. ప్రజల కష్ట సుఖాల్లో ఉన్నది నేను అని, ములుగు నియోజకవర్గ ప్రజలే నా కుటుంబం అని, అందుకే నా కుటుంబంలో చావు అయిన, బ్రతుకు అయిన, పెళ్లి అయిన, ఫంక్షన్ అయినా నా కుటుంబ సభ్యులు పిలుస్తున్నారు నన్ను ఒక ఆడబిడ్డగా నేను వస్తె కూడా ఓర్చుకోలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు నాపై దుష్ప్రచారాలు చేస్తున్నారని, చావులకు, పెళ్లిళ్లకు తప్ప అభివృద్ధి ఏం చేసిందని అడిగే వాళ్లకు చెప్తున్నా ములుగు జిల్లా అయింది అంటే నా గెలుపు వల్ల, నేను అడిగితేనే మెడికల్ కాలేజ్ వచ్చింది, నేను అడిగితేనే కలెక్టర్ కార్యాలయం వచ్చింది, నేను అడిగితేనే హెల్త్ ప్రొఫైల్ వచ్చింది, నేను అడిగితేనే ఏటూరునాగారం డివిజన్ వచ్చింది, నేను అడిగితేనే మల్లంపల్లి మండలం ఏర్పాటు అయిందని, నేను అడిగితేనే కెసిఆర్ పోడు భూములకు పట్టాలు ఇస్తా అని చెప్పిందని అన్నారు. అలాగే అధికార పార్టీ ఎమ్మెల్యేల కంటే కూడా ప్రజల కోసం నేను పని చేసినా అని, ప్రజా సమస్యల్లో నిరంతరం నేను పోరాటం చేశా అని, ఒక ప్రతి పక్ష ఎమ్మెల్యేగా ములుగు ప్రాంత ప్రజల సమస్యలను అసెంబ్లీలో మాట్లాడి మన ప్రాంత గౌరవాన్ని పెంచానన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ధరణి పోర్టల్ రద్దు చేసి సాగు చేసే ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కూచన రవళి రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, టీపీసీసీ కార్యదర్శి చల్లా నారాయణ రెడ్డి, జెడ్పీటీసీలు నామా కరంచంద్ గాంధీ, పుష్పలత, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ఎస్.సి.సెల్ జిల్లా అధ్యక్షులు దాసరి సుధాకర్, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎండి. ఆయుబ్ ఖాన్, మత్స్యశాఖ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, ఆర్టీఐ జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇరుసవడ్ల వెంకన్న, బైరెడ్డి భగవాన్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పాలేబోయిన సజన, సహకార సంఘ అధ్యక్షులు బొక్క సత్తిరెడ్డి, పన్నాల ఎల్లారెడ్డి, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల నాయకులు, యూత్ నాయకులు, మహిళా నాయకురాల్లు, కార్యకర్తలు తదితర నాయకులు పాల్గొన్నారు.

మీ ఇంటి ఆడబిడ్డను ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా

● మొదటి మొక్కుల తల్లి గట్టమ్మకు పూజలు

● ప్రచారం ప్రారంభించిన బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి

నవతెలంగాణ-ములుగు



మీ ఇంటి అడబిడ్డగా ఆదరించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి ఓటర్లను కో రారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. శుక్రవారం పార్టీ ఎన్నికల ఇంచార్జి, టిఎస్ రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డితో కలిసి మొదటి మొక్కుల తల్లి గట్టమ్మ తల్లికి పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున పార్టీ శ్రేణులు, నాయకులు తరలివచ్చారు. గట్టమ్మ తల్లికి పూజలు నిర్వహించిన అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి ప్రేమ్ నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వీరికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. కెసిఆర్ పథకాల వల్ల తమ కుటుంబాలకు మేలు జరుగుతుందన్నారు. అయితే గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు వల్ల తమ ఇల్లు పోయే ప్రమాదం ఉందని ఆమె దగ్గర వాపోయారు. ఈ సందర్భంగా నాగజ్యోతి మాట్లాడుతూ అందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు. భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రేమనగర్ గ్రామస్తులంతా ఆమెకు హామీ ఇచ్చారు. అనంతరం ములుగుకు చేరుకున్న బడే నాగజ్యోతి కి ములుగు ఎంపీపీ శ్రీదేవి సుధీర్,పట్టణ అధ్యక్ష, ఉపాధ్యక్షులు చెన్న విజయ్, ఓదెల శరత్ కుమార్, ఎంపీటీసీ లు గొర్రె సమ్మయ్య పిఎసిఎస్ డైరెక్టర్ బైకని సాగర్ ఘన స్వాగతం పలికారు. గొల్లవాడకు చెందిన మహిళలు పార్టీ కార్యకర్తలు బతుకమ్మలతో స్వాగతం పలికారు. హారతులు ఇచ్చారు. నాగజ్యోతి పై పాట పాడుతూ "కేసీఆర్ ఉండగా ఉయ్యాలో. నాగజ్యోతి అక్క బరిలో ఉంది ఉయ్యాలో... మేమంతా మరి ఉయ్యాలో జ్యోతక్క తోనే ఉయ్యాలో... మా ఎమ్మెల్యే మరి ఉయ్యాలో నాగ జ్యోతక్కనే ఉయ్యాలో..." అంటూ పాట పాడుతూ ప్రచారం కొనసాగించారు. గొల్లవాడ, పద్మశాలి నగర్, ప్రగతి కాలనీ, శ్రీనివాస కాలనీలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.

● షాదీఖానా నిర్మించి ఇస్తాం.. ముస్లిం సోదరులకు హామీ

ఎన్నికల్లో గెలుపొందిన ఆరు నెలల్లోగా షాది ఖానా తో పాటు కాంపౌండ్వాల్ నిర్మాణం చేపట్టి ఇస్తామని ముస్లిం సోదరులకు బీఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం మసీదులో మత పెద్దల ఆశీర్వాదం తీసుకున్నారు. భారీ మెజారిటీతో విజయం సాధించాలని వారు ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కాగులమర్రి లక్ష్మణ్ రావు, మాజీ మంత్రి అజ్మీర చందూలాల్ తనయుడు ధరమ్ సింగ్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు రియాజ్ మీర్జా, ములుగు మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, మాజీ ఎంపీపీ వినయ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు రమేష్ రెడ్డి, వేల్పూరి సత్యం, వేములపల్లి బిక్షపతి, ముడతనపల్లి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బీసీ, దళిత బంధు పథకాలకు బ్రేక్..?

● ఎన్నికల కోడ్ నేపథ్యంలోసంక్షేమ పథకాల అమలు వాయిదా

నవతెలంగాణ-మల్హర్‌రావు



ఎన్నికల నియమావళి అమల్లోకి రావడంతో బిసి,దళిత బంధు పథకాల అమలు వాయిదా పడింది.రెండో దశ బిసి,దళితబంధు అమలుకు లబ్ధిదారుల ఎంపికలో జాప్యం చేయడంతో ఈ తంతును ఎన్నికల తరువాత కొనసాగించే అవకాశం ఉంది.బిసిలలోని కుల వత్తుల వారికి రూ.1 లక్ష చొప్పున, దళితులకు రూ.10 లక్షల చొప్పున స్వయం ఉపాది కోసం 100 శాతం రాయితీతో పథకాలను అమలు చేస్తున్న విషయం విదితమే.దళితబంధు రెండో విడతలో ఒక్కొక్క నియోజకవర్గానికి వందమందికి, బీసీల్లో 300 చొప్పున లబ్ధిదారులను ఎంపిక చేసి ఆర్థిక సహాయం అందించాల్సి ఉంది.మొదట విడత దళితబంధు గతేడాది అందించారు.ఈ ఏడాది ఆరంభంలోనే రెండో విడత అందించాల్సి ఉన్నా లబ్ధిదారుల ఎంపికలో తీవ్ర జాప్యం వల్ల పథకం అమలు ఆలస్యమైంది.బిసి బందు గడిసిన ఆగస్టులో మొదటి విడత చెక్కులను పంపిణీ చేశారు.రెండో విడత సెప్టెంబర్ లోనే అందించాల్సి ఉన్న లబ్ధిదారుల ఎంపిక జరగకపోవడంతో ఈ నెలలో అందించాలని నిర్ణయించారు.బిసి సంక్షేమ శాఖ, ఎస్సి సంక్షేమ శాఖలు లబ్ధిదారుల ఎంపిక కార్యక్రమం చేపట్టడానికి చర్యలు తీసుకున్న ఎన్నికల నియామవలి అమల్లోకి రావడంతో రెండు పథకాల అమలుకు బ్రేక్ పడింది.ఈ రెండు పథకాల కింద లబ్ధి పొందాలని ఆశించిన వారికి నిరాశే మిగిలిందని చెప్పవచ్చు.

అవకాశవాద పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలి

నవతెలంగాణ-మహాముత్తారం



రాబోయే ఎన్నికలలో మతోన్మాద బిజెపి, అవకాశవాద బీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని, దేశ ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అది,కారంలోకి వచ్చిన బిజెపి పార్టీ ఏ యొక్క వాగ్దానాన్ని అమలు చేయ కుండా కార్మిక కర్షక యువజన,విద్యార్థి, మహిళ ప్రజా వ్యతిరేక విధానాలను అనుసరిస్తూ దేశ ప్రజలని తీవ్ర ఇబ్బందుల గురి చేసిందని, భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఐఎం జయశంకర్ జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. శనివారం మహా ముత్తారం మండల కేంద్రంలోని పోలంపల్లిలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సీపీఎం మండల కమిటీ సమావేశం కామ్రేడ్ మానేటి బాపు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సీపీఎం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి కామ్రేడ్ బంద్ సాయిలు హాజరై మాట్లాడారు.ప్రజల సమస్యలను పరిష్కరించకుండా ప్రజల మధ్య అశాంతిని నెలకొల్పుతూ కార్మిక, కర్షక, యువజన, విద్యార్థి, మహిళ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నటువంటి బిజెపి పార్టీని రాబోయే ఎలక్షన్లలో చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పోలం రాజేందర్, మహా ముత్తారం మండల కన్వీనర్ పొలం చిన్న రాజేందర్, పార్టీ మండల నాయకులు మడకం బుద్ధ రామ్, రాధారపు. మల్లయ్య, మడకం భద్రయ్యలు పాల్గొన్నారు.

కారు పార్టీలో లుకలుకలు..

● మరమ్మత్తు లు చేయకుంటే తెల్లం గెలుపు కష్టమే..?

నవతెలంగాణ-వెంకటాపురం



భద్రాచలం నియోజక వర్గం లోని కారు పార్టీ మరమ్మత్తు లకు గురైందనే విమర్శలు గత కొన్నిరోజులుగా వినిపిస్తున్నాయి. అది నిజమే అనే సంకేతాలు శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో బహిర్గతం అయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కారు పార్టీలో ఉత్పన్నం అవుతున్న లుకలుకలు మరమ్మత్తులు అధిష్టానం చేయకుంటే భద్రాచలం నియోజకవర్గంలో గులాబీ జండా ఎగుర వేయడం కష్టంగా మారే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మండల కేంద్రంలోని దేవస్థానం మైదానంలో బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు, బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ఖమ్మం ఎమ్మెల్సీ , భద్రాచలం అసెంబ్లీ ఇంచార్జ్ తాతా మధు ముఖ్య అతిధిగా పాల్గొంటున్నారు. దాంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీఆర్ ఎస్ సీనియర్ నాయకులు గోడవర్తి నరసింహమూర్తి మండలంలో లోని 18 పంచాయితీ ల నుంచి వాహనాల్లో భారీ సంఖ్యలోనే బీఆర్ఎస్ కార్యకర్తలను సభా వేదిక వద్దకు తరలించారు.సభ ఏర్పాటుకు అనుమతులు లేవనే కారణం తో అసభ కాస్త ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంగా మారింది..ఎలాగైనా వెంకటాపురం మండలంలో తన బలం ఎంతో నిరూపించుకోవాలనుకున్న గోడవర్తి వర్గం కొంత నిరుత్సాహంకు గురయ్యారు.

● ఆత్మీయ సమ్మేళననికి బాలసాని వర్గం దూరం

భద్రచలం నియోజకవర్గంలో ఎలాగైనా గులాబీ జండా ఎగురవేయాలని బీఆర్ఎస్ నాయకత్వం ధృఢసకల్పంతో ఉంది. వాజేడు మండలంకు చెందిన బోదెబోయిన బుచ్చయ్య కు సీటు కేటాయింపు కోసం బాలసాని లక్ష్మీనారాయణ చివరివరకు ప్రయత్నం చేశారు. చివరికి వైఎస్ఆర్ పార్టీ తరుపున గతంలో మహబూబ్ ఎంపీగా పోటీచేసి ఓటమి పాలు చెంది, 2018 లో బీఆర్ఎస్ పార్టీ తరుపున భద్రాచలం ఎమ్మెల్యేగా పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ చేతిలో ఓటమి చవి చూశారు. అనంతరం ఇటీవల పొంగులేటి శ్రీనివాసరెడ్డి తో కాంగ్రెస్ గూటికి వెళ్లి తిరిగి రాగానే భద్రాచలం అసెంబ్లి కి తెల్లం వెంకట్రావుకు కేటాయించారు.దానికి తోడు భద్రాచలం నియోజకవర్గంలో భాద్యతలు ఖమ్మం మాజీ ఎమ్మెల్సీ బలమైన బీసీ నాయకులు బాలసాని లక్ష్మీనారాయణను కాదని ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధుకు కట్టబెట్టారు.దాంతో బాలసాని వర్గం కొంత గుర్రుగా ఉన్నారు.శుక్రవారం మండలం లో జరిగిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తాతా మధు, భద్రాచలం నియోజకవర్గ అభ్యర్థి తెల్లం వెంకట్రావు హాజరయ్యారు. కాని ఈ కార్యక్రమానికి బాలసాని వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కాలేదు. దీంతో భద్రాచలం నియోజకవర్గంలో వర్గపోరు మరోమారు బహిర్గతం అయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈవర్గపోరుకు అధిష్టానం దృష్టి సారించకపోతే భద్రాచలం నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయలనే కల కలగానే మిగిలే అవకాశం ఉంది.

గుడుంబాను తయారు చేసి విక్రయిస్తున్న ముగ్గురు మహిళలపై కేసు నమోదు

నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రభుత్వ నిషేధిత గుడుంబా తయారు చేస్తూ విక్రయిస్తున్న ముగ్గురు మహిళలపై కేసు నమోదు చేసినట్లు పస్రా పోలీస్ స్టేషన్ ఎస్ఐ షేక్ మస్తాన్ తెలిపారు. ఎస్సై షేక్ మస్తాన్ కథనం ప్రకారం శుక్రవారం పోలీసు సిబ్బందితో కలిసి అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గుడుంబాను తయారు చేస్తూ విక్రయిస్తున్న ముగ్గురు మహిళలను పట్టుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. పోలీసు సిబ్బందితో కలిసి పెట్రోలింగ్ చేస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు పాపాయిపల్లి , దుంపెల్లిగూడెం, మచ్చాపూర్ గ్రామాలలో గుడుంబా తయారుచేస్తూ విక్రయిస్తున్నారని సమాచారం రాగా వెంట వెంటనే ఆగ్రామాలకు వెళ్లి తనిఖీ చేయగా నిందితులు గుడుంబా తో పట్టుబడటం జరిగిందన్నారు..నిందితుల వివరాలు ఈ బండవత్ మార్క్, వాంకుడొత్ విజయ తేజవత్ తార నిందితులను అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

టాటా మ్యాజిక్ యూనియన్ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్ రావు



టాటా మ్యాజిక్ యూనియన్ ఎన్నిక శుక్రవారం మండలంలోని నాగులమ్మ ఆలయం ఆవరణలో జరిగింది. అధ్యక్షుడిగా గాధనవేని సాగర్, ఉపాధ్యక్షుడుగా మంథని సమ్మయ్య, కార్యవర్గ సభ్యులుగా అక్కపాక సాగర్, తమ్మిశెట్టి కిరణ్, వరుణ్, సతీష్, శ్రావణ్, జాకీర్, అనిల్, నవీన్‌లు ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీ కొయ్యూర్ ఎస్ఐ వడ్లకొండ నరేశ్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.

వైద్యులు రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలి

నవతెలంగాణ-చిట్యాల



రోగులకు వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన వైద్యాన్ని అందించాలని సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి మధుసూదన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించారు భూపాలపల్లి జిల్లా వైద్య అధికారిగా చార్జి తీసుకున్న వెంటనే జిల్లాలోని పీహెచ్‌సీలను సిహెచ్‌సీలను తనిఖీ చేసి వైద్యులకు పలు సూచనలు చేశారు. రోగులకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యాన్ని అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌వో డాక్టర్ కొమురయ్య, చిట్యాల సామాజిక ఆసుపత్రి సూపర్డెంట్ జీడి తిరుపతి, నేత్ర వైద్యాధికారి, తిరుపతిరావు, అలిమ్ సీనియర్ అసిస్టెంట్ నవీన్ చందర్ , వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి

నవతెలంగాణ-గోవిందరావుపేట



ఎన్నికలు సజావుగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని పస్రా ఎస్ఐ షేక్ మస్తాన్ అన్నారు. శుక్రవారం మండలంలోని పస్రా పోలీస్ స్టేషన్ ఆవరణలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస ఐ షేక్ మస్తాన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మస్తాన్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల దష్ట్యా ఎలక్షన్ కోడ్ ఆఫ్ కండక్ట్ గురించి వివరించారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ సందర్భంగా అన్ని రాజకీయ పార్టీలు సభలు, సమావేశాలు నిర్వహించుటకు గాను ముందస్తు పెర్మిషన్ తీసుకోవాలి. ప్రభుత్వ కార్యాలయాలు, మసీదులు , ఆలయాలు ఇతర ప్రభుత్వా స్థలాల్లో ఎటువంటి సమావేశాలు నిర్వహించారాదన్నారు. .రాత్రి 10 నుండి ఉదయం 6 గంటల వరకు ఎటువంటి ర్యాలీలు గాని, సమావేశాలు గాని పెట్టుకోరాదని తెలిపారు. ఎన్నికల సందర్భంగా సోషల్ మీడియా పై నిఘా ఉంటుంది కావున ఎవరు అనుచిత పోస్టు కానీ ,కామెంట్స్ కానీ పెట్టరాదు. వాట్సాప్ గ్రూప్ లో తప్పుడు రాజకీయ పోస్ట్, చర్చలు నిషేదించబడును. ఒకవేళ అలా ఏమైనా జరిగితే అడ్మిన్ పూర్తి భాద్యత వహించ వలసి ఉంటుందన్నారు. ఈవిధంగా అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల నియమ నిభందనలు ప్రకారం నడుచుకోవాలని ఎన్నికలు సజావుగా జరిగేందుకు సహకరించాలన్నారు. . నిబంధనలను అతిక్రమిస్తే చట్టారీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రభుత్వ విద్యాలయాలు మేధా సంపత్తికి నిలయాలు

నవతెలంగాణ-మంగపేట

ప్రభుత్వ విద్యాలయాలు మేధా సంపత్తికి నిలయాలని ఎక్కటి సరోజని శేషారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు గూళ్ల వెంకటయ్యలు అన్నారు. శుక్రవారం కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటయ్య ఆధ్వర్యంలో ద్వితీయ సవంత్సరం విద్యార్థులు మొదటి సవంత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటయ్య విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదివే అత్యాధికులు పేద కుటుంబాలకు చెందిన వారేనని కావున విద్యార్థులు వారి తల్లిదండ్రుల కష్టమెరిగి చక్కగా చదువుకోవాలని సూచించారు. దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుందన్నారు.కావున ప్రతి విద్యార్థి తన కోసం తాను కష్టపడి వద్ధిలోకి వస్తే దేశాభివద్ధి జరిగినట్లేనని, కనుక చదువుల్లో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించి కన్నవారికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈకార్యక్రమంలో అధ్యాపకులు వై.రేణుకాదేవి, జె.జ్యోతిర్మయి, మండల. సంతోష్ కుమార్, మాలోత్.లక్ష్మణ, పాగి. అనిల్ కుమార్, జె.రవీంద్ర నాయక్, బి. శ్రీనివాస్, ఎం.చిరంజీవి, బి.రాజు, వైష్ణవి, వందన, బోధనేతర సిబ్బంది రహమాన్, లక్ష్మీలు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-చిట్యాల



మండల కేంద్రానికి చెందిన మూసాపురి రమేష్ ప్రమాదవశాత్తు ఇంటిపై ఉన్న 33 కె.వి కరెంట్ లైన్ కు తాకి మృతి చెందాడు. మృతుడు రమేష్ తో ప్రవేటుగా కాకతీయ స్కూల్లో పనిచేస్తున్న పాఠశాల ఉపాధ్యాయ బృందం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు అనంతరం రూ.పదివేల రూ. పాఠశాల మేనేజ్మెంట్ పదివేలు మొత్తంగా రూ.20 వేల ర ఆర్థిక సాయం రమేష్ భార్య రమాదేవికి అందజేశారు ఈ కార్యక్రమంలో కాకతీయ హై స్కూల్ కరస్పాండెంట్ మహమ్మద్ రాజ్ మహమ్మద్ పాఠశాల ఉపాధ్యాయ బందం గుండా రమేష్ శివరాజు సంపత్ కుమార్ జెట్టి పరమేశ్వరి మల్నేడి సునంద చిలుముల తేజస్విని జెట్టి శైలజ మూగల రేణుక రజిత రమ్య పాల్గొని రమేష్ కుటుంబ సభ్యులకు మనోధైర్యం చెప్పి అండగా ఉంటామని తెలిపారు.

షెడ్ నిర్మాణ పనులు ప్రారంభం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో ప్రధాన రాజగోపురం వద్ద నుండి నంది మండపం వరకు ఏ ఎం ఆర్ కంపెనీ వారి సహకారంతో సుమారు 21 (ఇరవై ఒక్క) లక్ష రూపాయలచే షెడ్డు నిర్మాణం పనులు చేయడం జరుగుతుందని ఈవో మహేష్ తెలిపారు.

నేడు సూరారం, పెద్దంపేటలో విద్యుత్ నిలిపివేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలోని సూరారం మరియు పెద్దంపెట్ సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ వినియోగదారులకి తెలీయ చేయునది ఏమనగా 14వ తేదీ శనివారం సబ్‌స్టేషన్ మేయింటనెన్స్ చేయడం జరుగుతుందని విద్యుత్తు ఎఈ శ్రీకాంత. శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని కావున, విద్యుత్ వినియోదారులు గమనించి సహకరించాలని కోరారు.

మిరప తోటల్లో క్షేత్రస్థాయి ప్రదర్శన

నవతెలంగాణ-మల్హర్ రావు

మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో మిరప తోటల్లో శుక్రవారం మండల వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయి ప్రదర్శన నిర్వహించారు.ఈ సందర్భంగా మిరప తోటల్లో పైన ముడత,కింద ముడతతో పాటు సర్కాస్పోర ఆకుమచ్చ తెగుల గమనించడమైనదని ఏఓ సుధాకర్ తెలిపారు.వీటి నివారణకు కార్బండిజమ్ ఫ్లేస్ మాంకోజెబ్ 2 గ్రా. లేదా టెబ్యుకొనజోల్ ఫ్లేస్ అజాక్సీస్ట్రోబిన్ 1 మి.లీ. లీటర్ నీటికి టోలిఫిన్ప్రైడ్ 2 గ్రాములు లీటరు నీటికి లేదా స్పినోసాడ్ 100 మీ.లి ఎకరానికి లేదా అసిపేట్ 75డబ్ల్యూజి మరియు ఫార్ములా- 6, 5 జి ఎంఎస్ కలిపి 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరానికి పిచికారి చేసి నివారణ చేసుకోవాలని రైతులకు సూచించారు.

రూ.వెయ్యి వేతనంతో అల్పాహారం ఎలా తయారు చేయాలి

నవతెలంగాణ-ములుగు

రూ.1000 వేతనం తో అల్పాహారం ఎలా తయారు చేయాలని మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ ప్రశ్నించారు.ఏఐటియూసీ అనుబంధ తెలంగాణ మధ్యాహ్నం భోజన పథకం వర్కర్స్ యూనియన్,హెచ్ 80, ములుగు మండల మహసభ గున్నాల రాజకుమారి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఈ మహసభకు తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,జంపాల రవీందర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు అల్పాహారానికి ,ప్రతి విద్యార్థికి రూపాయలు 60 అందించాలని ,ఇలా అయితేనే సాధ్యమవుతుంది అని అన్నారు, దానితోపాటు వంట కార్మికులకు ఈఎస్ఐ, పిఎఫ్, సౌకర్యంతో పాటు హెల్త్ కార్డులు ,అందించాలని యూనిఫామ్ సౌకర్యం కల్పించాలని ,రిటైర్మెంట్ బెనిఫిట్ సైతం కల్పించాలని కోరారు. అనంతరం తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ములుగు మండల నూతన కమిటీని ఎన్నుకోన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బండి నర్సయ్య జేరిపోతుల పైడిబాబు,, కార్మికులు గున్నాల రాజకుమారి, రాపర్తి ఉమాదేవి,ఆలోత్ కౌసల్య,బాలసాని ఇందిర కొంకరెక్కల నవలోక కుక్కల లక్ష్మి,అంకం పద్మ,భూక్య సారమ్మ,ఆసరి లక్ష్మి,బి,రాధ,కాంబ్లీ, ఎల్లమ్మ,రాజక్క, బుల్లి,సరోజిని, సుగుణ,భాగ్య ఇంద్ర,పూల,రమ, రమ్యశ్రీ, సూరమ్మ,పద్మ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ ఖారే

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీగా కిరణ్ ఖారే శుక్రవారం రాత్రి బాధ్యతలు స్వీకరించారు. 2017 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన కిరణ్ ఖారె హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలోని సౌత్, వెస్ట్ జోన్ డిసిపి గా విధులు నిర్వర్తిస్తూ బదిలీల్లో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పిగా వచ్చారు. ముందుగా జిల్లా పోలీసుల కార్యాలయానికి చేరుకున్న నూతన ఎస్పి సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, విధుల్లో చేరారు. ఈ సందర్భంగా కిరణ్ ఖారే మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ సూచించిన మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో స్వేచ్ఛాయుత, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తామని ఎస్పీ గారు అన్నారు. జిల్లాలో మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తామనీ, నేరాల నియంత్రణ కోసం కట్టుదిట్టమైన చర్యలు ఉంటాయని ఎస్పీ స్పష్టం చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో రాజీ ఉండదని పేర్కొన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలంతా



సహకరించాలని కోరారు. నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కిరణ్ కారే ను భూపాలపల్లి డిఎస్పి ఏ రాములు, సిఐ రామ్ నరసింహారెడ్డి లతోపాటు జిల్లా పోలీసులు మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే అందించి స్వాగతం పలికారు.

గండ్ర సత్యనారాయణరావును అధిక మెజార్టీతో గెలిపించాలి



●ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావును అధిక మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ నాయకులు కోరారు శుక్రవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డులో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఇంటి ఇంటికి వెళుతు సోనియా గాంధీ విజయభేరి సభ లో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ పథకాలైన మహా లక్ష్మి,గహ జ్యోతి,చేయూత,ఇందిరమ్మ ఇండ్లు,యువ వికాసం,రైతు భరోసా పథకాలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని ప్రతి ఒక్కరికి అవగాహనా కల్పిస్తూ, గ్యారంటీ కార్డ్స్ పంపిణీ చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు మధు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు బట్టు కరుణాకర్ 21వ వార్డు కమిటీ అధ్యక్షుడు నోముల నారాయణ,మంతెన సాంబయ్య,నగావత్ ప్రభాకర్, ప్రతాప్, కిష్టయ్య, పిక్కల సారయ్య, షేక్ ఇజాజ్, కంచర్ల సదానందం,నగునూరి రజినీకాంత్ గౌడ్,బౌతు రాజేష్, బౌతు రమేష్,నగవత్ ప్రతాప్,బాదావత్ దిలీప్,అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలం రాపల్లికోట గ్రామంలో ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి గడపగడపకు తిరుగుతూ ప్రజలకు వివరించడం జరిగింది. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. రాపల్లికోట గ్రామంలోశుక్రవారం ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించడం. రాష్ట్రంలోని పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని .. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేస్తుందన్నారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కల్ల గట్టయ్య, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ కాట్రేవుల నవీన్ యాదవ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు బల్ల చంద్రయ్య, వార్డు మెంబర్లు జాగరి రాజయ్య, బట్టి



సతీష్, తిరుపతి, కాటవేని రాజయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ వేడుకలు





●సంఘమిత్ర కళాశాలలో..

భూపాలపల్లి టౌన్:

తెలంగాణ సంస్కతికి అద్దం పట్టేలా రాష్ట్రమంతా స్త్రీలు ఆనందంతో బతుకమ్మ పండుగను జరుపుకుంటారని సంఘమిత్ర డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ హరికష్ణ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సంఘమిత్ర కళాశాలలో కరస్పాండెంట్ గుర్రపు రవీందర్, ప్రిన్సిపల్ హరికృష్ణ ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులు తీరక పూలతో బతుకమ్మలను తయారుచేసి కోలాటాలు ఉయ్యాల పాటలతో సందడి చేశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి స్త్రీలు రాష్ట్రమంతట ఆనందంతో బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా అతి పెద్ద పండుగ అయిన బతుకమ్మ వేడుకలు చేసుకుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్ మొగిలి,రాజేష్, రాజశేఖర్, నరేష్, ప్రవీణ్ ,రాజు రాజశేఖర్ ,శేఖర్ ,మమత ,ఉదయలక్ష్మి ,మౌనిక, అనూష సురేష్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

మల్హర్ రావు:

మన సాంస్కతి,సాంప్రదాయాలను బావి తరాలకు అందించడంలో భాగంగా మన పండగలను పాఠశాల విద్యార్థులతో వైభోపేతరంగా నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు అన్నారు .దసరా, సద్దుల బతుకమ్మ ఉత్సవాలు పురస్కరించుకుని మండల కేంద్రమైన తాడిచెర్లలోని శ్రీ సాయివాణి విద్యానికేతన్, వాగ్దేవి ,పెద్దతూండ్లలోని బ్రిలియంట్, కొయ్యూర్ లోని విశ్వదీప్తి ఇంగ్లీష్ మీడియం ప్రయివేటు పాఠశాలల్లో ముందస్తుగా ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులు తీరొక్క పూలతో పండుగ వాతావరణంలో బతుకమ్మను పేర్చి బతుకమ్మను పాఠశాలలో ఆటపాటలు,నత్యాలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల కరస్పాండెంట్స్ విరమనేని సంపత్ రావు, రాగం కుమార్, వాల శశిధర్ రావు,ఎంకె సుదర్శన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

●మహర్షి డిగ్రీ, పీజీ కళాశాలలో..

ములుగు:

మహర్షి విద్యా సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం కళాశాల ఆవరణలో కరస్పాండెంట్ తుమ్మ పిచ్చిరెడ్డి అధ్యక్షతన ప్రీ బతుకమ్మ సంబరాలను విద్యార్థులు నిర్వహించారు. తీరొక్క పువ్వులతో విద్యార్థులు బతుకమ్మను స్వయంగా పేర్చి ఆట, పాటలతో సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ పిచ్చిరెడ్డి మాట్లాడుతూ పువ్వుల రూపంలో ప్రకతిని, స్త్రీ శక్తిని ఆరాధించే విశిష్టమైన పండుగ బతుకమ్మ పండుగ అని చెప్పారు. బతుకమ్మలో పేర్చే ప్రతి పువ్వు యొక్క విశిష్టతను వివరించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ సంబమ్ కుమార్, డైరెక్టర్ వెంకట్ రెడ్డి, అధ్యాపకులు సుధాకర్, కుమార్, సుమన్, మౌనిక, రమ్య, నరేష్ మరియు బిట్స్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు రజనీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల

మాజీ స్పీకర్ ప్రస్తుత ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకల్ని మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు శుక్రవారం మండల మండలంలోని నవాబుపేట చిట్యాల జూకల్ వివిధ గ్రామాలలో ఆయన జన్మదిన పురస్కరించుకొని కేకులు కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు మండల కేంద్రంలో మధుసూదనాచారి జన్మదినాన్ని పురస్కరించుకొని చింతల రమేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలు నాయకులు కలిసి కేక్ కట్ చేసి సామాజిక ఆసుపత్రిలో బ్రెడ్డు పళ్ళు పంపిణీ చేశారు బిఆర్ఎస్ నాయకులు ఆరే పెళ్లి మల్లయ్య చింతల రమేష్ పుల్లూరి సతీష్ మాజీ జెడ్పిటిసి సాయిలు పాల్గొని వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో తనదైన శైలిలో ప్రత్యేక పాత్ర పోషించిన ఘనత భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఎంతో అభివద్ధి చేసిన ధీరుడు మాజీ స్పీకర్ మధుసూధన చారిదేనని అన్నారు. ఈ సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి మరిన్ని ఉన్నత పదవులు చేపట్టి తెలంగాణ రాష్ట్ర భూపాలపల్లి నియోజకవర్గ అభివద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పువ్వాటి హరికష్ణ కిరణ్ యుగంధర్ శ్రీకాంత్ శ్రీదేవి అంకం నరసయ్య కంది మాధవరెడ్డి సరోజన ఏలేటి రాజిరెడ్డి రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికలవేళ బైండవర్ ల పర్వం...

నవతెలంగాణ-గణపురం

ప్రతిసారి ఎన్నికలు వచ్చాయి అంటే మాజీ నక్సలైట్లు. రౌడీషీటర్లు. వివిధ రాజకీయ పార్టీల నాయకుల గుండెల్లో పరుగులెత్తుతున్నాయి. ప్రతి ఎన్నికలకు ఒక్కో గ్రామం నుండి 20 నుండి 30 మంది వరకు బైండోవర్ చేయడం పరిపాటిగా మారింది. దీంతో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ సతీష్ కుమార్ ముందు కాంగ్రెస్ బిజెపి మాజీ నక్సలైట్లను బైండవర్ చేశారు. ఈ క్రమంలో డిసెంబర్ లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలీసులు ప్రతి గ్రామం నుండి బైండవర్ల పేరుతో అన్ని పార్టీల నాయకులను రౌడీ షీటర్లను మాజీ నక్సలైట్లను తహసిల్దార్ ముందు హాజరు పరిచి సొంత పూచి కత్తుపై విడుదల చేస్తున్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అపంచనియ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీసులు బైండోవర్ చేస్తున్నారు. కాగా ఎన్నికలు వచ్చాయి అంటే మాజీ నక్సలైట్లకు రౌడీషీటర్ల కు నాయకులకు ఈ బైండోవర్లు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాయబ్ తహశీల్దార్ గా శ్రీనివాస్

నవతెలంగాణ-మల్హర్ రావు

మండల నాయబ్ తహశీల్దార్ గా సుంకరి శ్రీనివాస్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.మహాముత్తారం మండలంలో ఆర్ఐగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ పదోన్నతిపై మల్హర్ డిప్యూటీ తహశీల్దార్ గా ఉన్నతాధికారులు బదిలీ చేశారు. ఇక్కడ డిప్యూటీ తహశీల్దార్ గా విధులు నిర్వహించిన నగునూరి శ్రీనివాస్ మహాముత్తారం మండలానికి పదోన్నతిపై తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్నాడు.

కిషన్ రాజు అకాల మరణం బాధాకరం

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ గ్రామంలో గత 30 సంవత్సరాలుగా ఆయుర్వేద, గ్రామీణ వైద్యునిగా సేవలందిస్తున్న మనం దినపత్రిక మండల జర్నలిస్ట్ అర్రం కిషన్ రాజు(59) అనారోగ్యంతో అకాల మరణం చెందడం చాలా బాధాకరమని పేద్దపల్లి జెడ్పి చైర్మన్, మంథని నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మదుకర్ అన్నారు.కిషన్ రాజు దశదిన కర్మ ఎడ్లపల్లి గ్రామంలో కుటుంబ సభ్యులు నిర్వహించారు. కార్యక్రమానికి జెడ్పి చైర్మన్ హాజరై మతుని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అధైర్య పడవద్దు బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,ఆయా మండలాల జర్నలిస్టులు, ప్రజా సంఘాల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

మొరంచపల్లి వరద బాధితులకు బెడ్‌షీట్స్, బియ్యం పంపిణీ

నవతెలంగాణ-గణపురం

డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండలంలోని మొరంచపల్లి గ్రామ వరద బాధితులకు శుక్రవారం బెడ్ షీట్స్ బియ్యం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి రమణ రెడ్డి ఏ తిరుపతి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గ్రామంలో సుమారు 100 నిరుపేద కుటుంబాలకు ఈ బెడ్ షీట్స్ ఇవ్వడం జరిగిందని కొన్ని గిరిజన కుటుంబాలకు బియ్యం పంపిణీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు శాశ్వత పరిష్కారానికి ఉపయోగపడేవి కానప్పటికీ తాత్కాలికంగా కొంత ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఇలాంటి గ్రామాలకు శాశ్వత పరిష్కారాలు లభించేలా అందరూ కషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిలర్ జె కరుణాకర్ రావు, ఏ లక్ష్మణ్ నాయక్ తో పాటు జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి సమ్మయ్య వీరేశం వీరన్న మరియు గన్ పూర్ మహా ముత్తారం చిట్యాల టేకుమట్ల మండలాల బాధ్యులు రాంబాబు విజయ్ కుమార్ ప్రభాకర్ సదయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహదేవపూర్ మండలంలోని బెగ్లూరు గ్రామంలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీను బాబు శుక్రవారం పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబుమండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ఎంపీపీ రాణి బాయ్ జడ్పిటిసి గూడాల అరుణయాత్ మండల అధ్యక్షులుఅశోక్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా సిరికొండ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మాజీ శాసన సభాపతి తెలంగాణ రాష్ట్ర తొలి స్పీకర్ సిరికొండ మధుసూదన చారి 67,వ జన్మదిన వేడుకలు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ సెంటర్లో భారీ కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిరికొండ మధుసూదనా చారి తనయుడు, రాష్ట్ర యువజన నాయకుడు సిరికొండ ప్రశాంత్ ముఖ్యఅతిథిగా హాజరై ముందుగా అంబేద్కర్, అమరవీరుల స్తూపాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు., అనంతరం అంబేద్కర్ సెంటర్లో సిరికొండ అభిమానులు, నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం మంజూరు నగర్ లో సుమారు 2000 మందికి మధుసూదనాచారి జన్మదినాన్ని పురస్కరించుకొని మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతమ్మ పైడిపల్లి రమేష్, కత్తి సంపత్, బండారి రవి, శ్రీరాములు, చల్లూరి సమ్మయ్య, చింతల రమేష్, వినోద్, సుమన్, రాజు, వడ్డెర రవి, కోల రవి, తదితరులు పాల్గొన్నారు.

గణపురం:

మండల కేంద్రంలో శుక్రవారం మాజీ స్పీకర్ ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకుడు సిరికొండ ప్రశాంత్ భూపాలపల్లి వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు సర్పంచ్ నారగని దేవేందర్ గౌడ్. సొసైటీ చైర్మన్ పూర్ణచంద్రారెడ్డి ఎంపిటిసి మోటపోతుల శివశంకర్ గౌడ్ బి ఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మోతే కరుణాకర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ నాయకులు బైరగాని కుమారస్వామి. రత్నం రవి. నరసింహ స్వామి. కోల రవీందర్. తంగళ్ళపల్లి వెంకట్. తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల:

మండల కేంద్రంలో శుక్రవారం ప్రస్తుత ఎమ్మెల్సీ, తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి శాసనసభాపతి సిరికొండ మధుసూదనా చారి 67 వ జన్మదిన వేడుకలను బి ఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కత్తి సంపత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పులి తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ ఐలయ్య, సర్పంచులు గునిగంటి మహేందర్, చింతలపల్లి విజయ స్వామి రావు, నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, వెలిశెట్టి స్వర్ణలత సురేష్, ఎంపీటీసీ గంధం వజ్రా సారయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కమురుద్దీన్, కోటి, రాంబాబు, రాజేందర్, రాజు, సంతోష్, సాగర్. తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బతుకమ్మ సంబరాలు





బయ్యారం : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకురాలు స్నేహ, సరితల సహాయంతో విద్యార్థినిలు రకరకాల పూలు తీసుకొచ్చి బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ బతుకమ్మ ఆట ఆడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కోటేష్, ఎన్ఎస్ఎస్ పి.ఓ సంతోష్, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

తొర్రూరు : పట్టణ కేంద్రానికి చెందిన సమతా డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన బతుకమ్మ ముందస్తు సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కోటా రఘునాథ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు మన సంస్కృతి సాంప్రదాయాలను గౌరవించి, వాటిని ఆచరించి అంతరించిపోకుండా ముందు తరాలకు అందివ్వాలని ఆయన సూచించారు.విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పాటలు పాడి, ఆటలు ఆడి బతుకమ్మ ఔన్నత్యాన్ని చాటి చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రిన్సిపాల్ వెంకన్న, చంద్రబాను, నవీన్ రెడ్డి, రవీందర్, ఆధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్‌లో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల దుస్తులు ధరించి పువ్వుల బతుకమ్మను వెంట తీసుకుని వచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్రా యాకాంతం గౌడ్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా మన సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడం జరుగుతుందన్నారు.ఈ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన పండుగ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రాముఖ్యత గల పండుగ బతుకమ్మ. శనివారం ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో పూల పండుగ ముగుస్తుంది. ఇట్టి పండుగకు ఆడపిల్లలు తమ తల్లిగారింటికి సదూర ప్రాంతాల నుంచి తప్పకుండా రావాలని ఆకాంక్షిస్తారు. ప్రతి కుటుంబంలో కూడా ఎంత పేదవారైనను ఉన్నంతలో కొత్త బట్టలు కొనాలని పరితపిస్తారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఇందుకు ఎక్కువ మక్కువను చూపుతారు. ఎంగిలిపూల బతుకమ్మకు ముందు బొడ్డెమ్మ పండుగను 9 రోజులు చిన్న పిల్లలు ఆడుతారు. బొడ్డెమ్మ, ఎంగిలిపూల బతుకమ్మలకు గౌరీ దేవిని ఆదిదేవతగా కొలుస్తారు. బతుకమ్మ పండుగ అంటేనే గ్రామీణ ప్రాంతంలో తంగేడు పువ్వుకు చాలా ప్రాముఖ్యత ఉండేది. ఇటీవల కాలంలో రైతులు బంతిపూల సాగును విరివిగా సాగు చేస్తున్నారు. తెల్లవారితే ఎంగిలిపూల బతుకమ్మ కావడంతో శుక్రవారం ముఖ్యంగా బంతిపూలు ఎక్కువ సంఖ్యలో కొనుగోలు చేస్తున్నారు. బంతిపూలు కిలోల చొప్పున కిలోకు 80 రూపాయల నుంచి 150 రూపాయల వరకు మార్కెట్లో ధర పలుకుతుందని ప్రజలు తెలిపారు.



పాలకుర్తి : సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబంగా ఉన్న తెలంగాణ పల్లెలు పూల సింగిడితో పల్లెలన్నీ ఎంగిలిపూల బతుకమ్మలతో సందడిగా మారమన్నాయి. ఊరూర జరుపుకునే ఎంగిలిపూల బతుకమ్మలతో ఆడపడుచులు పల్లెలతో పాటు ఇళ్లలో సందడి చేస్తారు. ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా తల్లి, పిల్ల బతుకమ్మలను తీసుకొని పప్పు, ఫలహారాలతో చెరువుగట్టు, దేవాలయం, పాఠశాలల వద్ద గ్రామపంచాయతీలు ఏర్పాటు చేసిన మైదానాలకు చేరుకోవడంతో మైదానాలన్నీ పూల సందడిగా మారుతాయి. ఆడపడుచులు అంతా పసుపు, కుంకుమలు ఇచ్చి పుచ్చుకొని తిరక్క బతుకమ్మ పాటలు పాడుతూ, ఆడుతూ మురిసిపోతారు. మహాలయ అమావాస్య నుండి దుర్గాష్టమి వరకు 9 రోజులపాటు బతుకమ్మ పండుగను మహిళలు అంగరంగ వైభవంగా జరుపుకుంటారు.

జనగామ పోలింగ్ స్టేషన్‌ల వివరాలు

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ జిల్లా వ్యాప్తంగా ఉన్న 861 పోలింగ్ స్టేషన్‌లలో సగానికి సగం సమస్యాత్మకమైనవేనని అధికారులు గుర్తించారు. స్థానికంగా ఉన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ కారణాలతో ఈ అంచానకు వచ్చినట్లు తెలుస్తుంది. జనగామ నియోజకవర్గంలోని 8మండలాల్లో 277 పోలింగ్ స్టేషన్‌లలో 164 సమస్యాత్మకమైనవేనని, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని 9 మండలాల్లో 290 పోలింగ్ స్టేషన్‌లలో 92, పాలకుర్తి నియోజకవర్గంలోని 6మండలాల్లో 294 పోలింగ్‌స్టేషన్‌లలో 151 పిఎస్‌లు సమస్యాత్మకమైనవేనని అధికారులు చెబుతున్నారు. మండలాల వారీగా పోలింగ్ స్టేషన్‌లు, సమస్యాత్మకమైన వాటి వివరాలు ఇలా ఉన్నాయి. (బ్రాకెట్‌లో ఉన్నవి సమస్యాత్మకమైన పోలింగ్ స్టేషన్‌లు) జనగామ నియోజకవర్గంలో చేర్యాల మండలంలో 49 (40), జనగామ మండలంలో 85 (34), తరిగొప్పులలో 21(8), బచ్చన్నపేటలో 47(35), నర్మెటలో 22 (10), దూల్మిట్టలో 47(35), కొమురవెల్లి మండలంలో 17 (5), మద్దూరులో 22 (19), స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కేంద్రంలో 46 (15). లింగాలఘణపురం మండలంలో 38 (20), రఘునాథపల్లిలో 54 (26), చిల్పూరులో 38 (10), జాఫర్‌ఘడ్ మండలంలో 41(3) ఐనవోలు 6(0), వేలేరు మండలంలో 18(4), ఖాజీపేటలో 4(1), ధర్మసాగర్ మండలంలో 45(13), పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో 60(17) కొడకండ్ల మండలంలో 36 (24), దేవరుప్పులలో 41 (22), తొర్రూరులో 74 (45), పెద్దవంగరలో 31 (14), రాయపర్తి మండలంలో 52 (29). ఎన్నికలు సజావుగా జరిగేందుకు జిల్లా అధికారులు అవసరమైన చర్యలు చేపడుతున్నారు. సమస్యాత్మమైన కేంద్రాల్లో మరికొంత ప్రత్యేక దృష్టి పెడుతామని కలెక్టర్ సిహెచ్ శివలింగయ్య ప్రకటించారు. క్షేత్ర స్థాయిలో మైక్రో అబ్జర్వర్లు, పోలీస్ టీం, రెవెన్యూ బృందం, ఫ్లైయింగ్ స్క్వాడ్ తదితర బృందాలు ప్రతి క్షణం డేగ కళ్ళతో పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించనున్నారు. జనగామకు 98, స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గానికి 99, పాలకుర్తి నియోకవర్గానికి 100 క్రమ (రాష్ట్ర అసెంబ్లీ స్థానాల్లో) సంఖ్యను ఎన్నికల సంఘం కేటాయించిన విషయం తెలిసిందే.

కేసముద్రం కాంగ్రెస్ జంబో మండల నియామకం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల కాంగ్రెస్ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల పార్టీ కమిటీలను, ఎన్నుకోవడం జరిగింది. కాంగ్రెస్ కేసముద్రం మండల కమిటీవర్కింగ్ ప్రసిడెంట్‌గా ధారవత్ బాలు నాయక్, గోపాల వెంకట్ రెడ్డీ, పెరుమడ్ల ఏళ్లగౌడ్, కీర్తి సురేందర్, ఉపాధ్యక్షులుగా వుకంటి సరంగ రెడ్డీ, మంగ యాకయ్య, మంచాల శ్రీనివాస్, కళ్ళం శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలుగా అయిత సారయ్య, రావుల చిన్న కొమురయ్య, జాటోత్ లక్ష్మణ్, చీర వీరస్వామి, సహాయ కార్యదర్శిలుగా మూల భూలోక్ రెడ్డి, పాల శ్రీనివాస్, కాముని కుమార్, అరిగే విజేందర్, కోశాధికారిగా చిదురాల వసంత రావు,ప్రచార కార్యదర్శిలుగా పిట్టల ప్రకాష్, కాటం రాంరెడ్డి, మాలోత్ జనార్ధన్, గాదె శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా మాద రమేష్, కనుకుల రాంబాబు, గుగులోత్ మంగిలాల్, నారేటి విజయ్ కుమార్, కోతం కొటి, దరంసోత్ రవి, కోమకుల రమేష్, మలోత్ విజయ్, కార్యవర్గ సభ్యురాలుగా కాకి విజయ, గుగులోత్ ఝాన్సి, మంగి స్వరూపలను నియమించారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుల దాస్రు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామి, కిసాన్ సెల్ జిల్ల అధ్యక్షులు తోట వెంకన్న,సీనియర్ నాయకులు, బండారు దయాకర్, మాల్సూర్, పట్టణ అధ్యక్షులు రావుల మురళీ, బెరువడ సర్పంచ్,సాంబయ్య, దనసరి ఉప్పసర్పంచ్ బానోత్ వెంకన్న, మసడి శ్రీనివాస్.యువజన కాంగ్రెస్‌మహబూబాబాద్ నియోజవర్గ ఉపాధ్యక్షులు అల్లం గణేష్, పాణి రాజేందర్, యశ్వంత్ మండల గ్రామ పార్టీ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కార్యకర్త సైనికునిలా పని చేయాలి

పాలకుర్తి నియోజకవర్గం పార్టీ ఇంచార్జి ఝాన్సీ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

రాబోయే ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపునకు ప్రతీ కార్యకర్త ఒక సైనికునీ లాగా పనిచేయాలని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని గోపాలగిరి చీకటయపాలెం గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికార పార్టీ భయభ్రాంతులకు గురిచేసి భయపెట్టిన భయపడకుండా పని చేయాలని మీకు అండగా మేము ఉంటామన్నారు. గోపలగిరి గ్రామంలో 20 మంది నాయకులు, చీకటి పాలెం గ్రామంలో 30 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు నిరంజన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుంచు సంతోష్, కార్యనిర్వాక అధ్యక్షులు మేకల కుమార్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు గురుకుల ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

ఆరు పథకాలపై కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-ఇనుగుర్తి

కాంగ్రెస్ అధినేత సోనియా గాంధీ ప్రకటించిన ఆరు పథకాల హామీ పత్రాల కార్డులను శుక్రవారం ఇనుగుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రాయపురం సాంబయ్య ప్రజలకు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ హైదరాబాద్ తుక్కగుడలో జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ అధికారంలో వస్తే అమలు చేయనున్న ఆరు పథకాలను ప్రకటించారన్నారు. మహబూబాబాద్ జిల్లాలో ఎవరికి టికెట్ ప్రకటించిన గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కిసాన్ సేల్ ప్రధాన కార్యదర్శి కొట్టం మహేందర్ రెడ్డి, శిలం యాకూబ్ రెడ్డి, చిన్నాల వెంకన్న, బీచ్చు నాయక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లోకి గుర్తురు గ్రామ ఉపసర్పంచ్

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

టిఆర్ఎస్ పార్టీలోకి గుర్తురు గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ ఆవుల సుజాత రవికుమార్ శుక్రవారం మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి దయాకర్ రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి కార్యకర్త కెసిఆర్ ముఖ్యమంత్రి కావడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోత్కూరి రవీంద్ర చారి, యువ నాయకుడు చెకినెల మణిరాజ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి గుడిలో చోరీ

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



మండలంలోని మాటేడు గ్రామ వేణుగోపాల స్వామి గుడిలో గత రాత్రి తలుపులు పగలగొట్టి ఐదు ఇత్తడి విగ్రహాలను దొంగలు ఎత్తుకెళ్లారు స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్ తెలిపిన వివరాల ప్రకారం ఎత్తుకెళ్లిన వాటిలో హనుమంతుని వాహనం, గరుడ వాహనం, అశ్వ వాహనం, సర్ప వాహనం చిన్నది, సర్ప వాహనం పెద్దది, గుడి వెనకాల రూములో షెట్టర్స్ పగలగొట్టి ఎత్తుకెళ్లారని ఎస్సై తెలిపారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు వాచ్‌మెన్ వచ్చి చూసేసరికి తలుపులు పగలగొట్టి ఉండడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారని,వేణుగోపాల స్వామి గుడి కార్యనిర్వాహక అధికారి కలకోట వేణుగోపాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి క్లూస్ టీం ద్వారా పరిశీలించినట్లు తెలిపారు. విగ్రహాల విలువ 46 వేల రూపాయలు ఉంటుందని ఎస్సై జగదీష్ తెలిపారు.

దోమల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

నవతెలంగాణ-గార్ల



దోమల ద్వారా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ లాంటి విషజ్వరాలు వచ్చే అవకాశం ఉన్నందున దోమల నివారణకు ప్రజలు పలు జాగ్రత్తలు తీసుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ అబ్దుల్ రావూఫ్ అన్నారు. మండలంలోని పుల్లూరు గ్రామపంచాయతీలోని సూర్య తండ గ్రామంలో బానోత్ తరియాకు డెంగ్యూ పాజిటివ్ రావడంతో వ్యాధి ప్రబలకుండా ముందస్తు చర్యలలో భాగంగా సర్పంచ్ మాళోత్ జ్యోతి సహకారంతో శుక్రవారం గ్రామంలో ప్రతీ ఇంటికి పైరిత్రం ద్రవాన్ని పిచికారీ చేయించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది సీజన్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. పాత టైర్లు, మురుగు కాలువలు, కొబ్బరి చిప్పలు, ఎయిర్ కూలర్లు, డ్రమ్ములు, బకెట్లు, బిందెలలో నీటిని నిల్వ ఉంచడం వల్ల లార్వా పెరిగి దోమలు పెరిగే అవకాశం ఉందని చెప్పారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ ఇంటిచుట్టు ప్రక్కన ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అరోగ్య సిబ్బంది ఇస్మాయిల్ బేగ్, బుజ్జమ్మ, ఏఎన్ఎంలు సుకన్య, శాంత,ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి : కత్తి స్వామి

నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కురెల్లి సతీష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథులుగా గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, పిసిసి మాజీ సభ్యులు గుగులోత్ దస్రు నాయక్, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైరు అశోక్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కత్తి స్వామి మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి పార్టీ టికెట్ కేటాయించిన ఇనుగుర్తి మండల ప్రజలు ఆదరించాలని నాయకులను కోరారు. సీఎం కేసీఆర్ ఉద్యమ ద్రోహులను పాలకులుగా చేసి ప్రజల సొమ్మును అడ్డగోలుగా దోచుకుంటున్నారని ఆరోపించారు. దస్రు నాయక్ మాట్లాడుతూ మండలంలో కాంగ్రెస్ కార్యకర్తలను చూస్తే ఎమ్మెల్యేకు వణుకు పుడుతుందన్నారు. జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ బైర్ అశోక్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ సిద్ధాంతాలను చూసి యువత పార్టీలో చేరుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టం మహేందర్ రెడ్డి, జిల్లా సంయుక్త కార్యదర్శి కాలేరు శివాజీ, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా మల్సూర్, మాసాడి శీను, ఇస్లావత్ చందు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు, బ్లాక్ కార్యవర్గ సభ్యుడు పడాల కుమార్, వివిధ గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్ రెడ్డి, మామిడి జనార్ధన్ ,రావుల మల్లేశం, కామినేని సురేష్, బానోత్ ఈరన్న, శ్రీనివాస్ రెడ్డి, లోకేష్, బానోత్ వీరు, ఇనుగుర్తి గ్రామ ఉపాధ్యక్షులు దేవులపల్లి వేంకన్న, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఓర్రె కవిత ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాంకాలి రాము, మైనార్టీ అధ్యక్షుడు ఎస్‌కే జాన్మియా, ఎస్టీ సెల్ నాయకులు బానోత్ సూర్య, పట్టణ యువజన అధ్యక్షుడు గండు అజయ్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కొట్టం చరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు మలిశెట్టి శ్యామ్, కారుపోతుల నరేష్, పిట్టల నరేష్, షేరు శ్రీనివాస్, ఉమ్మ గాని ప్రభాకర్, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు మల్లం యాకయ్య, కాలేరు రాజు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

నాపై సస్పెండ్ వేటు తగదు : కె.శివకుమార్

నవతెలంగాణ-ఇనుగుర్తి

నాపై సస్పెన్షన్ వేటు తగదని ఇనుగుర్తి అటవీ సెక్షన్ అధికారి కె.శివకుమార్ అన్నారు. శుక్రవారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇనుగుర్తి నార్త్ బీట్‌లోని 1142 కంపార్ట్ మెంట్ నెంబర్‌లో ఏలాంటి అవినీతి జరగలేదని, పోడు రైతుల అప్లికేషన్ 33 వచ్చాయన్నారు. అందులో 2005కు ముందు సాగులో ఉన్న 21 రైతులకు టైమ్ లైన్ మ్యాప్ ఆధారంగా రికమెండ్ చేశామని, మిగిలిన 12 మంది రైతులకు నాట్ రికమెండ్ చేశామని, కాని ప్రభుత్వం 33మందికి పట్టాలు జారీ చేశారని, దానికి నేను భాధ్యుడిని కాదని, దానికి సంబంధించిన ఆధారాలు నా దగ్గర ఉన్నాయని తెలిపారు. సంబందిత ఫ్లైగ్ స్క్వాడ్ అధికారి నాగబుషణం సురేష్ అనే వ్యక్తితో కుమ్మకైనా మీద రిపోట్ రాయడం తగదన్నారు.రిపోర్ట్ రాస్తే మండల కమిటీ, ఎస్‌డిఎల్‌సి, డిఎల్‌సి కమిటీ అందరిపై చర్యలు తీసుకోవాలన్నారు. సదరు అధికారిపై కోర్టులో పరువు నష్టం దావా కేసు వేస్తామన్నారు. ఓక వేళ నేను దోషినైతే పట్టాలు ఇచ్చినవారిలో సంతకాలు చేసినవారు కూడా దోషులే కదా, నేను సర్వే చేసిన వాటిని మండల కమిటీ, ఎస్‌డిఎల్‌సి కమిటీ, డిస్టిక్ లెవల్ కమీటి క్షుణ్ణంగా పరిశీలించి ఆపవచ్చు కదా, కాని వారందరూ జన్యూన్ రిపోర్ట్ ఇచ్చి సంతకాలు పెట్టడం జరిగిందని అన్నారు. మరి నాతో పాటు వారందరూ భాధ్యలే అని, దీనిపై ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి నాగబుషణం ఇచ్చిన రిపోర్ట్ ఆధారాలు రుజువు చేయాలని, నాకు జరిగిన పరువు నష్టం పై ఉన్నత అధికారులు సమాధానం చెప్పాలంటూ, లేని యెడల కోర్టులో పరువు నష్టం దావా చేసు వేస్తామని శివకుమార్ తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హనుమకొండ
శనివారం | అక్టోబర్ 14, 2023 | www.navatelangana.com

బతుకమ్మ పండుగ ఏర్పాట్లు చేయాలి



నవతెలంగాణ-మట్టెవాడ

తెలంగాణ వారసత్వ సంస్కతిక ప్రకతి పండుగ బతుకమ్మను తెలంగాణ ఆడబిడ్డలు ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వయించుకోవడం ఆనవాయితీ అని బతుకమ్మ పుట్టినిల్లు అయిన ఓరుగల్లు ప్రాంతంలో ఎన్నికలకోడ్ పేరుతో బతుకమ్మ ఏర్పాట్లు చేయకపోవడం శోచనీయమని వీహెచ్‌పీ వరంగల్ మహానగర్ ఆధ్యక్షులు కేశిరెడ్డి జైపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు ఈ మేరకు వరంగల్,హనుమకొండ ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్ వినతి పత్రం శుక్రవారం అందజేసిన ఆయన మాట్లాడుతూ ఎన్నికల కోడ్ పేరుతో పండుగ ఏర్పాట్లు చేయకపోవడం మహిళలను అవమాన పరచడం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ ఉదయ్‌కుమార్, బొమ్మ నాగరాజు, ఎడెల్లి సందీప్ రెడ్డి, గన్ను రామానుజం తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక



నవతెలంగాణ-కాశిబుగ్గ

14వడివిజన్ సుందరయ్యనగర్ జెడ్పీ హెచ్ఎస్ ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో హెచ్ఎం ఎడ్ల మంజుల, పిఈటి పూజారి అశోక్ బాబులు మాట్లాడుతూ ఈనెల 8న జరిగిన జిల్లాస్థాయి సాఫ్ట్ బాల్ సీనియర్ సెలక్షన్‌లో తమ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు ఎంపికయ్యారని, ఈనెల15,16 తేదీలలో హనుమకొండలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి సీనియర్ బాలికల సాఫ్టుబాల్ పోటీలలో ఐదుగురు విద్యార్థినిలు పాల్గొంటారని, అదేవిధంగా మెదక్ జిల్లా తూప్రాన్‌లో ఈనెల 17,18,19 తేదీలలో జరిగే సీనియర్ బాలుర రాష్ట్ర స్థాయి పోటీలలో ఇద్దరు విద్యార్థులు పాల్గొననున్నట్లు తెలిపారు. ఎస్ఎంసి చైర్మన్ కొంగర సుదర్శన్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

యువకులు దేశ రక్షకులు

- కేంద్ర సహకార శాఖ మంత్రి బీఎల్.వర్మ



నవతెలంగాణ-హసన్‌పర్తి

బీజేపీ పార్టీ యువకులు దేశ రక్షకులని కేంద్ర సహకార శాఖ మంత్రి బీఎల్.వర్మ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి మహాలక్ష్మీ బాంకెట్ హాలులో భారతీయ జనతా పార్టీ యువమోర్చా ప్రవాస్ యోజన యువమోర్చ సమ్మేళనం కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీజేపిలో యువ మోర్చ కార్యకర్తలే రేపటి బీజేపీ నాయకులన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీనీ కూకటివేళ్లతో పెకిలించివేయాలన్నారు. సీఎం కుటుంబ పాలనతో ప్రజలు విసిగి వేసారి పోయారన్నారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతి, అక్రమాలు ప్రజలకు కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందన్నారు. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ బలహీనపడిందన్నారు. ఉత్తరప్రదేశ్‌లో కాంగ్రెస్ ఉనికే లేదన్నారు. కాంగ్రెస్ హయాంలో పన్నెండు లక్షల కోట్ల అవినీతి జరిగిందని గుర్తు చేశారు. మంత్రులు జైలుకు వెళ్లారని తెలిపారు. తెలంగాణలో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కార్ ఖాయమన్నారు. కేంద్ర పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, హామీలు శున్యమేనని ఆయుష్మాన్ భారత్ పథకంతో నిరుపేదలకు ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మాజీ శాసన సభ్యులు,బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీధర్, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు, మాజి శాసన సభ్యులు రాజేశ్వరరావు, నాగరకర్నూల్ పార్లమెంట్ ప్రభారీ ఎడ్ల అశోక్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చీటూరి అశోక్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేశ్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ ప్రభారీ మురళీధర్‌గౌడ్, వరంగల్ పార్లమెంట్ ఇంచార్జ్ ఉమారాణి, హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 66వ డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి, రాష్ట్ర ఎస్సి మోర్చా అధికార ప్రతినిధి బన్న ప్రభాకర్, పార్లమెంట్ కన్వీనర్ తాళ్లపెల్లి కుమారస్వామి, కో- కన్వీనర్ అల్లం నాగరాజు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి రాజేశ్వరరావు, యువ మోర్చ అధ్యక్షులు తీగల భారత్ గౌడ్‌తో పాటు ఆయా మండల/డివిజన్ అధ్యక్షులు యువ మోర్చా నాయకులు పాల్గొన్నారు.

భరత్‌గౌడ్‌కు సన్మానం

బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు తీగల భరత్‌గౌడ్‌ని శుక్రవారం బీజేవైఎం జాతీయ అధ్యక్షుడు, బెంగుళూరు సౌత్ ఎంపీ తేజస్వీ సూర్యతో పాటు ఓబీసీ మోర్చ జాతీయ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కె.లక్ష్మణ్‌లు అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువ మోర్చ జిల్లా అధ్యక్షులు, సోషల్ మీడియా కన్వీనర్లు పాల్గొన్నారు.

సిరికొండ హయాంలోనే అభివృద్ధి



నవతెలంగాణ-శాయంపేట

మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి హయాంలోనే భూపాలపల్లి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివద్ధి చెందిందని బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు గుర్రం రవీందర్ అన్నారు. మండల కేంద్రంలో ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనచారి పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం మాజీ మండల అధ్యక్షులు గుర్రం రవీందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. రాబోయే ప్రభుత్వంలో మంత్రిగా కొలువుదీరి నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, పరకాల ఏఎంసీ మాజీ డైరెక్టర్ నిమ్మల మహేందర్, నాయకులు తోకల సమ్మిరెడ్డి, గణేష్, విజయ్, సరేనా, సుమన్, రాకేష్,సాయి,సందీప్, పథ్వీరాజ్,విజయ్, రాజు, అశోక్ పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలి

- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్

నవతెలంగాణ-డెస్క్

రానున్న ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ గెలుపు నల్లేరుపై నడకేనని బీ ఆర్ ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట, ఐనవోలు, పర్వతగిరి మండలాల సమన్వయ కమిటీ సభ్యులు, బూత్ ఇంచార్జిలు, గ్రామ ఇంచార్జిలు, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో ఐనవోలు, వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ప్రచార శైలి, అనురించాల్సిన పద్ధతులపై నాయకులతో చర్చించారు. గ్రామాలలోని ప్రతీ ఇంటికి, ప్రతీ గడపకు వెళ్లి గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని సూచించారు. బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించాలని తెలిపారు. సంక్షేమ పథకాల లబ్ధిదారులను స్వయంగా కలిసి మాట్లాడాలన్నారు. అభివృద్ధి వైపే వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలు ఉంటారని, మరోసారి లక్ష మెజారిటీతో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఏదీ ఏమైనా మూడోసారి తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడాని ఎవరు అడ్డుకోలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసిసిబి చైర్మన్ మార్నెని రవీందర్ రావు, ఎంపిపిలు, జడ్పిటిసీలు, సర్పంచులు, ఎంపిటిసిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, సమన్వయ కమిటీ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



భద్రకాళి దేవి శరన్నవరాత్రులకు ఏర్పాట్లు

- నవదుర్గగా తొమ్మిది రోజులు పూజలు అందుకోనున్న భద్రకాళి



నవతెలంగాణ-మట్టెవాడ

ఓరుగల్లు భద్రకాళి అమ్మవారి దేవి శరన్నవరాత్రి (దసరా) మహోత్సవములకు సర్వం సిద్ధం చేసినట్లు భద్ర ఖాళీ ఆలయ కార్య నిర్వహణ అధికారి కె శేషు భారతి, ఆలయ ప్రధాన పూజారి భద్రకాళి శేషు లు తెలియజేశారు. ఈనెల 15 నుండి 23వరకు భద్రకాళి దేవి శరన్నవరాత్రి (దసరా) ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికను ఆలయ పూజారులు, భద్రకాళి ఆలయ సిబ్బందితో కలిసి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రధాన పూజారి శేషు మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చి, భక్తుల పాలిట కొంగు బం గారంగా నిలుస్తూ, ఓరుగల్లు నగరానికి ఇలవేల్పుగా పూజలందుకుంటున్న భద్రకాళి అమ్మవారి శరన్న వరాత్రి మహోత్సవాల్లో అమ్మవారు నవదుర్గగా తొమ్మిదిరోజుల పాటు పూజలు అందు కుంటారని శనివారం హ రిద్ర దర్శనంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతు కమ్మ పండుగ ప్రారంభం అవుతుందన్నారు. అశ్వయుజ శుద్ధ ఆదివారంతో ప్రారంభమయ్యే దేవీ నవరాత్రులలో గజారోహణం లలిత వ్రతం, 20వ తేదీ మూల నక్షత్రమును పురస్కరించుకొని సరస్వతి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

22న మహాష్టమి, దుర్గాష్టమి, చద్దుల బతుకమ్మ పండుగ అని అన్నారు. 23వ తేదీన మహానవమి కుష్మాండ బలిపూర్ణవతితో విజయదశమి దసరా పండుగను నిర్వహించి రాత్రి 7 గంటలకు భద్రకాళి చెరువులో హంస వాహనంపై తెప్పోత్సవం జరుగుతుందని అన్నారు. 24న భద్రకాళి భద్రేశ్వరుల కళ్యాణం కన్నుల పండుగగా వేదమంత్రోచరణల మధ్య నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి శేషు భారతి మాట్లాడుతూ భద్రకాళి దేవి శరన్నవరాత్ర మహోత్సవములకు భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని చలువ పందిళ్లు, మంచినీటి వసతి, విద్యుత్ దీపాలంకరణ, ఉచిత ప్రసాదం, భోజన వసతులను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.

దాతల సహకా రంతో తొమ్మిది రోజులపాటు అన్ని కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని శరన్నవరాత్రులకు దాతలుగా వ్యవహరించిన ప్రతిఒక్కరికి అమ్మవారి ప్రాచుర్యానికి ప్రజలకు తెలిసేలా చేసిన ప్రచార మా ధ్యమాలకు ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భద్రకాళి దేవాలయం సూపరిండెంట్ విజయ్, సిబ్బంది హరినాథ్, పూజారులు రామయ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆరూరిని భారీ మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గత తొమ్మిది సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివద్ధిని చూసి వర్ధన్నపేట నియోజకవర్గం నుండి ఆరూరి రమేష్ ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కాజీపేట దర్గా పిఎసిఎస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఊకంటి వనంరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం గ్రేటర్ వరంగల్ పరిధిలోని 14వ డివిజన్ ఎన్టీఆర్ నగర్ లో శాఖ అధ్యక్షుడు ఈర్ల రాజేందర్ ఆధ్వర్యంలో జరిగిన ఇంటింటా ప్రచార కార్యక్రమానికి వనంరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దని ప్రజలను కోరారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొత్తపల్లి యాదగిరి, కట్ల నాగరాజు, ఈర్ల రాజు, ఆర్యూర్ కుమార్, ఓర్సు అంజన్న, చెరుకు హరిబాబు, కస్తూరి భారత్, బొల్లం నరేష్, పిట్ట సుధీర్, గణిపాక శివ, భూతం రాజు, కొమ్ము వినయ్, ఉబిది సారంగం, బొజ్జ కిరణ్, కలకోట వినోద్, అన్నపూర్ణ, నజీమా, ప్రభావతి, కవిత, రేవతి, రాజమణి, ఉమా, మంజుల, నీలక్క, వల్లవి, రేష్మ, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్‌నగర్‌లో..

గ్రేట్ వరంగల్ 14వ డివిజన్ ఎస్సార్ నగర్ లో పార్టీ అధ్యక్షుడు పసులాది మల్లయ్య ఆధ్వర్యంలో ఆరూరి రమేష్ భారీ మెజారిటీతో గెలవాలని అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు ఆరూరిని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ సీనియర్ నాయకులు కేతిరి రాజశేఖర్, మచ్చర్ల స్టాలిన్, కేతిరి సమ్మక్క, ప్రభాకర్, సతీష్, వినయ్, వెంకన్న, రవి, వనమాల, రజిత, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో బతుకమ్మ పండుగ స్వాగత సంబరాలు













నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణ రాష్ట్ర పండుగ, తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైన, అన్ని సాంప్రదాయ పండుగలలో అత్యంత ప్రాధాన్యమైన మగువలకు ఎక్కువగా ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగ. ఈ పండుగను మహాలయ అమావాస్య మొదలు తొమ్మిది రోజులు జరుపుకుంటారు. శనివారం నుండి ప్రారంభమయ్యే బతుకమ్మ పండుగకు స్వాగతం పలుకుతూ శుక్రవారం హన్మకొండలోని కె.యు.సి రోడ్ నందు గల ఏకశిల హైస్కూల్ లో ఈ పండుగను అత్యంత వైభవంగా జరుపుకోవడం జరిగింది. ఉపాధ్యాయినిలు, విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మలు పేర్చి ఆటాపాటలతో, కోలాటాలతో సందడి చేసారు. తంగేడు, బంతి, చామంతి, గునుగు, గోరంట వంటి రంగు రంగుల పూలు పేర్చి, మధ్యలో పసుపు గౌరమ్మను పెట్టి, నైవేద్యం పెట్టి, బతుకమ్మల చుట్టూ చప్పట్లు కొడుతూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలు పాడడం జరిగింది. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగని, ముఖ్యంగా మహిళలు తమ కష్టసుఖాలు, ప్రేమ, ఆప్యాయతలు మేలవించి పాడే పాటలు ఎంతో వినసొంపుగా ఉంటాయాని, మనం తెలంగాణ రాష్ట్రం సాధించటంలో బతుకమ్మ పాత్రఎంతో విశిష్టమైనదని అన్నారు. భవిష్యత్తులో మన సాంప్రదా యాలను ఎప్పుడు విస్మరించరాదని పిల్లలకు వివరించారు. ఈ వేడుకలో ఏకశిల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బేతి శైలాజా రెడ్డి, ఉపాధ్యాయినిలు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

విజ్ఞాన భారతిలో బతుకమ్మ సంబరాలు

కాశిబుగ్గ : కాశిబుగ్గలోని శ్రీసాయి విజ్ఞాన భారతి హైస్కూల్ లో శుక్రవారం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ సామల శశిధర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంత సంస్కతి, సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయాలనే ఉద్దేశంతో బతుకమ్మ ఉత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రోజా, సంధ్యారాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఏకశిలా డిజి స్కూల్లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబరాలు

మట్టెవాడ : వరంగల్ లోని ఏకశిల డిజి స్కూల్ లో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటాయి. పిల్లలు, ఉపాధ్యాయులు రంగురంగుల పూలతో ఆకర్షణీయంగా, అందంగా బతుకమ్మలు పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ, బతుకమ్మ ప్రత్యేకతను తెల్పుతూ, తెలంగాణ జాతి గొప్పతన్నాన్ని చాటే విధంగా బతుకమ్మ పండుగను శుక్రవారం శివనగర్ లోని ఏకశిల డిజి స్కూల్లో ఘనంగా జరుపుకున్నారు. పిల్లలు భారత జాతి సంస్కతిని, సంప్రదాయాన్ని చాటే విధంగా అందంగా దుస్తులు ధరించి తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను పూజిస్తూ ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి పిల్లలకు, తల్లిదండ్రులకు అందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ బేతి కొండల్‌రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ కొన్ని వందల సంవత్సరాల నుండి తెలంగాణ జాతి ఎంతో ఘనంగా జరుపుకునే పండుగని బతుకమ్మకు ఉపయోగించే ప్రతీ పూలకు ఒక ప్రత్యేకత ఉందని, ఇవి ఆరోగ్యాన్ని, ఆనందాన్ని కలిగించేవని ప్రకతిని ఎలా ప్రేమించాలో చాటిచెప్పే పండుగని అన్నారు. ముఖ్యంగా ఈ పండుగ ఆడ బిడ్డలకు అనురాగాన్ని, అపాయ్యతను, ప్రేమానురాగాల్ని పంచే పండుగని అన్నారు. ఈ రోజు పిల్లలతో, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో బతుకమ్మను పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషాన్ని కలిగించిందని అన్నారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ లవకుమార్, ఉపాద్యాయినీ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

కమలాపూర్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా బతుక మ్మను పేర్చి విద్యార్థులు, అధ్యాపకులు ఆటపాటలతో సంబరాలు శుక్రవారం జరుపుకున్నారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుక అని బంధాలను, అనుబంధాలను గుర్తు చేస్తూ, ప్రకతిని ఆరాధిస్తూ, తెలంగాణ సాంస్కతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ పండుగ. ఇదో పూల పండుగ, ప్రకతిని పూజించే పండుగ. తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే తెలంగాణకే ప్రత్యేకమైన పూల సంబరం బతుకమ్మ పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు రాజ్ కుమార్, అధ్యాపక బందం పుష్పలత, కవిత, శ్రీదేవి, సాంబశివయ్య, సురేష్ బాబు, రాందాస్, కుమారస్వామి, శోభాదేవి, యామిని, శ్రీనివాస్, సంధ్యారాణి కళాశాల సిబ్బంది, పోచక్క, కొండయ్య, శ్రీనివాస్, కరుణ, రాజు, శ్వేత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్‌లో

హసన్‌పర్తి : మండలంలోని ఎల్లాపూర్ ఆర్బిట్ ఈ టెక్నో స్కూల్‌లో పాఠశాల కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్‌రెడ్డి, డైరెక్టర్ హారికారెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయినీలు, విద్యార్థినిలు కలిసి రంగు రంగు పూలను సేకరించి బతుకమ్మను పేర్చి పాఠశాల ప్రాంగణంలో ఆటపాటలతో, దాండియా నత్యాలతో సందడి చేశారు. అధ్యాపకులు బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ చిట్టిరెడ్డి భగవాన్ రెడ్డి మాట్లాడుతూ పూలని దేవతగా కొలిచే సంస్కతి ఒక తెలంగాణ రాష్ట్రంలోనే ఉందన్నారు. ప్రతి ఇంట ఆడపడుచులు బతుకమ్మను అందంగా పేర్చేందుకు తాపత్రయపడతారన్నారు. తొమ్మిది రోజుల పాటు బతుకమ్మను కొలిచి సద్దుల బతుకమ్మను అంగరంగ వైభవంగా జరుపుకుంటారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అకాడమిక్ ఇంచార్జి వాసుదేవ రెడ్డి, ఉపాద్యాయులు సతీష్‌కుమార్, సారంగపాణి, అన్వేష్, అశోక్ రెడ్డి, వెంకటేష్, రామ్ కుమార్, శశి కుమార్, హరీష్ కుమార్, శ్రీకాంత్, ప్రశాంత్, కళ్యాణి, వహీదా, సింధు, రూపాదేవి, శ్వేతారెడ్డి, శ్వేత, రాకేష్, మహేష్, శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

సెయింట్ మేరీస్‌లో బతుకమ్మ సంబరాలు

గ్రేటర్ 66వ డివిజన్ పరిధి హసన్‌పర్తి సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రంగురంగుల దుస్తులతో పాఠశాలకు హాజరై రంగు రంగు పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సంబురాలు జరుపుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో రావణాసుర వదను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పాకాల తిరుమలేశ్వర్‌రెడ్డి, పాఠశాల డైరెక్టర్లు భద్రినారాయణరెడ్డి, వెంకటేశ్వర్లు, సదానందం, కల్పన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏకశిలలో వైభవంగా బతుకమ్మ వేడుకలు

ఆటపాటలతో విద్యార్థుల కోలాటాలు

డెస్క్ : ఖమ్మం హైవేలోని ఏకశిల సిబిఎస్ఇ అండ్ స్టేట్ స్కూల్స్ నందు సుమారు రెండు వేల మంది విద్యార్థులతో ముందస్తు బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించామని ఏకశిల విద్యా సంస్థల చేర్మన్ డాక్టర్ గౌరు తిరుపతి రెడ్డి తెలియజేశారు. శుక్రవారం అయినవోలు మండలం కుందేలు క్రాస్ రోడ్ లోని ఏకశిలా ఈ టెక్నో స్కూల్లో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన ఏకశిల విద్యా సంస్థల అధినేత డాక్టర్ శ్రీ గౌరు తిరుపతి రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ ఆడ పడుచుల ఆత్మ గౌరవ పూల వేడుక బతుకమ్మ విశిష్టత దేశ వ్యాప్తమైందని, బతుకమ్మ ప్రత్యేకతను విద్యార్థులకు వివరించి, మానవాళిని ప్రకతితో మమేకం చేయటమే ఈ పండుగ లక్ష్యమన్నారు. ప్రకతి రీత్యా ఈ సమయంలో వచ్చే సీజనల్ వ్యాధులకి, బతుకమ్మలో ఉపయోగించే తంగేడు, గునుగు, గుమ్మడి, తామర, బంతి, కట్ల, మొ. పూలను నీటిలో వేస్తే విడుదలయ్యే రసాయన వాయువులతో హాని కారక కీటకాలు నశించటమే కాక, సకల ఆరోగ్య సమస్యల నుండి రక్షింపబడతామని ఉద్బోదించారు.

అనంతరం ఉపాధ్యాయినిలు, విద్యార్థినులు సాంప్రదాయక నూతన దుస్తులు ధరించి, ప్రకతిలో లభించే రంగు రంగుల పువ్వులతో పేర్చిన అందమైన బతుకమ్మలతో పాఠశాల పెద్దల్ని ఆసీనుల్ని చేసి, గౌరమ్మ సహిత భారీ బతుకమ్మను నిర్వహణ స్థలంలో నాటిన వెంపల్ చెట్టు మొదట పెట్టి, ప్రకతిని కాపాడుతామని, తెలం గాణ సంప్రదాయాల్ని పాటిస్తామని బతుకమ్మ పాటలతో పాటు ఉపాధ్యాయులు రాసిన పాటల్ని పాడుతూ, ఆనందోత్సవాలతో ఆట, పాటలతో బతుకమ్మ వేడుకల్ని వీనుల విందు చేశారని, పిమ్మట స్త్రీలు, బాలికలు గౌరమ్మకి నైవేద్యం పెట్టి, అందరికీ ప్రసాద వితరణ చేశారని పాఠశాల అడ్మిన్ ఇన్‌ఛార్జ్ ఎండి.బాబా తెలిపారు.

ఈ కార్య క్రమంలో పాఠశాల అడ్మిన్ ఇన్ చార్జ్ ఎం. డి. బాబా, వైస్ ప్రిన్సిపాల్ కూనూరు రవికిరణ్, స్టాఫ్ఇన్‌చార్జీలు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు మరియు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.





